సంపుటము I — నెం. 1

22 మార్చి, 1988
మంగళవారము
(శక సం. ౧౯౧౦ చైత్ర ౨)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజీ నెం |
|---|---|---|
| 1. | ప్రశ్నలు—వాగ్రూపసమాధానములు | 1 |
| 2. | సంతాప ప్రతిపాదనలు : | |
| 1. | ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతిపట్ల సంతాపము. .. | 24 |
| 2. | తమిళనాడు రాష్ట్రపు అప్పట్లో ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్ మృతిపట్ల సంతాపము. .. | 30 |
| 3. | ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ వి. గోపాత్రుడు మృతిపట్ల సంతాపము. .. | 39 |
| 3. | సభా కార్యక్రమము : ... | 39 |
| 4. | సభాసమక్షమునందు ఉంచబడిన పత్రములు : .. | 47 |
| 5. | సభా సమక్షమునందు పెట్టిన పత్రము .. | 49 |
| 6. | ప్రకటన : గవర్నరు ప్రసంగమునకు సూచించు సవరణల గురించి. .. | 50 |
| 7. | సభా కార్యక్రమము. .. | 68 |
| 8. | గవర్నరు ప్రసంగముపై ప్రతిపాదన .. | 69 |
| 9. | గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలుపు ప్రతిపాదనపై చర్చ. .. | 69 |



ఆంధ్ర ప్రదేశ [illegible] శాసన సభ [illegible] ముద్రించబడినది.
1988

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ. వి. సూర్యనారాయణరాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీమతి ఎ. భానుమతి |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ అజ్మీరా గోవింద నాయక్ |
| | | శ్రీ మహమ్మద్ జాని |
| కార్యదర్శి | : | శ్రీ కె. సదాశివ రెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| | | శ్రీ సి. వెంకటేశన్ |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| | | శ్రీ వి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ |
| | | శ్రీ కె.ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధరరావు |
| | | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| | | శ్రీ బి. కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ వి. ఈశ్వరశాస్త్రి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్. |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. హెచ్. కేశవరావు. |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(నరవ సమావేశము మొదటి దినము)

మంగళవారము, 22 మార్చి, 1988.

(సః ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు

### ఉద్యోగ నియామకాలలో కంప్యూటరీకృత విధానం

1—

*8421—శ్రీ వై. రామకృష్ణుడు (తుని), శ్రీమతి రజనారమణి (విశాఖపట్నం), శ్రీమతి వి. సరోజ (వెక్కలి):—ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోగల ఉద్యోగాలలో నియామకానికి కంప్యూటరీకృత విధానాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా వున్నదా ;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి ?

ముఖ్యమంత్రి తరపున సర్వీసెస్ శాఖామాత్యులు (శ్రీ ఎం. దామోదర్ రెడ్డి):—

(అ) వివిధ ఉద్యోగాలకు నియామకాలు చేయడానికి అభ్యర్థులను ఎంపిక చేసే విధానంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను, ఆంధ్రప్రదేశ్ కాలేజి సర్వీసు కమీషను, పోలీసు రిక్రూట్‌మెంటు బోర్డు మొదలైన కార్యాలయాలలో కంప్యూటర్లు వినియోగిస్తున్నారు.

(ఆ) కంప్యూటర్లను ఈ క్రింది పనుల కోసం వినియోగిస్తున్నారు :—

(i) అభ్యర్థుల వివరాలు తెలిపే జాబితాలు, అడ్మిషన్ సర్టిఫికెట్లను తయారు చేయడం ;

(ii) ఆబ్జెక్టివ్ టైపు ప్రశ్నలకు సమాధాన పత్రాలు దిద్దడం ;

(iii) అభ్యర్థుల ప్రతిభను తెలిపే జాబితాలను తయారు చేయడం ;

శ్రీ వై. రామకృష్ణుడు:— ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు కొన్ని కొన్ని రిక్రూట్‌మెంట్స్ జరిపేటప్పుడు అడ్మినిస్ట్రేషన్‌లో కొంత డిలే జరగడం వుంది. ఉద్యోగ నియామకాలను సరియైన సమయంలో జరిగేటట్లు 8-30 ఉదయం

ఎక్కువ జాప్యము జరుగకుండా చు చేటట్లు, ప్రభుత్వము తగిన నిర్ణయం తీసుకొని, సర్వీస్ కమీషన్ వారికి తగు సూచనలు యివ్వవలసిందిగా గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. దామోదర రెడ్డి:—తప్పకుండా చూస్తాను.

శ్రీమతి రజనా రమణి:— సర్వీసు కమిషన్ పరీక్షలు అనుకొన్న కాలము కంటే ఎక్కువ కాలము తీసుకొని జరపడం జరుగుచున్నది. జాప్యము జరుగుచున్నందువల్ల కంప్యూటర్ విధానమును ప్రవేశపెట్టడం జరిగినదని అనుకొంటున్నాను. అయినా ఫలితాలు ఆలస్యముగా వస్తున్నవి. అనుకొన్న కాలానికి ఫలితాలు వచ్చే పరిస్థితిని కల్పించే విధానము ప్రభుత్వ ఆలోచనలో వుందా ?

శ్రీ ఎం. దామోదర రెడ్డి:—కంప్యూటర్ విధానములో కొన్ని కొన్ని పరీక్షల ఫలితాలు తెలుపడంలో జాప్యము జరిగిన మాట వాస్తవమే. వివిధ కారణాలవల్ల కొంత జాప్యము జరిగింది. ఆ విధంగా జరుగకుండా కంప్యూటర్ పద్ధతిలో ఏవిధమైన జాప్యము జరుగకుండా తప్పకుండా చూస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వి. సరోజ ఉద్యోగాల నియామకంలో చాలా ... జరుగుతాయన్న విషయం సర్వత్రా వింటున్నాము. ఆ విధానానికి స్వస్తి చెప్పి, కంప్యూటర్ పద్ధతిని అన్ని శాఖలలో ప్రవేశపెట్టే అవకాశముందా? అది ఎంతలోపల అమలు చేస్తారో తెలియజేస్తారా ? మన రాష్ట్రములో కాక, ఇతర రాష్ట్రములలో ఈ పద్ధతి అమలులో వుందా ? లేక మన రాష్ట్రములోనే ఈ పద్ధతిని ప్రవేశపెట్టారా ?

శ్రీ ఎం. దామోదర రెడ్డి:—వివిధ డిపార్టుమెంట్సులో ప్రవేశపెట్టినట్లుగా మిగతా డిపార్టుమెంట్సులో కూడా కంప్యూటర్ పద్ధతిని ప్రవేశపెట్టి, డిలే జరుగకుండా, సమగ్రంగా జరిగేటట్లు ప్రయత్నిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మకల్):—కంప్యూటర్‌ను ఉపయోగించడం నిజంగా ఉపయోగం వుందా ? ఉంటే, ఆ ఉపయోగం ఏమిటి తెలియజేస్తారా ? ఖాళీలు, అభ్యర్థులు లేనందువల్ల ఖాళీలుగా వుంచారా ? లేకపోతే, ప్రభుత్వము యొక్క అసమర్థతవల్ల నింపకుండా ఖాళీలుగా వుంచారా ? రిక్రూట్‌మెంట్‌లో జాప్యము ఎందుకు జరుగుచున్నది ?

శ్రీ ఎం. దామోదర రెడ్డి: —ప్రభుత్వ అసమర్థత ఏమీ కాదు. అది ఎంత మాత్రమూ లేదు. పరీక్షలు అయిన తరువాత రిక్రూట్‌మెంట్ లోపల ఎందుకు జాప్యము జరిగిందో ఇదివరకే వివరించాను. రిక్రూట్‌మెంట్ విషయంలో ఎక్కడ జాప్యం జరిగిందో స్పెసిఫిక్‌గా తెలియజేస్తే ఆలోచిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి: — కంప్యూటర్ విధానము అమలులో సరిగ్గా తెలియక పోవడంవల్ల జాప్యము జరిగిందా ?

మిస్టర్ స్పీకర్: — కంప్యూటర్‌లో జాప్యముండదు. అది ప్రపంచ వ్యాప్తంగా తెలిసిన విషయమే.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఆ విధంగా వారు చెప్పడం లేదు.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట్):—ఉద్యోగ నియామకం విషయంలో లేటు కాకుండా త్వరలో జరపడానికి, ప్రభుత్వము కంప్యూటర్ పద్ధతిని ఎప్పటి నుండి స్టార్టు చేసింది? కంప్యూటర్ పద్ధతిని ప్రవేశ పెట్టిన తరువాత, ఎన్నిసార్లు సర్వీసు కమిషన్ వారు పరీక్షలు నిర్వహించారు? ఎన్నిసారులు కాన్సెల్ చేశారు? కాన్సెల్ అయితే అందుకు కారణం ఏమి? మీరు ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది? నర్సిరెడ్డి గారు అన్నట్లుగా, ఖాళీలను భర్తీ చేయకపోవడానికి కారణం ప్రభుత్వం యొక్క అసమర్థత అవునో కాదో తెలియదు కాని ప్రభుత్వము దగ్గర డబ్బు లేనందువల్ల భర్తీ చేయలేదన్న విషయం వాస్తవమా?

శ్రీ ఎం. దామోదరరెడ్డి:—కంప్యూటర్ పద్ధతి ప్రవేశపెట్టిన తరువాత కాకపోయినా, గతములో కొన్ని రిక్రూట్‌మెంట్స్‌లో చాలా అవకతవకలు జరిగాయి. ఇపుడు కంప్యూటర్ పద్ధతిద్వారా జాప్యము జరుగకుండా, సాధ్యమైనంత త్వరలో రిక్రూట్‌మెంట్ జరపడానికి ప్రభుత్వము కృషి చేస్తున్నది. 1987లో సుమారు, కంప్యూటర్ పద్ధతిలో 22 డిపార్టుమెంట్సుకు సంబంధించి వివిధ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. కంప్యూటర్ పద్ధతిద్వారా సాధ్యమైనంత త్వరలో రిక్రూట్‌మెంట్ జరిపి, అవకతవకలు జరుగకుండా చూడటానికి ఈ పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది.

## ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పి.ఆర్.సి. స్కేళ్ళు

*8824—ప్ర—సర్వశ్రీ సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు), ఎ. ధర్మారావు (దుగ్గిరాల), ఎన్. కృష్ణమూర్తి (మాచర్ల), మహమ్మద్ జాని (గుంటూరు), సి.హెచ్. లింగయ్య (ఘూర్గంపాడ్), ఎస్. సాంబయ్య (చిలుకలూరిపేట), పి. వెంకటపతి (సత్తెనపల్లి), బి. వెంకటేశ్వరరావు (మధిర), యన్. రాఘవరెడ్డి (నకరేకల్), కె. బొజ్జి (భద్రాచలం), ఎ. చిత్తరంజన్ (అచంట):—ఆర్థిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పి.ఆర్.సి. సిఫారసులను అమలు చేయుటకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందా;

(ఆ) లేనిచో, ఉత్తర్వులను ఎప్పటికి జారీ చేసే అవకాశం కలదు?

ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ పి. మహేంద్రనాథ్):—(అ) ప్రస్తుతానికి అలాంటి ఆదేశములేవి జారీకాలేదు.

(ఆ) పరిశీలన ముగిసిన వెంటనే అవసరమగు ఆదేశములు జారీచేయబడును. సూత్రప్రాయంగా వారి కోరికలు అంగీకరించబడ్డాయి.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :—ఆర్థిక శాఖామాత్యులు సమాధానమిస్తూ మాత్రప్రాయంగా అంగీకరించడం జరిగిందని అన్నారు పి.ఆర్.సి. రెకమెండేషన్ ప్రకారం నాన్‌టీచింగ్ స్టాపుకు కూడా అమలు జరుపుతామని 6-9-1987 లో ఎన్.టి. రామారావుగారు తెలియజేశారు. 8-9-1987 న ఇంద్రారెడ్డిగారు కూడా టీచర్స్‌కు ఇంప్లిమెంట్ చేస్తామని అన్నారు. ఇప్పుడు ఆర్థిక శాఖా మంత్రిగారు 'ఆలోచన చేస్తాము. ఇపుడు సూత్రప్రాయంగా అంగీకరించాము' అని అంటున్నారు. ఆరు నెలల క్రిందట ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు, ఇంద్రారెడ్డిగారు కూడా ప్రకటన చేశారు. అది వాస్తవము కాదా? ఆరు నెలలు లేటు కావడానికి కారణం ఏమి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన—ఇతర ప్రభుత్వోద్యోగులతో సమానంగా యిచ్చే అన్ని సదుపాయాలు వీరికి వర్తింప జరుగుతుంది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :—ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసి ఆరు నెలలయింది. ఇంత లేటుకు కారణం ఏమి? వచ్చే నెలలో ఆర్డర్సు ఇష్యూ చేస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు :—హైస్కూళ్లు, ఎయిడెడ్ పాఠశాలల యొక్క టీచర్లకు జూనియర్ కాలేజీల లెక్చరర్లకు రిపోర్టు వర్తింపజేయాలని పి.ఆర్.సి. రెఫరెన్స్‌లో వుంది. గతములో పి. ఆర్. సి. రిపోర్టులను 74-78లో వారికి అప్లయి చేశారు కూడా. ఈ సారి అప్లయి చేయకుండా చేయడం జరిగింది. పాఠశాలల ఉద్యోగులకు, కాలేజీల ఉద్యోగులకు సంబంధించినంతవరకు, 20 మాసాల నుండి అమలు జరుపకుండా కాలయాపన చేస్తున్నారు. అందుకు కారణం ఏమి? వారికి అప్లయి కాదని ప్రభుత్వ ఉద్దేశమా? ఒకవేళ అప్లయి అయితే నిధుల కొరతవల్ల యివ్వకపోవడం జరుగుచున్నదా? నోరు—గలవాళ్ళకు ఇంప్లిమెంట్ చేయడం, నోరులేనివాళ్ళకు దగా చేయడం జరిగింది. హైస్కూలు కాలేజి టీచర్లకు పి.ఆర్.సి. రెకమెండేషన్స్ అప్లయి చేయాలని, అది కూడా రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ (20 మాసాల నుండి) అమలు చేయాలని కోరుతున్నాను.

8-40 ఉదయం శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈ ప్రశ్న ఎయిడెడ్ స్కూలుల్స టీచింగు నాన్-టీచింగు స్టాఫ్ వరకు మాత్రమే వర్తిస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు :—జూనియర్ కాలేజి టీచర్సుకి కూడ ఇది వర్తిస్తుంది. అయినప్పటికి మరి ఎందుకు దీనిని వారికి అప్లయి చేయడంలేదు? వారికి ఆందోళన చేయడం చేత కాదు అనా?

(జవాబు లేదు)

శ్రీ మహమ్మద్ జాని :—ముఖ్యమంత్రిగారు గత సెప్టెంబరులో నాన్ ఎయిడెడ్ పాఠశాలల టీచర్సుకి కూడా పి. ఆర్. సి. రికమెండేషన్సు అమలు చేస్తాము అని చెప్పారు. . విద్యా శాఖ మంత్రిగారు కూడా అట్లా హామీ ఇచ్చారు.

పంచాయతీరాజ్ టీచర్స్ వర్తిస్తున్నట్లుగా ఆ డేటు నుంచే దీనిని నాన్ ఎయిడెడ్ పాఠశాలలలో పని చేస్తున్న టీచర్సుకి కూడా వర్తింపచేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారికి ఇతర టీచర్సుతోబాటు ఇస్తున్నాము. దానికి దీనికి సంబంధం లేదు.

శ్రీ మహమ్మద్ జాని :- పంచాయతీరాజ్ టీచర్సుతో సమానంగా ఆ డేటు నుంచి వీరికి కూడా వర్తింపచేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రశ్నలో ఎయిడెడ్ స్కూల్సులో టీచింగు స్టాఫ్, నాన్—టీచింగ్ స్టాఫ్‌ను గురించే అడిగారు. దానికి నా సమాధానంలో ఇప్పటికే స్పష్టం చేశాను. ఎయిడెడ్ స్కూల్సులో పని చేస్తున్న టీచింగు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కి ఇస్తామని చెప్పాను.

శ్రీ మహమ్మద్ జాని :—అయితే అవునని చెప్పండి లేకపోతే లేదు అని చెప్పండి. పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో పని చేస్తున్న టీచర్సుకి ఇస్తున్న డేట్ నుంచి వీరికి కూడా ఇస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఎయిడెడ్ స్కూలుకి సంబంధించినంతవరకు నేను చెప్పాను. వారి విషయం వేరే ప్రశ్న వేయండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—మంత్రిగారు ఈ ప్రశ్న సూటిగా సమాధానం చెప్పడానికి నిరాకరిస్తున్నారని నేను భావిస్తున్నాను. పి. ఆర్. సి స్కేల్సు వీరికి వర్తింపచేస్తామని ప్రకటనచేస్తూ ఆరు లక్షల మందికి వర్తింపచేస్తూ ఇంతవరకు ఎయిడెడ్ పాఠశాలల టీచర్సుకి వర్తింప చేయడానికి కారణం ఏమిటి? ఎందుకంటే ఇప్పుడు టీచర్సు అంతా త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. ఎయిడెడ్ పాఠశాలల ఎయిడు సగం తగ్గింపు చేస్తారని ప్రకటనలు వస్తున్నాయి. అందుకనే ఇప్పుడు వర్తింప చేయడంలేదని అనుకుంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడంలేదు. వాళ్లకు ఎప్పటినుంచి వర్తింప చేస్తారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సగము తగ్గింపు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. 1—7—1986 నుంచి ఈ పి. ఆర్. సి. రికమెండేషన్సు వర్తింపచేయడం జరుగుతుందని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఎలాంటి అనుమానం ఉండవలసిన అవసరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— సగము తగ్గింపు చేస్తామని ప్రభుత్వం ప్రకటించారు. అది కరెక్టు కాదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అది ఏదీ లేదు. ఇది పి. ఆర్.సి. కి సంబంధించి ఉండడం చేత ఫైనాన్సు మినిష్టరుగారు నాకు రిఫర్ చేయడం జరిగింది. మిగతా విషయాలన్నీ ఎడ్యుకేషన్ మినిష్టరుగారు ఇక్కడే ఉన్నారు. వారిని అడగవచ్చు.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్): స్కూల్సు, కాలేజీలు, ప్రయివేటు ఎయిడెడ్ టీచింగు, నాన్ టీచింగ్ ఇట్లా అందరికి వర్తిస్తుంది అని చెపితే ఇక ఏమీ అనుమానం ఉండదు కదా? సందేహము ఉండదుగదా? అది చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఒక్క ఎయిడెడ్ స్కూల్సు విషయం తప్ప మిగతా విషయాలు ఇప్పుడు చర్చలో లేవు.

శ్రీ ఎం. బాగారెడ్డి:—ప్రయిమరీ స్కూల్సు, మిడిల్ స్కూల్సు, ఎలిమెంటరీ స్కూల్సు హైస్కూల్సు మొత్తం వీరందరూ ఒకే రకమైన పని చేస్తున్నారు. మరి ఒక్కొక్కరికి ఒక పద్ధతి అయితే ఎట్లా? యూనివర్సిటీ విషయములో ఎట్లా సమానం చేసినారో స్కూల్సు విషయంలో కూడా అట్లాగే చేయాలి కదా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—పరిశీలిస్తాము. యూనివర్సిటీ లెవెల్‌లో టీచింగు నాన్ టీచింగు గురించి గవర్నమెంటు పరిశీలించింది. టీచింగు స్టాఫ్ వరకు యు.జి.సి. స్కేల్సు వర్తించే విషయంలో కమిటీ కూడా వేయడం జరిగింది. ఇప్పుడు ఇది దీని క్రిందకు వస్తుందో లేదో తెలియదు. పరిశీలిస్తాము.

శ్రీ పి. వెంకటపతి:—మంత్రిగారు వివిధ రకాలైనటువంటి కేటగిరీ ఉపాధ్యాయుల పేరుతో సమాధానాన్ని దాట వేస్తున్నారు. వాటికి మేము అడిగే ప్రశ్న తెలుసు. సమాధానం కూడా తెలుసు. కాని దాట వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎయిడెడ్ స్కూలు చిన్న స్కూలు అయితే కాలేజీ పెద్ద స్కూలు. అన్నీ ఒకటే. రాంబట్టి టెక్నికాలటీలలోనికి పోవద్దు. బయట జనం చాలా ఆందోళన పడుతున్నారు, సగము కట్ చేస్తున్నారని ఆందోళన పడుతున్నారు. సమాధానం ఇట్లా తప్పించుకునే పద్ధతిలో ఇచ్చినట్లయితే మనకు అవసరమైన వాటికి ఎసెంబ్లీలో సమాధానము రాదు అని ప్రజలు నిర్ణయానికి ఇప్పటికీ వస్తున్నారు. అది తెలుసుకుని మంత్రిగారు సూటిగా సమాధానం చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఇది పి.ఆర్.సి. రికమెండేషన్సు గురించి ఫైనాన్సు మినిష్టరుగా నాకు రిఫర్ చేయబడింది. మిగతా విషయాలు ఎడ్యుకేషన్ మినిష్టరుగారిని అడగవచ్చు. గ్రాంట్సు తగ్గించే విషయం నిజం కాదు. దానిని నమ్మవద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

8-50 ఉదయం. శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):—మంత్రిగారు పి. ఆర్. సి. రికమెండేషన్సు ఇంప్లిమెంటేషన్సు చేయడం విషయంలో యిక్కడ సభలో రెండుసార్లు ఎస్యూరెన్సు యిచ్చారు. అయినా పి. ఆర్. సి. రికమెండేషన్సు ఇంప్లిమెంటేషన్ ఆలస్యం జరుగుతోంది. ఇపుడు రాష్ట్రంలో స్కూల్సుకు సంబంధించి 1964 డి.ఎస్. రెడ్డిగారి కమిటీ రికమండేషన్సు ప్రకారంగా 100 పర్సంట్ గ్రాంటు ఇన్ ఎయిడ్ యివ్వాలి. అయితే ఆ పి. ఆర్. సి. రికమెండేషన్సును డిలే చేసి ఒక ఆర్డినెన్సు ద్వారా ఆ గ్రాంటు ఇన్ ఎయిడ్‌ను సగానికి కట్ చేయడానికి చూస్తున్నట్లు తెలుస్తున్నది. ఎన్నోసార్లు ఈ శాసనసభలో యీ ప్రశ్న వచ్చింది. ఇపుడు ఆర్థిక మంత్రిగారు యీ సమస్య ఎడ్యుకేషన్ మినిష్టరుగారికి

సంబంధించింది అంటున్నారు. కాని ఆర్థిక మంత్రిగారు ఖచ్చితముగా చెప్పవలసింది యీ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఒక ఆర్డినెన్స్ ద్వారా దానిని కట్ చేయబోమని చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు చెప్పినది నిరాధారము అయినది. దానిని ఎవరూ నమ్మవద్దని మనవి చేస్తున్నాను.

## మన రాష్ట్రంలో తక్కువ వరి దిగుబడి

3 —

*8525 — శ్రీ వి. కేశన్న (గోరంట్ల) :— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి యీ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) పంజాబు, తమిళనాడు రాష్ట్రాలతో పోల్చినపుడు హెక్టారు ఒక్కింటికి వరి దిగుబడి మన రాష్ట్రంలో తక్కువన్నమాట వాస్తవమేనా;

(ఆ) అయినచో, దిగుబడిని పెంచుటకై తీసుకొనదలచిన చర్యలెవ్వి?

వ్యవసాయశాఖమంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు):—(ఎ) అవునండి.

(బి) సంఘటిత చర్య ద్వారా మధ్యతరహా ఉత్పాదక శక్తి గల 529 మండలాలలో ఉత్పాదకతను దాదాపు 20 నుండి 25 శాతం పెంచే ఉద్దేశంతో రాష్ట్రంలోని మండలాలను తక్కువ, మధ్యతరహా భారీ ఉత్పాదక శక్తి గల ప్రాంతాలుగా వర్గీకరించడం జరిగింది. ఇకపోతే రాష్ట్రంలో 12 జిల్లాలలో యీ వరి ఉత్పత్తిని అధికం చేయడం కోసం ఎంపిక చేయడం జరుగుతోంది. 1988—89 అంతానికి కనీసం 88 లక్షల టన్నులు ధాన్యం ఉత్పత్తిని పెంచడానికి ఆలోచన చేయడం జరుగుతోంది. అందుకోసం వరి విత్తనాలు, ఎరువులు, చీడల మందులు సప్లయి చేయడం, అదే రకంగా కేంద్ర ప్రభుత్వాన్ని యీ కోఆపరేటివ్ సెక్టారుకు గాను 30 కోట్ల రూపాయలు యీ ప్లాను ఫండ్స్ నుంచి యిస్తే, ఇంకో 113 కోట్ల రూపాయలు నాబార్డ్ నుంచి తీసుకొనివచ్చి యీ కార్యక్రమాలు చేయడానికి ఫైనాన్షియల్ గా సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఇంకో 70 కోట్ల రూపాయలు ఇరిగేషన్ ఫెసిలిటీస్ పెంచడం కోసము దానిద్వారా 50 శాతం వరిని పెంచడానికి వీలు కలుగుతుంది. అందుకోసమే 6 జోన్స్ క్రింద రాష్ట్ర జిల్లాలను విభజించి అక్కడ పరిస్థితులు ఏమిటని తెలుసుకొని వరిని పెంచడానికి మండలవారిగా సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో అగ్రికల్చరల్ ప్రొడక్షన్ కమిషనర్ ఇరిగేషన్, కోఆపరేటివ్ అధికారులను సమావేశపరిచి ఆంధ్రప్రదేశ్ లో వరి ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి కృషిచేస్తున్నాము.

శ్రీ వి. కేశన్న: — మనకు వరి పంట పండించడానికి వనరులు కొదువ లేదు మన రాష్ట్రంలో 20 లక్షల హెక్టార్లలో వరి పండించవచ్చును. కావలసిన నీరు మనకు ఉంది. పండించే రైతులు కూడా ఉన్నారు. కానీ

పంజాబ్‌లో జపాన్ మొదలైన దేశాలు సహాయం చేస్తున్నట్లు మన రాష్ట్రానికి ఏమీ సహాయం అందడం లేదు. పంజాబ్‌లో 4000 కె.జి. పర్ హెక్టార్ పండిస్తున్నారు. కాని మన రాష్ట్రంలో అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు రైతులకు సలహాలు యివ్వడంలేదు. ఇప్పుడు మన రాష్ట్రంలో ఉన్న భూమిలో 100 లక్షల టన్నులు మనం పండించుకోవచ్చును. మంత్రిగారు పరిపండే భూమిని పెంచే ఆలోచన చేస్తున్నామంటున్నారు. కాని ఉన్న భూమిలోనే ఎక్కువ పంట రాబట్టడానికి కృషి చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గౌరవ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లో వరి పండించడానికి అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. అయినా పంట తక్కువ వస్తున్నదని అంటున్నారు. కాని పంజాబ్‌లో ఇరిగేటెడ్ లాండ్ 100 శాతం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం మాత్రం ఇరిగేటెడ్ ఏరియా ఉంది. ఇది కెనాల్ ఇరిగేటెడ్ ఏరియా మిగతాది బోర్ వెల్స్ ద్వారా, రైన్‌ఫెడ్ వాటర్ ద్వారా ఇరిగేట్ అవుతున్నది. పంజాబ్‌లో కెనాల్ ఇరిగేషన్ ఎక్కువ ఉంట కాబట్టి పర్ హెక్టార్ 3000 కె.జి.లు పండిస్తున్నారు. తమిళనాడులో పెర్ హెక్టార్ 2500 కె.జి.లు వరి పండిస్తున్నారు ఇపుడు దేశంలో తమిళనాడు తరువాత మనము ఉంటున్నాము. ఒకొక్కప్పుడు యు.పి. తరువాత మనం వరిపండించే రాష్ట్రంగా ఉండేవారము ప్రకృతి వైపరీత్యాలవల్ల ఆంధ్రప్రదేశ్‌లో యీ వరి పంట తగ్గింది. 71 లక్షల టన్నులు ఉండే ఆహార ధాన్యాల ఉత్పత్తి 68 లక్షల టన్నులకు తగ్గింది కాని 1988 సంవత్సరంలో యీ ఉత్పత్తిని 88 లక్షల టన్నులకు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. 40,000 బావులను తవ్వడానికి ప్రయత్నం చేస్తాము. అంతేకాకుండా వెల్సుకు విద్యుచ్ఛక్తి అందించడానికి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారికి వ్రాయడం జరిగింది. వరి విత్తనాలు, ఎరువులు రైతులకు అందించడానికి వారితో సమావేశములు ఏర్పాటు చేస్తున్నాము. ఈ వరి ఉత్పత్తిలో మనము ఒకసారి, తమిళనాడు ఒకసారి రెండవ స్థానంలో ఉంటున్నాము.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):—ఈ వరి ధాన్యము దిగుబడి ఎక్కువ చేయడానికి పంజాబ్, హరియానా రాష్ట్రములవలె ఉత్పత్తి సాధించడానికి మంత్రిగారు మండల్ వైజ్‌గా రైతులను ఎడ్యుకేట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మండల్ వైజ్‌గా రైతులతో సమావేశములు ఇరిగేషన్, అగ్రికల్చరల్, కోఆపరేటివ్ డిపార్టుమెంటులవారితో కలిసి అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారి సైంటిస్టులద్వారా ఏ ప్రాంతాలలో ఏ పంటలు వేయాలి అన్నదానిమీద ఎడ్యుకేట్ చేయడం జరుగుతున్నది. ఆయా ప్రాంతాలకు అనుగుణంగా వరి విత్తనాలు యివ్వడం జరుగుతున్నది. నార్త్ సౌత్ తెలంగాణా జిల్లాలలో యితర తెలంగాణా జిల్లాలలో ఆంధ్ర ప్రాంతాలలో కూడా రైతులతో యీ సమావేశములు ఏర్పాటు చేస్తున్నాము. రాయలసీమలో కూడా యీ సమావేశములు ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— మంత్రిగారు యీ వరి దిగుబడి తగ్గింది అన్నారు. వారు ఆ మాట ఒప్పుకున్నందుకు సంతోషం. ఈ వరిపంట దిగుబడి తగ్గడానికి కారణం క్వాలిటీ గుడ్ పెస్టిసైడ్స్ ప్రభుత్వం సప్లయి చెయ్యకపోవడం వల్ల గోదావరి - కృష్ణా డెల్టాలలో దిగుబడులకు సంబంధించి నష్టాలు చేసిన పెస్టిసైడ్స్ సరఫరా వల్ల యీ దిగుబడి తగ్గిన మాట వాస్తవమా, కాదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇపుడు వరి దిగుబడి 78 లక్షల టన్నుల నుంచి 72 లక్షల టన్నులకు తగ్గిన మాట వాస్తవమే. దానికి కారణం ప్రకృతి వైపరీత్యాలు తుఫానులు కారణం కాని పెస్టిసైడ్స్ వల్ల కాదు. విత్తనాలు కూడా పెస్ట్ రెసిస్టెన్స్ కలిగిన విత్తనాలు యివ్వడం జరుగుతున్నది. ప్రభుత్వం వారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటు ద్వారా యీ క్రిమి సంహారకములు యివ్వడంలేదు. అవి ఆగ్రో సర్వీస్ ఇండస్ట్రీస్, ప్రయివేటు షాపుల ద్వారా రైతులకు యివ్వడం జరుగుతున్నది. నాచురల్ కలామిటీస్ వల్లనే యీ పంట దిగుబడి తగ్గుతున్నది కాని యితర కారణాలవల్ల కాదు.

డాక్టర్ యం. వెంకటేశ్వర్లు (బాపట్ల):— మంత్రిగారు వరి నాటు తగ్గుతున్నది కాబట్టి ఉత్పత్తి తగ్గుతున్నది అని చెప్పారు. అది కాదు ప్రశ్న. పర్ ఎకర్ ఈల్డ్ ఎందుకు తగ్గుతున్నది అనేది ప్రధానమైన అంశం. ఈ కీలకమైన అంశాన్ని గురించి మంత్రిగారు ఆలోచించాలి. ఈ వేళ ఆంధ్రప్రదేశ్ లోని ఆయా ప్రాంతాలలో ఆయా ప్రాంతాలకు తగిన వంగడాలను తయారు చేసే రీసెర్చి స్టేషన్స్ మనకు వున్నాయా? మార్టేరులో తయారయ్యే విత్తనాలు తీసుకువెళ్ళి నాగార్జునసాగర్ ఏరియాలో సప్లయి చేసే స్థితిలోనే ఇంకా మనం వున్నాం. వెస్టు గోదావరి జిల్లాలో ఐ. ఆర్. డి. పి పెట్టారు. వెస్టు గోదావరి జిల్లాలో ఈల్డ్ బాగా పెరిగిందంటే దానికి కారణం 1972 నుంచి అక్కడ ఇన్టెన్సివ్ ట్రీట్మెంట్ ఎక్కువ చేసినందువల్లే. కాని అలాంటి ఎఫర్టు మిగతా జిల్లాలలో జరగడంలేదు. ప్రతి ఆయకట్టు ప్రాంతంలో పాడీ రీసెర్చి స్టేషన్స్ ఎందుకు డెవలప్ చేయడం లేదు? మనకు పాడీ ప్రధానమైన పంట కదా? ఎన్. ఎస్. పి. ఏరియాలోగాని కృష్ణా వెస్టర్న్ డెల్టాలో గాని ప్రధానమైన పాడీ రీసెర్చి స్టేషన్స్ వున్నాయా? వాటిని ఎందుకు డెవలప్ చేయడంలేదు అన్నది ప్రధానమైన ప్రశ్న. 9-00 ఉదయం.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గౌరవ సభ్యులు చెప్పినట్లు మార్టేరులో ఉత్పత్తి అయ్యే యం. టి యు. 2067 లేక 5249 మొదలైనవి కోస్తా ఆంధ్రకు సంబంధించి బాగానే పని చేస్తున్నాయి. అట్లాగే వారి జిల్లాలోని బాపట్లలో బి. పి. టి. 1235 కూడా బాగా వుంది. అయితే వారు కృష్ణా జిల్లా గాని, ఇతర చోట్లగాని ఎక్కువగా రీసెర్చి సెంటర్స్ పెట్టాలన్నారు. మార్టేరు రీసెర్చి స్టేషన్ బాగానే పని చేస్తున్నది. అయితే సాగర్ నీటి పరివాహక ప్రాంతంలోనూ, అట్లాగే గోదావరి నీటి పరివాహక ప్రాంతంలోనూ విడివిడిగా రీసెర్చి స్టేషన్స్ పెట్టాలంటే మాకు అభ్యంతరంలేదు. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :— ఇక్కడ ప్రధానమైన అంశం పంజాబులో హెక్టారుకు 4 టన్నులు పండిస్తుండగా ఆంధ్రప్రదేశ్ లో 2.2

టన్నులు మాత్రమే పండిస్తున్నామనేది మంత్రిగారు చెప్పించేది [illegible] పరిస్థితి [illegible] పొడిదశ గురించి కాదు. ఉత్పత్తి స్థాయి ఆంధ్ర ప్రదేశ్ తక్కువగా [illegible] డానికి ప్రత్యేకమైన కారణాలు [illegible] చర్యలు ఏమిటి? ఉత్పత్తిని 4 టన్నులకు పెంచడానికి [illegible] వీలులేదు" 21 లక్షల హెక్టార్లలో 1 [illegible] 60 లక్షల టన్నులు పండించ [illegible]. కాని అది 70 [illegible] టన్నులకు పడిపోయింది. [illegible] కారణాలు ఏమిటో తెలుసుకోవాలి. నాకు తెలిసినంతవరకు మంత్రిగారు చెప్పిన [illegible] పావు ఉప్పలి [illegible] డానికి ముఖ్యమైన కారణం [illegible] ఆయకట్టులో అవసరానికి మించి నీటిని వాడుకొన్నారు. నీటిని ఎక్కువగా వాడుకోవడంవల్ల ది [illegible] దెబ్బతిన్నాయి [illegible] [illegible] [illegible] చేశారు. [illegible] కుండా [illegible] నీరు [illegible] ప్రాజెక్టు [illegible] అవసరమైన [illegible] కి నీటిని వాడుకొంటే [illegible] బడి పెంచడానికి [illegible] ఉందని నిర్ధారించారు. [illegible] నీటిని 5 వేల ఎకరాలకు [illegible] 10 వేల ఎకరాలకు [illegible] దిగుబడి [illegible] కుతుందని నిర్ధారించారు. అందువల్ల ప్రభుత్వం [illegible] తీవ్రంగా ఆలోచించి నీటిని ఎక్కువగా వాడుకొంటున్న ప్రాంతాలలో తగిన మేరకే నీటిని [illegible], అదేవిధంగా ఎక్కువ లేని ప్రాంతాలకు నీటిని పంపి [illegible] చేస్తే ఉత్పత్తి [illegible] బడి పెరుగుతుంది. ప్రభుత్వం ఆ గురుకు ప్రయత్నం [illegible] అని అడుగుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—[illegible] వ్యవసాయమంత్రిగారు [illegible] వ్యవసాయ [illegible] [illegible] జిల్లా [illegible] కలెక్టరు ఆధ్వర్యంలో [illegible] ఇరిగేషను, [illegible] అపరేటి, ఎగ్రికల్చర్ డిపార్ట్ మెంటుల సమన్వయంతో [illegible] వాటర్ మేనేజ్ మెంటు, డెల్టా వాటర్ మేనేజ్ మెంటు కార్యక్రమాలు [illegible] జరుగుతోందని చెపుతున్నాను.

( అంతరాయము )

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి :—చాలా చోట్ల [illegible] అది కాదు కావలసింది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మీరు కనీసం జిల్లాలకైనా వెళ్ళేవారు కాదు. నేను జిల్లాలకు వెళుతున్నాను. జిల్లా కలెక్టర్లను, జిల్లా స్థాయి అధికారులను సమన్వయపరుస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ప్రాణప్రదమైన ఉత్పాదక శక్తికి సంబంధించిన ప్రశ్న ఇది. ఎకరాకు దిగుబడి తగ్గిపోతున్నది, దానిని పెంచాలి. అతివృష్టి, అనావృష్టివల్ల పంటలు దెబ్బతినిపోతున్నాయన్నది అందరికీ తెలిసిన సంగతి. అయితే ఉత్పాదక శక్తి ఎందుకు తగ్గిపోతున్నదన్నది చక్కటి ప్రశ్న. పంజాబ్ తో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఎకరాకు ఉత్పత్తి తగ్గిపోయిన విషయం వాస్తవమేనా? దానిని పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలతో సంబంధంలేకుండా ఉత్పాదక శక్తి తగ్గిపోవడానికి బయలాజికల్ డ్రాప్—అంటే భూములలో వున్న

జీవకణాలు కూడా చచ్చిపోతున్నాయి. సాంకేతిక నైపుణ్యతను అప్లయి చేయడంలో మనం విఫలమవుతున్నాం. అందువల్ల యావత్ భారతదేశంతో పోల్చిచూస్తే మన ఉత్పత్తి రేటు తగ్గుతున్నది. పంజాబ్ గానీ, హర్యానా రాష్ట్రాలతో పోల్చిచూస్తే తగ్గిపోతున్నది. కాబట్టి ఉత్పాదక శక్తిని పెంచడానికి తక్షణం చర్యలు తీసుకొంటారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—పంజాబ్ కన్నా మన రాష్ట్రంలో షార్టేజిరుకు దిగుబడి తగ్గిపోతున్న మాట వాస్తవమే. అందుకు కారణం చెప్పాను. వారికి నూటికి నూరు పాళ్ళు కెనాల్ ఇరిగేషన్ వుంది. కాని మన రాష్ట్రంలో 57 శాతం మాత్రమే ఇరిగేషన్ వుంది. పోతే సాయిల్ టెస్టింగ్ లో ఎన్.పి.కె. పాళ్లలో పొటాష్-కూడా పెంచవలసిన అవసరం వుందని తెలుసుకున్నది. ఈ కార్యక్రమాలు తీసుకొంటున్నామని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఇరిగేషన్ ఫెసిలిటీస్ పెంచాలి. అట్లాగే మనకు వున్న 527 పైచిలుకు వరి పండించే మండలాలలో భూసార లవణాలలో ఏ పాళ్ళు తక్కువగా వున్నాయి అనేది చూడటం, అట్లాగే బెటరు వాటరు మేనేజిమెంట్ చేయడం. సకాలంలో విత్తనాలు, ఎరువులు సప్లయి చేయడం వంటి కార్యక్రమాలు తీసుకొంటున్నాము రాష్ట్రంలో దిగుబడి తగ్గలేదు. దిగుబడి ఈనాడు పంజాబ్ కన్నా తక్కువగా వుందా అంటే అవునని సమాధానం చెప్పాను. తమిళనాడుతో పోలిస్తే ఒక సంవత్సరం దిగుబడి ఎక్కువ అవుతుంది. ఒక సంవత్సరం తగ్గుతుంది. నా దగ్గర 1970 నుంచి వివరాలు వున్నాయి. మొత్తం దేశంలో పోలిస్తే రాష్ట్రంలో దిగుబడి తగ్గలేదు. తమిళనాడుతో గానీ, పంజాబ్ లో గానీ పోల్చి చూస్తే ఈ ఏడు దిగుబడి తక్కువగా వుందా అని అడిగితే అవునని టెక్నికల్ గా సమాధానం చెప్పాను, అయితే దీనిని ఇంప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. మన వద్ద ఏమి లోపాలు వున్నాయనేది చూస్తే ఎన్.పి.కె.లో పొటాషియం తక్కువ ఉందంటున్నారు. కావలసిన పొటాషియం సప్లయిచేయడం, తగిన నీరు సప్లయి చేయడం, డ్రైల్యాండ్ ఫార్మింగ్ లో వాటరు షెడ్ కార్యక్రమాలు తీసుకోవడం, ఎనర్జైజేషన్ కార్యక్రమాలు తీసుకోవడం, బోరువెల్స్ వేయడం, తదితర సౌకర్యాలు కలుగజేసి దిగుబడి పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇతర రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలో దిగుబడి తగ్గిందని మంత్రిగారు అంగీకరించారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—19 రాష్ట్రాలలోకన్నా ఎక్కువగా వుంది. పంజాబ్ లోకన్నా తక్కువగా వుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—సంవత్సం సంవత్సరానికి ఉత్పాదక శక్తి పెరుగుతున్నదా లేక తగ్గుతున్నదా అనేది చెప్పండి. అసలు ఎకరానికి ఉత్పాదక శక్తి ఎంత ? ఇదివరకు ఎన్ని క్వింటాళ్లు వుండింది ? ఇప్పుడు ఎన్ని క్వింటాళ్లకు పెరిగింది ? ఎరువులు వాడడం, వాటర్ మేనేజ్ మెంట్, మొదలైన కార్యక్రమాలలో వున్న లోపాలవల్ల కూడా దిగుబడి తగ్గుతున్నదా అనేది ప్రశ్న.

శ్రీ వసంత నాగేశ్వరరావు: ఏ ఏ సంవత్సరంలో ఎంతెంతయిందో [illegible] ఎన్ని కె.జి.లు వాడకానికి పెస్టిసైడ్స్ [illegible] ఉపయోగించారు [illegible] స్టేట్మెంటు 1971లో 1370 కె.జి.లు వుండేది. 1975-76 లో 1600 కె.జి.లు అయింది. 1980-81 లో 1900 కె.జి.లు, 1981-82లో 2058 కె.జి.లు, 1982-83లో 2110 కె.జి.లు, [illegible] 1985-86 వచ్చేసరికి 1021 కె.జి.లు పెండిన పరిస్థితి

9-10 ఉదయం. వుంది. మనం వాడుతున్న మందులు, సాంకేతిక పద్ధతుల వల్ల పోల్యూషను [illegible] పెరుగుతున్నది [illegible] ఏ [illegible] చెప్పిన మాట వాస్తవమే. అందుకు కారణాలు, ఇరిగేషన్, నేచరల లామిటేస్ లాంటివి [illegible] ఉన్నాయి. వీటిని రెక్టిఫై చేయడానికి చర్యలు తీసుకోవడానికి పరిశీలన చేస్తాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు: అక్టోబరు, జులైలో [illegible] గురించి చెప్పారు. తమిళనాడు, పంజాబు [illegible] తర్వాత మన ఆంధ్ర రాష్ట్రంలో పోర్సెస్ ఎక్కువగా ఉన్నాయి. మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ట్యాంకులు మొత్తం భారతదేశంలో ఏ రాష్ట్రంలో [illegible] లేవు. ఆ ట్యాంకులను రిపేరు చేయకపోవడం వల్ల ఉత్పత్తి దెబ్బతిన్న మాట వాస్తవమా? రెండవది రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఈ పెస్టిసైడ్స్, కల్తీ మందుల వల్ల ఈ నాడు కోట్లాది రూపాయలు పంట నష్టం అవుతోంది. వరంగల్ జిల్లాలో తెలుగు దేశం పార్టీకి చెందిన మంత్రిగారు భాగస్వాములు అయిన పెస్టిసైడ్స్ షాపులు - మూత పడిన షాపులను తెరిపించారు. ఆ షాపులలోని మందులను వాడటం వల్ల వరంగల్లులో కోట్లాది రూపాయలు నష్టం ఏర్పడింది. వీటిని అరికట్టడానికి మొత్తం ఆంధ్రదేశంలో కల్తీ మందులను అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకున్నారో, వ్యవసాయ మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆంధ్రదేశంలో [illegible] ఏ సంవత్సరం జరిపినన్ని దాడులు ఈ ప్రైవేటు డీలర్సుపై జరపడం జరిగింది. మన స్టేట్ ఎనాలిసిస్, సెంట్రల్ ఎనాలిసిస్ జరుపుతూవుంది, వరంగల్‌లో ఉన్న పరిస్థితి ఏమిటంటే - ఒక మంత్రిగారు, ఆయన అక్కడ ఉన్నటువంటి తన కుమారుడిన్ని సస్పెండ్ చేయండని అగ్రికల్చరు కమీషనరుకు లెటరు వ్రాసి, అతనికి ఏ రకమైన జోక్యం ఉండదు అని - నా కుమారుడిని [illegible] ఆలోచన చేయకుండా - తగు చర్య తీసుకోవాలని చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఎవరినీ ఉద్దేశించలేదు. అతన్ని కూడా సస్పెండ్ చేయడం జరిగింది. కాని, విధి నిర్వహణకు సంబంధించిన ప్రశ్నలు, సభ్యుల ఆందోళన అర్థం చేసుకుని ఎక్కడైనా సరే దాన్ని అరికట్టడానికి ప్రయత్నము చేస్తున్నాము. వీటికి సంబంధించి మాకు ఉన్నటువంటి పరిధి చాలా తక్కువగా ఉంది. దాన్ని ఎమెండు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— దాని గురించి ఎంక్వయిరీ వేయండి? మందుల గురించి ఎనాలిసిస్ చేయలేదు . . . . నో క్వెషన్ వాజ్ ఆస్క్డ్ ఎబౌట్ . . .

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అయాం పుటింగ్ ఎ సప్లిమెంటరీ సార్ . .

శ్రీ వసంత నాగేశ్వరరావు :— వరంగల్లులో పీరాపై దర్యాప్తు జరిపించ డానికి ఒక ఎడిషనల్ డైరెక్టరును ఎంక్వయిరీకి హైదరాబాదునుంచి పంపించాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఈ పెస్టిసైడ్స్ మందుల్లో చాలా పెద్ద కుంభకోణం జరిగింది. ఎంతో మంది రైతులకు ఈ పెస్టిసైడ్సును గవర్నమెంటు సప్లయి చేయించడం వల్ల వారికి ఎంతో నష్టం జరుగుతున్నది. కాబట్టి, అర్ధగంట డిస్కషన్‌కు పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మీరు అనుమతిస్తే కమిటీ వెయ్యడానికి నాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker :— Without telling me the point which you are going to raise, what is the use of giving a lecture? Mr. Samara Simha Reddy, let me know your suggestion.

Sri D. K. Samarasimha Reddy : —I have requested you to allow for a Half-an-hour discussion on the affairs of pests and pesticides. The Government has failed in controlling the Pests.

Mr. Speaker :— You please give a Notice and I will consider it.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— మంత్రిగారు సస్పెండ్ చేశామని చెప్పారు. సరే—మంచి చర్యలు తీసుకున్నారు. దానివల్ల ఎగ్రికల్చరు ఆఫీసర్లను హెరాస్‌మెంటు చేస్తున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఎనాలిసిస్ చేయలేము. ఒన్లీ టు సేవ్ దట్ .... కల్తీ మందు లేదని తెలుసుకోవడానికి అధికారం లేదా అర్థంకావా ?

మిస్టర్ స్పీకరు :— ఉత్పత్తి పెరగడం లేదు. తగ్గిపోయింది—కారణాలు ఏమిటి? మెయిన్ క్వశ్చన్ అది. ప్రాసిక్యూషన్ వగైరా విషయాలు వేరే సబ్జక్టు కదా?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— దట్ ఈజ్ ది మెయిన్ రీజన్. కోట్లాది రూపాయల పంట నష్టపోయింది.

Mr. Speaker .— You can give a separate question. I Will consider it.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— కోంపలు మునిగిపోతుంటే.. మంత్రిగారు ఎనాలిసిస్ చేయడం లేదు.

మిస్టరు స్పీకరు :— ఇక్కడ 7 ప్రశ్నలు ఉన్నాయి. డిటేల్డు డిస్కషన్ ఉండదు.

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :-- ఇంత విపులంగా మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు... అర్ధగంట డిస్కషన్ ఏమరు అంగీకరిస్తే..

Mr. Speaker :— I said that I will consider.

## గ్రామీణ విద్యుత్ సర్వీసు సహకార సంఘాల ఎత్తివేత

* 8824-ఆర్-సర్వశ్రీ మహమ్మద్ రజబ అలీ (సుజాతనగర్), డి. చిన మల్లయ్య (ఇందుర్తి), జి. వెంకటేశ్వర రావు (వినుకొండ), సి హెచ్. రాజేశ్వర రావు, సి. విఠల్ రెడ్డి (నర్సాపూర్):—సహకార శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ విద్యుత్ సర్వీసు సహకార సంఘాలను ఎత్తివేయటానికిగల అవకాశ రీతులను పరిశీలించటానికై మంత్రి మండలి ఉప సంఘాన్ని ఏర్పాటు చేసిన విషయము వాస్తవమేనా ;

(ఆ) అయితే, వాటిని ఏ కారణాలవల్ల ఎత్తివేస్తున్నారు ?

సహకార శాఖా మంత్రి (శ్రీ ఎస్. యతిరాజు రావు): —(అ) లేదండీ. గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల భవితవ్య నిర్ణయంపై మంత్రి మండలి ఉప సంఘం ఒక దానిని ఏర్పాటు చేయుడమయింది.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, విద్యుత్ సహకార సంఘాలు యావత్ భారతదేశంలోనే చాలా ప్రయోజనకరమని, ప్రయోగాత్మకంగా మన రాష్ట్రంలో అమలు పరచామని, మంచి ఫలితాలు వచ్చాయి. దానిలో — నా నియోజకవర్గంలో ఉన్న సిరిసిల్ల సహకార సంఘం యావత్ భారతదేశంలోనే మంచి పేరు సంపాదించుకున్న విషయం మంత్రిగారికి తెలుసు. అసలు, సహకార రంగంలో విద్యుచ్ఛక్తి పంపకం ప్రవేశపెట్టినట్టయితే వినిమయదారుల యొక్క ప్రత్యక్ష ప్రాతినిధ్యం ఉంటుందని, వారి సహకారం ద్వారా ప్రభుత్వ పని, బరువు బాధ్యతలు తెలుసుకుని, పంపకాన్ని చాలా సులభతరం చేసి, లాభసాటిగా చేయవచ్చునని అనుభవం వేనోళ్ళ చాటుతున్నప్పుడు ఈ సహకార సంఘాల భవిష్యత్తు గురించి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయవలసిన అత్యవసరం ఏమి వచ్చింది? పరోక్షంగా వీటిని వైండ్ అప్ చేయడానికి — తీసివేయడానికి ఏదో ఒక ఆలోచన వచ్చింది, ఎందుకంటే ఈ ప్రభుత్వానికి ఏ క్షణంలో ఏ కిరణం ఆలోచన వస్తుందో, మరుక్షణం మాయం అవుతుందని చెప్పలేని దుస్థితిలో ఉన్నాం. ప్రభుత్వం యొక్క ఆలోచనా కిరణం పరోక్షంగా జరిగే మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే ఒకటి, రెండు సార్లు చర్చలు జరిపింది. ఇప్పుడు మంత్రిగారు లేదు అంటున్నారు -- సంతోషమే. ఈ ఆలోచన లేదు; లేకపోతే చాలా మంచిదే. కాని ఈ ఉపసంఘం ఎందుకు పరిశీలన చేస్తున్నది? రిజిస్ట్రారుగారు రిపోర్టు ఇచ్చారు. ఇది అన్యాయం; వైండ్ అప్ చేయకూడదు; మూయకూడదు

అంటున్నారు. ఇప్పటికీ మీ ఉపసంఘం సహకార సంఘాలను అభివృద్ధి చేసే ఉద్దేశం తప్ప వీటిని రైటాఫ్ చేసే ఉద్దేశం లేదు, ఉండదని చెప్పి మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పుతారా

శ్రీ ఎన్. యతిరాజారావు — అధ్యక్షా, ఈ ఉపసంఘం వెంట్రుకలాంటి గల కారణాలను ఇంతకు ముందు చెప్పడం జరిగింది. తాతారావుగారి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా, ఆర్.ఇ.సి. రేటు ఆఫ్ ఇంటరెస్టును 5 నుంచి 11 శాతానికి పెంచడం జరిగింది. దానివల్ల ఈ సమస్య ఉత్పన్నం అయింది. విద్యుత్ సహకార సంఘాలు నష్టంగా నడుస్తున్నాయి; దీన్ని పరిశీలించడానికి తాతారావు కమిటీ. ఆ కమిటీవారు ఇచ్చిన రిపోర్టు ఏమిటంటే—ఈ సహకార సంఘాలు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌స్టేట్ విద్యుత్ వారికి 16 పైసలు నష్టపోయి 6 పైసలు మాత్రం వస్తున్నది. అందువల్ల నష్టపోతున్నారు ఇంటరెస్టు 5 నుంచి 11 శాతం పెంచడం వల్ల ఏమిటంటే, ఈ మధ్య ఆర్.ఇ.సి. వారు 5 శాతం తగ్గించడానికి అంగీకరించారు. అలాపోతే, ఎలక్ట్రిసిటీ బోర్డు వారు 10-20 పైసలు యూనిట్ రేటు పెంచడం జరిగింది. దానివల్ల మాకు ఇబ్బంది అవుతున్నది అని సహకార సంఘాలవారు మాకు ఫిర్యాదు చేయడం దాన్ని ఎలిమినేట్ చేయాలని ఏదైనా ఉందో, నష్టపోతున్నామో, ప్రభుత్వం ఇవ్వాలని చెప్పుతూ ప్రభుత్వం ఆ పరిస్థితిలో లేనందువల్ల దీనికి ఏవిధంగా చేయాలి అని ఈ ఉపసంఘం ఏర్పడింది. దీనివల్ల ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఒకసారి సమావేశం జరిగింది. తాతారావుగారు ఈ మధ్య ఫారెన్ వెళ్ళడం వల్ల తిరిగి ఆ సమావేశం జరగలేదు. ఆ సమావేశంలో చర్చలు జరిపి దానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికి కూడా సహకార సంఘాల్లో ఒక్క సంఘం మాత్రం బాగా లాభంగా పని చేసింది. సిరిసిల్లా సహకార సంఘం లాభాలతో కాకుండా నష్టాలతో పనిచేస్తోంది. అందువల్ల ఈ యొక్క విషయాన్ని కూలంకషంగా చర్చించడానికి నిర్ణయం తీసుకున్నాము. ఇప్పటికి ఒక సమావేశం జరిగింది. మరొక సమావేశం జరుగవలసి వుంది. తదుపరి నిర్ణయాన్ని ప్రకటిస్తాము పరిశీలన నిమిత్తమే ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అందువల తీసివేస్తారా, వుంచుతారా అని అడిగితే యిప్పుడే చెప్పడం సాధ్యం కాదు. 9-20 ఉదయం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, మంత్రిగారు సమాధానం యిస్తూ, దీనికి సంబంధించిన నష్టాలను గురించి రెగ్యులర్‌గా నడవడాన్ని గురించి ఆలోచిస్తున్నామని, ఎలిమినేటు చేయడానికి కాదని చెప్పడం సంతోషించదగిన విషయం. ఈ యొక్క సహకార విద్యుత్ సరఫరా సంఘాలు నష్టాలతో నడవవు. వాటంతట అవి నడవవు. కేంద్ర ప్రభుత్వం యిచ్చే దానిపై రేట్ ఆఫ్ ఇంటరెస్టు మొదట పెంచి, మరలా తగ్గించినదని అన్నారు. దీన్ని ఆల్ ఇండియా లెవెల్‌లో అంగీకరించడం జరిగింది. గ్రామీణ విద్యుదీకరణ విషయంలోను, వ్యవసాయం విషయంలోను, రాష్ట్రవ్యాప్తంగా స్లాబ్ రేట్ యిస్తూ, ఎలక్ట్రిసిటీ బోర్డుకు సబ్సిడీ యిచ్చేవిధంగానే, ఈ యొక్క సహకార సంఘాలకు కూడా సబ్సిడీ యివ్వకూడదా? అలా యివ్వకపోవడంలో అర్థం ఏమిటి? అంతే కాకుండా

రూ. 0. 10 పైసల నుండి 20 పైసలకు రేట్ పెంచి నష్టాలు వస్తున్నాయంటూ చెబుతున్నారు, నష్టానికి మూల కారణం మీ విధానం కాదా? రాష్ట్రీయ ప్రత్యేకంగా ఎలక్ట్రిసిటీ బోర్డుకు యిచ్చే సబ్సిడి, నష్టపరిహారం, ఫ్లాట్ రేట్ సెక్టార్‌కు కూడా యివ్వకపోతే ఎలా? కేంద్ర ప్రభుత్వం కొంత వడ్డీ రేటును తగ్గించినట్లయితేను, మీరు కూడా కొంత సబ్సిడీ యిచ్చినట్లయితేను, కోఆపరేటివ్ రంగం వారికి ఏవిధమైన నష్టమూ వుండదు. సింగరేణి కాలరీస్ సంఘం నష్టాలతో నడుస్తున్నదని అన్నారు. ఆ సంఘం కేంద్ర ప్రభుత్వానికి అసలుతో పాటు వడ్డీ కూడా కడుతూవుంది; రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తులో 10 పైసల నుండి 20 పైసలకు రేటును పెంచారు. హైటెన్షన్ లైన్, అగ్రికల్చరల్ లైన్, మామూలు లైన్, వీటిలో హెచ్.టి. లైన్‌కు టారిఫ్ పెట్టబడి చూపి నష్టాల పాలు చేసి, నష్టాలు వస్తున్నాయి కనుక రద్దు చేస్తున్నామని, రద్దు ప్రయత్నాలు చేస్తున్నారు. అందరినీ సమ దృష్టితో చూసి, సహకార సంఘాలను పటిష్టవంతం చేయడం కోసం తగిన సబ్సిడి యిచ్చి ఆ దరితో సమానంగా రేట్స్ వుంచినట్లయితే నష్టం వస్తుందనే సమస్యే ఉత్పన్నం కాదు. ప్రభుత్వం ఆ దృష్టిలో ఆలోచించి, తగు సవరణ చేసి, ఈ యొక్క సహకార సంఘాలను ప్రోత్సహిస్తారా?

శ్రీ యన్. యతిరాజారావు :— అధ్యక్షా, నష్టాలు రావడానికి గల కారణాలను చెప్పడం జరిగింది. ప్రభుత్వం సబ్సిడి యివ్వాలా? లేదా ఎలక్ట్రిసిటీ బోర్డు భరించాలా, ఎంత మేరకు భరించాలి? రూ. 0. 10 పైసల నుండి 20 పైసలకు పెంచిన టారిఫ్‌ను తగ్గించాలా లేక రూ. 35 లక్షలు, సొసైటీకి యిస్తున్న దాన్ని మాఫీ చేయడమూ, మొదలైన విషయాలను పరిశీలించవలసి వున్నది. ఆ దృక్కోణంలో ఆఫీసర్స్ కమిటీ చేయలేకపోయిన పని మంత్రివర్గ ఉపసంఘం ద్వారా చేయడం కోసం, ఎలక్ట్రిసిటీ బోర్డు వారిని కూడా పిలిపించి సమావేశం జరుపవలసి వున్నది.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :— అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం రావడం లేదు.

శ్రీ యన్. యతిరాజారావు :— అధ్యక్షా, ఆ విషయం పరిశీలన చేస్తున్నాము. వారు అడిగినట్లుగా సబ్సిడీ యిచ్చే విషయం పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :-అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఫ్లాట్ రేట్ పెట్టిన తరువాత, ఎగ్రికల్చరల్ టారిఫ్ వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వస్తుంది కనుక ......

శ్రీ యన్. యతిరాజారావు :— అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ బోర్డు 75 హార్స్ పవర్ పైన అంగీకరించడానికి సిద్ధంగా లేదు. హైటెన్షన్ రేట్స్ విషయంలో, సొసైటీ ఏరియాలో సొసైటీ చేయడానికి అనుమతి తీసుకోవడం మొదలగు సమస్యలు యిమిడి వున్నాయి. ఈ విషయాలన్నీ పరిశీలించిన పిదప చెబుతామని చెబుతున్నాను. ఇప్పుడే సూచనలు హామీలు యివ్వాలంటే వీలు కాదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు : అసలు సమస్యే లేని చోట సమస్య వున్నదని చెప్పడం ఆశ్చర్యకరం. ఎగ్రికల్చరల్ టారిఫ్ పైన రిబేట్ లేదా

కన్సెషన్ లేదా సబ్సిడీని ఎలక్ట్రిసిటీ బోర్డు తమ యిస్తారు కదా. ఇదే విధంగా ఈ సొసైటీలకు కూడా యివ్వండి. హెచ్ టి. లైన్ మాత్రమే కాకుండా, 3, 2, 5 హార్స్ పవర్‌తో కూడా వ్యవసాయం చేసే వారు వున్నారు.

శ్రీ యస్. యతిరాజారావు :—వారు చెప్పిన విషయం పరిశీలన చేయడం, అవసరం అయితే సబ్ కమిటీ సమావేశమైనప్పుడు వారి యొక్క సూచనలను కూడా తీసుకోవడం జరుగుతుంది, అధ్యక్షా. ఇప్పటికీ ఒకటే సమావేశం జరిగింది అధికారులతో మాట్లాడడం, సిరిసిల్లా, అనకాపల్లి సొసైటీల వారిని పిలిపించడం జరిగింది. అందరితో ఆలోచన చేశాకే నిర్ణయం తీసుకున్నాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పినప్పటికి కూడా యింకా అనుమానం మిగిలే వుంది. ఎత్తి వేస్తారా అనే దానికి అస్పష్టంగా సమాధానం చెప్పారు. నా మనవి ఏమిటంటే, విద్యుత్ సరఫరా విషయంలో వున్నటువంటి "తిన్న కుక్క తినిపోతే వున్న కుక్కను కట్టి వేసి కొట్టినట్లు" అన్నట్లుగా డు శాఖ లో పున్న రైతాంగానికి ఎంతో అవసరమైన విద్యుత్ సదుపాయాన్ని ఈ విధంగా రద్దు చేయడానికి పూనుకోవడం విచారకరం.

శ్రీ యస్. యతిరాజారావు :—అధ్యక్షా, రద్దు చేయడానికి చర్యలు తీసుకోలేదు. నష్టాన్ని పూడ్చే విధానం గురించి ఆలోచిస్తున్నాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ : అధ్యక్షా, నా మనవి ఏమిటంటే కోట్ల కొలది రూపాయలు వున్న ఏరియర్స్‌ను వసూలు కూడా చేయడం లేదు. పైగా వున్న దాన్ని పూడబీకే కార్యక్రమం మీరు తలపెట్టిన దుకు విచారిస్తున్నాను. మీ విధానం స్పష్టంగా వుంటే రైతాంగం నికి హామీ కలుగుతుంది. తద్వారా లాభం పొందగలుగుతారు. ఈ విషయాన్ని కమిటీ ముందు వుంచి, రద్దు చేసే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవలసిందగా, ఆ విషయాన్ని స్పష్టం చేయవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ యస్. యతిరాజారావు :—అధ్యక్షా, శ్రీ రాజేశ్వరరావు గారికి సమాధానం చెప్పి వున్నందున మరలా అదే సమాధానం చెప్పవలసి వుంటుంది. మరలా సమాధానం చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :--అధ్యక్షా, రద్దు చేస్తారా, లేదా అనే విషయం స్పష్టంగా చెప్పమనండి.

శ్రీ యస్. యతిరాజారావు :—అధ్యక్షా, నష్టం వస్తున్న దాని పటిష్టంగా చేయడానికి ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే విషయంలో ఉపసంఘాన్ని వేయడం జరిగింది. జీ.వో.ను చదివి వినిపిస్తాను Certain problemes are faced by the R.E.C. in the State and the Country. A committee was formed consisting of Minister for Co-operation, Minister for Power to go into the problem in the light of the Tatarao's Committee report. ...... అని ఇవ్వడం జరిగింది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— ఆ తారావు కమిటీ రిపోర్టును టేబుల్ పైన పెట్టించండి

శ్రీ యన్. యతిరాజారావు:- టేబుల్ పైన పెట్టించడానికి నాకేమీ అభ్యంతరం లేదు

శ్రీ డి. చిన్నమల్లయ్య:— అధ్యక్షా, గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల భవితవ్యంపై నిర్ణయం తీసుకోవడం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి ఆ ఉపసంఘంలో ముగ్గురు వున్నారు. కోఆపరేటివ్ సంఘాలకు సంబంధించిన విషయం తీసుకొని వున్న నష్టాలను పరిశీలించి, అవి ఏవిధంగా ఉన్నాయో గమనించి ఆలోచిస్తే, ఎవరికీ ఏ అభ్యంతరం ఉండదు. సహకార సంఘాలను రద్దు చేయడం అనే పాయింటును మీరు అంగీకరించకూడదనేది మా భావన. ఆ విషయంలో మీరు హామీ యివ్వాలి. రైతాంగం కరెంటు కోత వలన విపరీతంగా నష్టాల పాలు అవుతున్నారు. ... కోఆపరేటివ్ సొసైటీల క్రింద వున్న ... అదే విధంగా ... రైతులకు లేకుండా చేయడానికి ఈ ఉపసంఘం ఆలోచన చేస్తుందా? కరెంటును నివారించడం, ... ఈ ఉపసంఘం ద్వారా ఇప్పించడానికి ప్రభుత్వానికి సమాచారం చేసే ఆలోచన ఈ ఉపసంఘానికి వుందా?

9-30 ఉదయం శ్రీ యన్. యతిరాజారావు: ఇవన్నీ కూడా పరిశీలనలో ఉన్నాయి. నేను తిరిగి చెప్పవలసిన అవసరం లేదు. రాజేశ్వరరావుగారు చెప్పినదే చినమల్లయ్యగారు చెప్పారు.

## పోలీసు ఉద్యోగులకు భీమా పథకం

6—

*8221—శ్రీ సి.హెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు): హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విధి నిర్వహణలో మరణించే పోలీసు ఉద్యోగుల కోసం భీమా పథకాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేమి ?

శ్రీ కె. శివప్రసాదరావు (హోమ్ శాఖమంత్రి):— (అ) అవునండి.

(ఆ) ఈ రాష్ట్రములో ఉన్నటువంటి పోలీసు సిబ్బంది మొత్తానికి కూడా వారి వారి పదవులను బట్టి ఈ భీమా సౌకర్యం వర్తింపచేయడం జరిగింది. అదే విధంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినా, లేకపోతే శాశ్వతంగా అంగవైకల్యాన్ని పొందిన వారికి పూర్తి మొత్తాన్ని ఈ భీమా సౌకర్యం ద్వారా ఇవ్వడం జరుగుతుంది. అలాగే పాక్షికంగా అంగవైకల్యము పొందినట్లయితే సగం మొత్తానికి ఈ భీమా సౌకర్యం వారికి కలుగచేయడం జరుగుతుంది. పోలీసు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్కు లక్ష రూపాయల మేరకు, సబ్ఇన్స్పెక్టర్,

ఇనస్పెక్టర్‌కు రెండు లక్షల రూపాయల మేరకు, డి. యస్. పి. కి మూడు లక్షలు మేరకు, అడిషనల్ యస్. పి. అయితే నాలుగు లక్షల రూపాయల మేరకు, ఆ పై ఆఫీసర్స్ అయితే అయిదు లక్షల రూపాయలకు ఈ భీమా సౌకర్యాన్ని కలుగచేయడం జరిగింది.

శ్రీ సి హెచ్. రామచంద్రరావు:—పోలీసు శాఖలో పనిచేస్తున్నటువంటి పోలీసు వారికే కాకుండా పోలీసు విధులు నిర్వహిస్తూ విజిలెన్స్, ఎ. సి.బి., ఇంటిలిజెన్స్ శాఖలలోని వారికి కూడా ఈ భీమా సౌకర్యం వర్తించారా? ఇప్పుడు పోలీసు విధులు హోమ్‌గార్డ్స్ కూడా నిర్వహిస్తున్నారు. హోమ్ గార్డ్స్‌కు కూడా ఈ భీమా పథకం అమలుచేయాలని చెప్పి తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. శివప్రసాదరావు:— పోలీసు డిపార్టుమెంట్‌కి సంబంధించినటువంటి వివిధ రంగాలలో ఉన్నవారు-ఇంటిలిజెన్స్ కానివ్వండి, విజిలెన్స్ కానివ్వండి వారందరిని కూడా పూర్తిగా పోలీసు సిబ్బందిగానే పరిగణించడం జరుగుతోంది. అలాగే హోమ్‌గార్డ్స్ విషయం వచ్చినప్పుడు వారిని పూర్తి పోలీసు సిబ్బందిగా పరిగణించడం జరగకపోవడం వల్ల వారికి ఈ సౌకర్యం వర్తింపడం జరగదు.

## వక్ఫ్‌ల మండలి అధ్యక్షునిగా మంత్రిని నియమించుట

6—

*8884-శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు) :—చక్కెర మరియు వక్ఫ్‌ల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కేరళ, తమిళనాడు రాష్ట్రములలో చేసినటుగా వక్ఫ్‌ల శాఖ మంత్రిని రాష్ట్ర వక్ఫ్‌ల మండలి అధ్యక్షునిగా నియమించుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి?

చక్కెర, వక్ఫ్ శాఖ మంత్రి (శ్రీ ఎన్. ఫరూఖ్) : —(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

شری محمد امان اللہ خان :— آپ کو خود چیرمن بنایا جارہا ہے تو پھر آپ کس طریقہ سے اس سوال کا جواب دینگے ۔ اسپیکر صاحب اس سوال کا جواب تو چیف منسٹر صاحب کو دینا چاہیئے اسلئے اس سوال کو ملتوی کردیا جائے ۔

شری محمد جانی :— اس سوال کو کل کیلئے ملتوی کردیا جائے ۔

مسٹر اسپیکر :— میں اس سوال کو ملتوی کرتا ہوں ۔

## యూనిఫారంలను సరఫరా చేయుటలో నిధుల దుర్వినియోగం

7—

*3264-సర్వశ్రీ ఎ. యెర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం), ఎస్. ఎస్. శివాజీ (సోంపేట), వి. వీరభద్రరావు ([illegible]) : విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) బడిపిల్లలకు యూనిఫారంలను సరఫరా చేయుటలో 1985–86 సంవత్సరంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయంలో 25 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినందున కరీంనగర్ జిల్లాలోని కొంత మంది ఉద్యోగులపై చర్య గైకొనిన విషయము కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి?

విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి : అ) లేదు. పాఠశాల పిల్లలకు యూనిఫారం సరఫరా చేయడములో కోట్లకొలది రూపాయల దుర్వినియోగం జరగలేదు, వాస్తవం కాదు.

(ఆ) లేదండి. కరీంనగర్ జిల్లాలో రు. 25 లక్షల దుర్వినియోగం వాస్తవం కాదు. కేవలం రు. 24,808 దుర్వినియోగం జరిగినట్లు విద్యా శాఖ విచారణలో తేలింది.

(ఇ) కరీంనగర్ జిల్లాలోని విద్యాశాఖాధికారి కార్యాలయంలో పని చేస్తున్న ఒక జూనియర్ అసిస్టెంటును, నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ షోరూమ్ మేనేజరును నిధులు దుర్వినియోగపరచినందుకు ఇరువురిని సస్పెండ్ చేయడం జరిగింది. శాఖీయ విచారణకు అదనంగా దర్యాప్తును ప్రారంభించి ప్రాసిక్యూషన్ చేయడానికి వీలుగా పోలీసులకు ఈ కేసును అప్పగించడం జరిగింది. విచారణ నివేదిక పూర్తి కావస్తున్నది. తదుపరి చర్య తీసుకోవడం కోసం డిపార్టుమెంట్ చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. యర్రన్నాయుడు :— కరీంనగర్ జిల్లాలో రు. 25 వేల దుర్వినియోగం జరిగిందని ప్రభుత్వ దృష్టికి ఎవరు తెచ్చారు? అసలు ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత వారిని ఏ తేదీన సస్పెండ్ చేశారు. అసలు ఎంక్వయిరీ కమిటీని వేశారా? ఇంతవరకు జాప్యం జరగడానికి కారణాలు ఏమిటి? ఒక జూనియర్ అసిస్టెంట్‌ను, నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ షోరూమ్ మేనేజరు కాకుండా ఇందులో ఇంకా ఉన్నతాధికారుల ప్రమేయం ఉందా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— కరీంనగర్ జిల్లాలో విద్యార్థులకు బట్టల జతలు అందించే కార్యక్రమములో వనరుల దుర్వినియోగంలో విద్యాశాఖ అధికారులు, నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ షోరూమ్ మేనేజరు ఇరువురికి అవినీతిలో భాగస్వామ్యం ఉందని విచారణలో తేలడం జరిగింది. ఒక ఎల్. డి. సి. ని,

షోరూమ్ మేనేజరు-ఇద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. లోతుగా విచారణ చేయవలసిందని డైరెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## 'తెలుగు పరికర ప్రాంగణం'

8—

*7852- సర్వశ్రీ ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ), పి. వెంకటపతి (స తెనపల్లి), పి. రామయ్య (విడుమోలు), ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):— విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయవాడ దగ్గర 'తెలుగు పరికర ప్రాంగణం'ను నెలకొల్పుటకేదేని ప్రతిపాదన కలదా ;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి ?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రాజిరెడ్డి):— (అ) అవునండి.

(ఆ) కృష్ణా జిల్లా, కొండపల్లిలోని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయ కల్పన సంస్థకు చెందిన పారిశ్రామిక ఎస్టేట్‌లో విద్యుత్ సంస్థ ఉపయోగించే విద్యుత్ పరికరాల్ని తయారీ పరిశ్రమల కోసం, 100 ఎకరాల భూమిని కేటాయించడమైంది. దీనికి "తెలుగు విద్యుత్ పరికర ప్రాంగణం" అని పేరు పెట్టడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో తయారుకానటువంటి లేదా తగినంతగా ఉత్పత్తి కానటువంటి కొన్ని పరికరాలను, సామగ్రిని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ గుర్తించింది.

విద్యుత్ పరికరాలను తయారుచేసే పరిశ్రమలు ఏర్పాటు చేయువలసిందిగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయ కల్పన సంస్థ 10-6-1987న పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించింది. పై పారిశ్రామిక ప్రాంతంలో స్థలాన్ని పెద్దను కేటాయించవలసిందిగా కొందరు పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయ కల్పన సంస్థను కోరారు.

శ్రీ పి. వెంకటపతి :— ఈ తగినంతగా ఉత్పత్తి కానటువంటి, అసలు ఉత్పత్తి కానటువంటి వస్తువులు ఏమేమిటనేది గుర్తించారా ? వాటి వివరాలు ఏమిటి ? ఇప్పుడు ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్స్ కొరతవల్ల చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ తయారుచేసేటటువంటి పరికరాలు ఉన్నాయా ? దీని కోసం భూమిని సేకరించి ఎంతకాలం అయింది ? ఈ పరిశ్రమ ఉత్పత్తి స్థాయికి ఎప్పుడు వస్తుంది ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి:— ఒక్క 13 ఐటమ్స్ మాత్రమే మన రాష్ట్రములో ఉత్పత్తి కానటువంటి లేక తగినంత, సరిపోయినంత ఉత్పత్తి కానటువంటి వాటిని గుర్తించడం జరిగింది. అవి Single Phase Motor 3 HP, Single Phase distribution Transformers; 33/11 Vacum circuit, 11 K. V. circuit 11 K. V. automatic circuit, H. T. Transformer oil, High Voltage

Insulator. ఈ ఐటమ్స్‌ను గుర్తించడం జరిగింది. 18 మంది అప్లయి చేశారు. వారికి షెడ్స్ వగైరా ఏర్పాటు చేయడానికి అవి పరిశీలనలో ఉంది.

శ్రీ పి. వెంకటపతి :— ప్రారంభమయి ఎంత కాలం అయింది. ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుంది ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి:— 18 అప్లికేషన్స్ రావడం జరిగింది. వారి వివరణ అడిగారు. ఆ వివరణ తీసుకున్న తరువాత షెడ్స్ గాని, భూమి గాని ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటపతి:— ఇది పనిలోకి ఎప్పుడు వస్తుంది ?

(సమాధానం లేదు)

9-40 ఉదయం. శ్రీ కె. వి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :— రేపటికి Postpone చేయండి.

శ్రీ డి. బాల్‌రెడ్డి:— ఈ లవ నెంబరు ప్రశ్న వాయిదా వేయించండి. చాలా కుంభకోణం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రశ్న (నెం. 9 (*8791) వాయిదా వేస్తున్నాను

## చేపలు పట్టు రేవులు

10—

*8276—సర్వశ్రీ యం. వెంకటేశ్వర్లు (బాపట్ల), పి. వెంకటరత్నం (సత్తెనపల్లి), జి. ఎ. సూర్యనారాయణ, ఎం. వి. కృష్ణారావు (రాయపురం), బి. ఎస్. ఎస్. శివాజీ, శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), శ్రీమతి ఎ. ఖాను మతి (విశాఖపట్నం-I):— పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) చేపలు పట్టే కార్యకలాపాలు జరుగుతున్న ఓడరేవులేవి; ప్రతి సంవత్సరం ఎంత పరిమాణంగల చేపలు పట్టడం జరుగుతుంది, వాటివిలువెంత;

(ఆ) సదరు చేపలను ఏ ఏ రాష్ట్రాలకు, ప్రదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నది;

(ఇ) మార్కెటింగు, చలువ గిడ్డంగులు, సముద్ర ఆహార పరిశ్రమలు ప్రారంభించుట మున్నగువాటి నిమిత్తం సౌకర్యాలను మెరుగుపరచుటకు ఇంతవరకు తీసికొన్న చర్యలేవి?

పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి (శ్రీ అర్. సత్యనారాయణ) :—

(అ) రాష్ట్రంలోని విశాఖపట్నం, కాకినాడ, నిజాంపట్నంలలో మూడు చేపలు పట్టే హార్బర్లు ఉన్నాయి. 1984, 1985, 1986 సంవత్సరాలలో పట్టిన చేపల పరిమాణం, వాటి విలువను తెలిపే వివరణను సభానమక్షంలో ఉంచడ మయింది.

(ఆ) పై ప్రదేశాలలో పట్టిన చేపలను పశ్చిమ బెంగాలు, ఒరిస్సా, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు రొయ్యలను జపానుకు ఎగుమతి చేస్తున్నారు.

(ఇ) ల్యాండింగ్, బెర్తింగ్ సౌకర్యాల పథకం క్రింద, 17.00 లక్షల మొత్తం ఖర్చుతో మంగినపూడి బీచ్ వద్ద చేపలు పట్టే కార్యకలాపాలతో సంబంధం ఉన్న వివిధ రకాల పనులను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

Statement laid on the table of the House vide answer to clause (a) of the L. A. Q. No. 8276 (Starred) asked by Sri U. Venkateswarlu, M. L. A. and others.

| Name of the Fishing Harbour | | year | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | 1984 | | 1985 | | 1986 | |
| | | Quantity in tonnes | Value in lakhs Rs. | Quantity in tonnes. | Value in lakhs Rs. | Quantity in tonnes | Value in lakhs Rs. |
| 1. Visakhapatnam : | | | | | | | |
| | Prawn | 2241.09 | 1422.05 | 2345.12 | 1927.99 | 2630.67 | 2291.26 |
| | Fish | 4002.98 | 67.54 | 2898.10 | 57.23 | 3965.39 | 87.52 |
| | Total | 6244.07 | 1489.59 | 5243.22 | 1985.22 | 6596.06 | 2378.78 |
| 2. Kakinada : | | | | | | | |
| | Prawn | 1509.20 | 189.61 | 971.70 | 157.40 | 1478.40 | 212.70 |
| | Fish | 5402.60 | 42 37 | 5431.90 | 39.30 | 6047.50 | 63.90 |
| | Total : | 6912.50 | 231.98 | 6403·60 | 196.70 | 7525.90 | 276.60 |
| 4. Nizampatnam : | | | | | | | |
| | Prawn | 498.92 | 55.62 | 824.98 | 131.40 | 967.20 | 210.47 |
| | Fish | 380.60 | 4.72 | 1986.72 | 18.69 | 5180.40 | 48.40 |
| | Total. | 879 52 | 60.34 | 2811,70 | 150.09 | 6147.62 | 258.87 |

డాక్టర్ ఎ. యు. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో దగ్గర 30 కోట్ల విలువ గల రొయ్యలు, చేపలు మొదలైనవి పట్టడం, ఎగుమతి చేయడం జరుగుతోందని చెప్పారు. [illegible] చేపలు పట్టడం జరుగుతున్నప్పటికి ప్రభుత్వరంగంలో గనుక ఎటువంటి సీ ఫుడ్ ఫ్యాక్టరీని రాష్ట్రంలో పెట్టే ప్రతిపాదన చేయలేదు. కనుక అటువంటి ప్రతిపాదన ఏమైనా చేసే అవకాశం ఉందా? కేవలం సముద్రం లోతులో చేపలు పట్టడానికి అభివృద్ధి చేశారు. 975 కి మీ లాంగ్ కోస్ట్ ఉంది కనుక మిగతా రేవులను కూడా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఉందా? గుంటూరులో [illegible] రేవులో వాటర్ టు మార్కెట్ పథకం ప్రతిపాదిస్తారా?

శ్రీ ఆర్. సత్యనారాయణ: సీ ఫుడ్స్ ఫ్యాక్టరీ విషయం ఆలోచించడం జరుగుతుంది. కొత్తగా పెట్టే హార్బర్స్ గురించి అడిగారు. శ్రీకాకుళం జిల్లా, భావనపల్లిలో త్వరలో చేపట్టడం జరుగుతుంది. త్వరగానే పూర్తి అవుతుంది. కృష్ణపట్టణం, మంగినపూడి, కళింగపట్టణంలలో ప్రాజెక్టు రిపోర్టులు తయారులో ఉన్నాయి. త్వరలో అభివృద్ధి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. [illegible]పూర్, తాళ్ళరేవులలో కోల్డ్ స్టోరేజిలను ఎక్కువ చేసి, చేపలను ఎక్కువగా నిలువ చేసి, మత్స్యకారులకు ఉపయోగంగా ఉండే విధంగా చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:— ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు ఇంతటితో ముగిసినవి.

## సంతాప ప్రతిపాదనలు

1. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతి పట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:— "ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు గాఢ ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నది"

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పక్కా నేషనలిస్ట్. ఆ రోజులలో "టూ నేషన్స్ థియరీ" ఉండేది. కులాల మీదనే నేషన్ ఆధారపడి ఉంది. ప్రతి కులానికి ఒక నేషన్ అనే థియరీకి వ్యతిరేకంగా ఆయన ట్రయిబల్ ఏరియాలో పుట్టి, ముస్లిం మెజారిటీ ఏరియా అయినా, పటాన్‌గా పుట్టి, పటాన్‌గా పెరిగినా, ఆ ప్రాంతంలో వారు ప్రాణం తీయడం కానీ చంపడం కానీ నరకడం కానీ హింసకు ఎప్పుడూ రెడీగా ఉంటూ రైఫిల్, రివాల్వర్, పిస్టల్ ఉంచుకొనేటటువంటి కొండ జాతిలో పుట్టినా, ఖుదాయి కిస్మత్‌గా, మహాత్మా గాంధీకి సన్నిహితుడిగా, కాంగ్రెస్ పార్టీకి గట్టి నాయకుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన వ్యక్తి ఆయన. ఆయన పాకిస్తాన్‌లో ఉన్నా

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఖాన్
అబ్దుల్ గఫార్ ఖాన్ మృతిపట్ల సంతాపము.

ఆఫ్ఘనిస్థాన్‌లో ఉన్నా భారత దేశమన్నా, భారతప్రజలన్నా ఎంతో అభిమానించే వారు. వయోవృద్ధులయినా వారు ఎంతో కూడా భారత దేశం గురించి, ఇక్కడున్న భిన్న భిన్న కులాల మధ్య సమన్వయం ఉండాలనే కోరిక ఆయనకు ఉండేది. అటువంటి వ్యక్తికి పరిపూర్ణ భారత ప్రభుత్వం వారికి అత్యంత ప్రధానమైన "భారత రత్న" బిరుదును ప్రసాదించింది. ఆయన మరణం ఒక్క భారత దేశానికే కాదు, ప్రపంచంలోగల శాంతి కాముకులైన ప్రతీ ఒక్కరికీ కూడా నష్టం. వేరే కాంగ్రెస్ నాయకుల కంటే కూడా ఎక్కువ పోరాడి ఆయన తన మనస్థితితో, వేరే పార్టీల వారితో కూడా పోరాడారు. జీవితంలో సగం కంటే ఎక్కువ కాలం జైలులో ఉండి, ఎన్నో త్యాగాలు చేసినటువంటి మహనీయుడు ఆయన. ఆయన గొప్పదనం, పదవీ కాంక్ష లేకపోవడం రెండు సార్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోసం ఆయనను ఆహ్వానించి, ప్రెసిడెంటుగా ఉండాలని కోరితే ఆయన

میں خدمت گذار کی حیثیت سے پیدا ہوا ہوں اور خدمت گذار کی حیثیت سے زندگی
گذارونگا او خادم کی حیثیت سے مر جاؤنگا۔

అని ఆయన చెప్పారు. ఆ రోజులలో అన్నింటికంటే గొప్ప పదవి అంటే ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ అధ్యక్ష పదవే. అటువంటి దానికి కూడా కాదన్ని కేవలం నేను సేవ చేసాను, సేవా భావనే నా వృత్తి అని చెప్పిన మహనీయుడు ఆయన. అటువంటి వ్యక్తి ఈ రోజు లేకపోవడం మనందరికీ సంతాపం కలిగించే విషయం. మా కాంగ్రెస్ పార్టీ తరఫున వారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారికుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిచేకూర్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు).—అధ్యక్షా, భారత స్వాతంత్ర్య సమర కాంక్షాన్ని పూరించినటువంటి మహా యోధులు, గణనీయులు ఈ దేశ స్వాతంత్ర్యానికి జాతీ జాతి ఐక్యత అభ్యున్నతికు కాని అంకితమైన మహాపురుషుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ అందుకనే జాతి ఇదివరకే వారిని అత్యాదరంతో గౌరవించింది. పూజ్య బాపూజీ పేరుతో వారి తుల్యంగా, వారిని గౌరవంగా చూసింది. అంతే కాక వారిని సరిహద్దు గాంధీ అని అత్యుత్తమమైన ఆదరంతో ముద్దుగా పిలుచుకొని, వారు బతికి ఉన్నంత వరకే కాదు, ఇక ముందు ముందు కూడా, చరిత్ర ఉన్నంత వరకూ వారి త్యాగ దీక్షను జాతి గుండెలలో భద్రంగా దాచుకుంటుంది. వారి అనుభూతిని మనసులలో ఉంచుకుంటుంది అని వారి పట్ల మా పార్టీకి గల గౌరవ భావాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నాను. ఆఖరు దశలో వారు ఢిల్లీలో హాస్పటల్‌లో ఉన్నప్పుడు ప్రత్యేకంగా నేనే వారిని చూడాలని అంకితమైన భావంతో వెళ్లడం, వారిని తుది చూపుగా చూడడం జరిగింది. "దేవానాం మనుష్యరూపేణా" అని మనుషులలో దైవత్వంతో సమానమైన విధానాన్ని ఆచరించేవారము. కనుక అటువంటి మహా పురుషుడిని చూడడం, అదే భావంతో వారి వారిపట్ల గల గౌరవ

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతిపట్ల సంతాపము.

భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది. నిజంగా మననం చేసుకుంటున్నాను. వారి జీవితాన్ని గమనిస్తే, పూర్తిగా దేశానికి సమర్పించుకొని ఏ విధంగా అంకితమైన మహాపురుషుడుగా నిలిచారో ఇప్పుడే జంగారెడ్డిగారు చెప్పారు. వారికి ఎలాంటి ... ఇస్లాముని చెప్పినప్పుడు పదవి కోసం కాదు, దేశం కోసం ... వస్తాలని, ఏ మాత్రం భేదభావం లేకుండా కలిసికట్టుగా అందరూ ఉండాలని, అందుకే పోరాడతానని, ఒకరిపై ఒకరు ... లేదని చెప్పి, గాంధీజీ తరువాత జాడలలో, ఏ విధంగా గాంధీజీ ఆశయాల సత్యాగ్రహాన్ని ఉంచి దేశానికి, పేదవారికి అంకితమైనారో, అటువంటి నాయకుడు పుట్టి వచ్చిన వాడినని, పదవి కోసం వచ్చిన వాడిని కానని, ... ఉండడమే గౌరవమని, ... ఉద్దేశమని ఎంతో అనర్గళమైన వారి వ్యక్త విశ్వాసాన్ని ద్వారా వక్కాణిస్తూ, భారత జీవనంతో కలిసి పోయిన మహోన్నతమైన వ్యక్తిగా వారు ఆ నాడు సంబోధించిన విధానాన్ని జాతి ఎప్పుడూ ... అని ... నాకున్న పరిపూర్ణమైన ఆశావాదాన్ని, ... అంకిత భావాన్ని ... గా వ్యక్తం చేస్తున్నాను. అందరిని ఏ ... వచ్చినప్పటికీ ఎన్నడూ
9.50 మరచిపోలేని అత్యంత ఆదర్శప్రాయుడు. ... చరిత్రలో
ఉదయం భీష్మాచార్యుని విధంగా ... ఆ విధంగానే ... ఏ ... మైన భేదభావన లేకుండా మన దేశానికి పాటుబడిన ... గా విలసిల్లిన ధన్యజీవుడు. ... వచ్చినప్పుడు దానిని అంగీకరించని మహనీయుడు వారు. దేశ విభజనకు వ్యతిరేకులు, దేశ స్వాతంత్ర్య కోసం పాటుపడ్డారు. ఈ దేశం సమగ్రంగా ఉండాలని, హిందూ, ముస్లిమ్స్ భాయీ, భాయిగా జీవించాలని ... దేశ విభజన ఎందుకు వస్తున్నది? ఈ విధంగా మానవత్వాన్ని అస్సలు ... కూడదు అనే మహోజ్వలమైన భావాన్ని అందించారు. అటువంటి మహనీయుని పొందడం మన దేశానికే ... రాజకీయాలకు మకుటాయమానమైన గౌరవమైన వారి ... లో, నిజమైన రాజకీయ విధానానికి, ... అట్టడుగున వున్నా ... జీవన విధానాన్ని ... పెంపొందించడానికి అంకితమైన ... నిలబడినా మో ... ఆదర్శముగా పెట్టుకోవాలని కోరుతున్నాము. వారి మరణము మనకు తీరని నష్టం. వారి మానసిక శక్తి ... శారీరకముగా కాకుండా అధికార దర్పము లేకుండా పదవి లాలసత లేకుండా మానవమూర్తిగా, ఉజ్వల మూర్తిగా, ... ఆడంబరతతో మెలిగారు ... ఆదరిస్తూ అక్కట్టుకున్నారు. అని వారి పట్ల నాకున్న గౌరవభావాన్ని వ్యక్తము చేస్తున్నాను. అటువంటి వారు పోవడం మనకు తీరని లోటుగా భావిస్తూ వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, అటువంటి మహనీయుని ... తెలుగు దేశం పార్టీ, ప్రభుత్వం తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

## ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతికి సంతాపము

శ్రీ ఎన్. రాఘవరెడ్డి.— ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ప్రపంచములోనే ఒక ఆదర్శ పురుషుడు. దేశ స్వాతంత్ర్య పోరాటములో పాల్గొంటూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడుగా తన పాత్ర తాను నిర్వహించి, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాకిస్తానులో సరిహద్దు గాంధీగా పఠానుల హక్కుల కోసము పోరాడుతూ వచ్చారు. దేశ స్వాతంత్ర్యమునకు పూర్వము, తరువాత ఎన్నోసార్లు జైళ్ళలో పెట్టి ఆయన భావాలను అణచడానికి ప్రయత్నం చేసినా ఏ మాత్రం చలించకుండా ఏ పదవిని ఆశించకుండా, అన్ని కష్టాలను తట్టుకొని వారి జీవిత లక్ష్యాలను సాధించడానికి దృఢ దీక్షతో నిలబడ్డారు. ఒకసారి ఇందిరా గాంధీగారు వీరిని ఇండియాకు తీసుకువచ్చి వారి నుంచి కొన్ని ప్రకటనలు పొందాలని ప్రయత్నం చేస్తే ఇక్కడున్న ప్రజాస్వామ్యం, అక్కడున్న సమస్యలకు బాధపడుతూ ప్రకటనలు ఇచ్చారు. [illegible]. దృఢదీక్షగల మనిషిగా. ప్రజల హక్కుల రక్షణ కోసం ఏ త్యాగానికైనా నిలబడి, తాను నమ్మిన సూత్రాలకు కట్టుబడిన వారు. అధికారం కోసం మార్పులు లేకుండా జీవిత ఆదర్శాలకు కట్టుబడి ప్రజల హక్కుల కోసం పని చేయడమే వారికి అర్పించే నివాళి అని భావిస్తూ, ఆయనకు మా పార్టీ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి మరణానికి మా పార్టీ తరపున సంతాపాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు.— కీ. శే. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈనాడు మన మధ్య, మానవజాతి మధ్య లేకపోవడం యావత్ ప్రపంచానికి తీరని లోటుగా భావించవలసి వస్తుంది. ప్రపంచములో జన్మించిన చాలా కొద్ది మంది మహనీయులలో ఆయన ఒకరని, నేను ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. స్వాతంత్ర్య సమరము, దేశభక్తి, మానవతా దృష్టి, మతము అన్నింటిని మేళవించి, నిత్య జీవితాచరణలో సామాన్యుడిగా, నిరాడంబర జీవిగా, ఆదర్శవంతునిగా నిలిచి భారత, పాకిస్తాన్ దేశాలలోనే కాకుండా యావత్ ప్రపంచములోనే దేదీప్యమానముగా వెలుగొంది, మానవ చరిత్రలో అగ్రస్థానాన్ని సంపాదించిన మహనీయుడు లేకపోవడం ఈనాడు మనకు పెద్దలోటు. కారణాలు ఏమైనప్పటికీ చాలా దేశాలలో ముఖ్యముగా భారతదేశ రాజకీయాలలో దేశభక్తి నిస్వార్థసేవ, నిరాడంబర జీవితమనే పవిత్రమైన విలువలు రోజురోజుకు దిగజారుతున్న సందర్భములో ఈ విలువలను ఎట్లా కాపాడుకోవాలి, ఈ దేశము ఏమయిపోతుందని ఆందోళన చెందుతున్న సమయంలో ఆ మహనీయుడు లేకపోవడం నిజంగా చాలా బాధాకరమైన విషయం. అటువంటి మహాత్ముని మరణం ప్రపంచానికే పెద్ద తీరని లోటు అని వేరుగా చెప్పనక్కరలేదు. వారి మరణానికి భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాను. వారి జీవిత ఆదర్శములను మనము ఎప్పటికప్పుడు అర్థము చేసుకొంటూ, వారి అడుగుజాడలలో నడుస్తూ, దేశ సాంఘిక, రాజకీయ చరిత్రలో మరొక అడుగు ముందుకు వేద్దామని తెలియచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతిపట్ల సంతాపము.

10-00 a.m. శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :- ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సరిహద్దు గాంధీగా పిలువబడిన శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారి జీవితంలో పోరాటమే ఊపిరిగా తీసుకున్నారు. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు, స్వాతంత్ర్యం కొరకు జీవితాంతం వరకూ పోరాడారు. ఖాన్ గఫర్ ఖాన్ గారు ఎక్కడవున్నా భారతదేశ శ్రేయస్సు గురించి మాట్లాడడం, సలహాలు ఇవ్వడం చేస్తూ వుండటం వల్ల వారు మన దేశీయస్తుడు అనుకునేట్లుగా వారి ప్రవర్తన వుండేది. వారి మరణం పట్ల మా పార్టీ బి.జె.పి. తరపున సానుభూతిని తెలియచేస్తున్నాను.

ఉదయం.

శ్రీ సి. నర్సారెడ్డి :— అధ్యక్షా, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈనాడు లేకపోవడం చాలా విచారకరమైన విషయం. భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో మహాత్మాగాంధి గారితో పాటు జవహర్ లాల్ నెహ్రూ, పటేల్ వంటి పెద్దలతో పాటు పనిచేసిన వారిలో ఒకరు వారు జాతీయ భావం కలిగి భారతదేశం పట్ల ప్రత్యేక అభిమానం కలిగి, ఆదర్శ ప్రాయునిగా బ్రతికిన వ్యక్తి. అటువంటి మహనీయ వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం విచారకరం. రోజు రోజుకూ మానవత్వం కోల్పోతున్న ఈ రోజుల్లో వారి భావాలనూ తెలుసుకోటానికి అవకాశం లేకుండా వారు మన నుండి వెళ్ళిపోవడం బాధాకరం. వారి మరణానికి మా పార్టీ తరపున సానుభూతిని తెలియచేస్తున్నాను.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب - خان عبدالغفار خان کی موت پر ہم لوگ سوگ منا رہے ہیں۔ خان عبدالغفار خان نہ صرف ہندوستان بلکہ سارے عالم کیلئے ایک صدمہ ہے۔ ہندوستان کے ہر شہری کو چاہیئے کہ خان عبدالغفار خان کے بتائے ہوئے نقش قدم پر چلیں - خان عبدالغفار خان ایک سچے مجاہدین ازادی کی حیثیت سے اپنی زندگی وقف کئے تھے انھوں نے جنگ آزادی کے لئے مہاتما گاندھی کے کندھے سے کندھا ملا کر انگریزوں سے مقابلہ کیا تھا - اسلئے انہیں سرحدی گاندھی کے نام سے یاد کیا جاتا ہے۔ انسانوں کی خدمت کرنا انکا مقصد تھا - انسانوں کی خدمت کرنا انکا نصب العین تھا - وہ عوام کی خدمت گار کی حیثیت سے دنیا میں آئے تھے - ابھی ابھی محترم شری ایم باگا ریڈی صاحب نے کہا تھا کہ انھیں کانگریس پارٹی کا صدر بننے کیلئے کہا گیا تھا لیکن انھوں نے صدارت کو قبول نہیں کیا - جب ۱۹۶۷ع میں خان عبدالغفار خان ہندوستان آئے تھے اس وقت شہر حیدرآباد بھی آئے تھے مکہ مسجد میں نماز کیلئے تشریف لائے تھے - اسوقت انھوں نے ہندوستان کو دیکھکر یہاں کی قیادت پر ناراضگی کا اظہار کیا اور یہاں کی قیادت کے خلاف مذمت بھی کی تھی - کیونکہ

### ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మృతిపట్ల సంతాపము.

ھندوستان کی ترقی اور اسکی اکھنڈتا کو پیچھے ڈال دیا جا رہا ہے۔ آج ہم جبکہ انھیں خراج عقیدت پیش کر رہے ہیں تو ہمیں چاہئے کہ انکا جو نصب العین تھا اسکو پیش نظر رکھنا چاہئے اور اس پر عمل کرنا چاہئے ۔ میں اور میری پارٹی مجلس اتحادالمسلمین کی جانب سے ان کے سوگوار خاندان کے تعلق سے اللہ تعالی سے دعا کرتے ہیں کہ انھیں صبر جمیل عطا فرما اور ہمیں انکے نصب العین پر چلنے کی توفیق دے۔

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట్) — అధ్యక్షా, బహు అరుదు అయిన అగ్రగణ్యులలో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఒకరు. నీతి నియమాల విషయంలో త్యాగ నిరతి విషయంలో, దేశభక్తి విషయంలో ఆయన చరిత్ర అనుపమైనది. భారత స్వాతంత్ర్య సమరంలో వారు చేసిన త్యాగం మరువరానిదే కాకుండా ఇప్పటి యువతరానికి ఆదర్శప్రాయమైనది కూడా. సోషలిస్ట్ వ్యవస్థ పట్ల అమితమైన విశ్వాసం గల వ్యక్తి ఆయన ప్రపంచ శాంతికి అవిరళ కృషి సల్పిన మహనీయుడు ఆయన. ఆయన మృతి మన దేశానికి ఎంతో లోటు. వారి మృతికి మా పార్టీ తరఫున సంతాపం తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : - భారత స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యులు, బహు త్యాగధనులు, నిర్మల హృదయులు, సత్యమే ధర్మంగా నెంచిన అహింసా వాదులగు అబ్దుల్ గఫర్ ఖాన్ మహాత్మాగాంధీజీకి అతి సన్నిహిత అనుచరుడు, మిత్రుడు గాంధీజీ వలె ఆయన కూడా బహు శాంత స్వభావులు, అహింసా మూర్తి కనుకనే ప్రజలు ఆయనను సరిహద్దు గాంధి అనే ప్రేమతో పిలుచుకునే వారు. అబ్దుల్ గఫర్ ఖాన్ గారు 1890 సంవత్సరంలో ఉస్మాన్ జాయి గ్రామంలో అష్టానగర్ యందలి బెహిరంఖాన్ గృహంలో జన్మించారు. వీరి సోదరులు శ్రీ ఖాన్ సాహెబ్ ఆనాటి వాయువ్య సరిహద్దు రాష్ట్ర ప్రధానిగా వుండేవారు. వీరు నిజాయితీ గల పఠాన్ నాయకులు, సహాయ నిరాకరణ ఉద్యమంలో ఎంతో కృషి చేశారు. వీరి ప్రభావం చిరుతకాలం లోనే అబ్దుల్ గఫర్ ఖాన్‌పై పడింది. ఆయన విదేశీ పాలకుల కరకు కబంద హస్తాల నుండి భారతమాత స్వేచ్ఛను కల్గించేందుకై నిర్విరామంగా 1947 వరకూ నిస్వార్థంగా కృషి చేయడమే కాకుండా గాంధి మహాత్ముని అహింసా సిద్ధాంతాలకు ప్రభావితుడై పలుమార్లు చెరసాల శిక్షలను ఆనందంగా అనుభవించారు. పఠాను తెగ వారిలో అహింసా సిద్ధాంతాన్ని ప్రచారం చేసి వారి పరిస్థితిని మెరుగు పరచుటకై 1929 వ సంవత్సరంలో రెడ్ షర్ట్స్, అంటే దేవుని దూతలు అనే ఉద్యమానికి రూప కారకులయ్యారు. ఆయన అభిమతానికి విరుద్ధంగా భారత దేశం రెండుగా విభజన జరగడం, పాకిస్తాను ఏర్పడడం వల్ల ఆయన ఫక్తునిస్తాన్ ఏర్పాటు చేయాలని కోరారు. తత్ఫలితంగా పాకిస్తాను ప్రభుత్వం ఆయనకు ఏడు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. ఆ తరువాత ఆయన కొన్ని సంవత్సరాలు అఫ్ఘనిస్థాన్‌లో వున్నారు. తరువాత

తమిళనాడు రాష్ట్రపు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ యం.జి. రామచంద్రన్ మృతిపట్ల సంతాపము.

స్వదేశానికి తిరిగి వచ్చారు. 1969 వ సంవత్సరంలో గాంధీ శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు మన దేశానికి వచ్చి దేశమంతా పర్యటించారు. గాంధీజీ ప్రబోధించిన అహింసా సిద్ధాంతాలు సర్వదా ఆచరణయోగ్యమని విశ్వసించి దానిని ప్రబోధించారు. భారతదేశంలో వున్న హిందూ ముస్లింల మధ్య నిజమైన సమైక్యతను సాధించటానికి గాంధీ ప్రబోధించిన అహింసా మార్గ సిద్ధాంతాలే నిజమైన ఉపకరణాలని ఆయన చెప్పారు. భారత ప్రభుత్వం అత్యున్నతమైన భారత రత్న బిరుదును ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు ప్రదానించింది. అది నిజంగా గర్వకారణం. ఆయన గాంధీ మార్గంలో అడుగుజాడలలో ముందు నడచిన మన దేశ సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి. ఆయన మరణం పట్ల గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తూ సభ్యులు రెండు నిముషాలు మౌనంగా నిలబడాలని కోరుతున్నాను.

"సభ రెండు నిముషాలు మౌనం పాటించింది."

సభ్యులు మౌనంగా రెండు నిముషాలు నిలబడ్డారు.

2. తమిళనాడు రాష్ట్రపు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ మృతి పట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్: "తమిళనాడు రాష్ట్రపు మాజీ ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ మృతి పట్ల యీ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

10-10 a.m. ఉదయం. శ్రీ ఎన్. టి. రామారావు.— అధ్యక్షా, ఇది ఒక విచిత్రమైనటువంటి అనుభూతి. వారు ఒక విచిత్రమైనటువంటి వ్యక్తి. మా యిద్దరి మధ్యన పెరిగినటువంటి యీ ఆత్మీయత, సౌభ్రాతృత్వం జీవిత విధి విధానాలలో ముడిపడి రవళించిన పద్ధతి, ముప్పిరికొన్న సౌభ్రాతృత్వం వారి విషయంలో మాట్లాడవలసి వచ్చినప్పుడు ఒక్కసారి నన్ను గద్గదికం చేస్తున్నవని సవినయముగా మనవి చేస్తున్నాను. 1947 వ సంవత్సరములో నేను సినిమా జీవితం ప్రారంభించినప్పటి నుండి ఎందుకో, ఎవరూ చెప్పలేనటువంటి ఆ మమత, అనురాగం, సోదర భావం మా యిద్దరి మధ్య ఏర్పడిందని మనవి చేస్తున్నాను. అది ఒక విధమైనటువంటి అనురాగం తప్ప తిరిగి ప్రతిఫలం కోరనటువంటి విధానం. కేవలం అది నాకేనా అంటే ఆయన మళయాళ కులములో జన్మించినటువంటి వ్యక్తిగా తమిళులందరికి ఆరాధ్యుడు కాగలిగినాడంటే ఏ విధమైనటువంటి విశిష్టమైన త్యాగబుద్ధి, దీక్ష, నిర్మలత్వం, నిశ్చలత వారిలో వున్నవని చెప్పడానికి యిది తార్కాణం అని మనవి చేస్తున్నాను. ఆయనను నాస్తికుడుగా కొంత మంది వూహించుకుంటారు గాని నేను ఆత్మీయుడుగా చూచినంతవరకు, తెలుసుకొన్నంత వరకు ఆయనకు ఆచార వ్యవహారాలు, సాంప్రదాయ సిద్ధాంతాల మీద నమ్మకాలు ఎక్కువగా వున్నా

తమిళనాడు రాష్ట్ర ఇప్పటి ముఖ్యమంత్రి
శ్రీ యం. జి. రామచంద్రన్ మృతిపట్ల
సంతాపము.

యనేది నేను గ్రహించినటువంటి ... తల్లిగారి పేరు ఎప్పుడూ స్మరించడం ఏదిగాని, తెలుగుగాని ... పే సత్యభామగారు. వారు ఎప్పుడూ, మేకప్ వేసుకున్నా గాని దేనికైనా కానీ వారి తల్లిగారి ఫోటో ముందు పెట్టుకొని నమస్కరించి ఆ తల్లిపట్ల వారికున్నటువంటి మాతృభావాన్ని నన్ను కన్న నా తల్లి అని ఎంతో ఉద్వేగంగా చెప్పుకున్న భావము నేను ప్రత్యక్షంగా చూచిన పద్ధతి ఇదే విధంగా వారు, నేను కూడ అనుభవించిన అనుభూతి. మళయికళ్ళన్ అంటే తెలుగు అగ్గిరాముడు, ఎంగవీట్టు పిళ్ళయి, రాముడు–భీముడు, మర్మవీరన్, మంత్రికుమారి, వంటి అన్నింటిలో ఆయన తమిళములో నటించడం నేను తెలుగులో నటించడం సంభవించింది. అటూ సంభవించినప్పుడు వారికి ఏ విధమైనటువంటి ఈర్ష్యా, ద్వేషమో, మమకారమో ఉందో నేను గ్రహించగలిగాను. మేము యిద్దరము ఒకేసారి షూటింగులో వున్నామంటే, తమ్ముడు నేను యిద్దరము కలిసి యివాళ భోజనం చేస్తామని చెప్పేవారు, నేను ఒక గంట ఆలస్యంగా వెళ్ళినా, అరగంట ముందు వెళ్ళినా, తాను కూడ ఆ సమయం ప్రకారము వచ్చి నాతో కూడ తమ్ముడు అని ఒక ఆత్మీయతతో అన్న చేతితో తమ్మునికి తినిపించినట్లుగా– నేను ఏ తిండి టానో కూడ ఆయనకు తెలుసు– నేను ఏ విధమైనటువంటి పదార్థాలు తీసుకుంటానో తెలుసును–తన చేతితో కూడ తినిపించిన ఆత్మీయుడైన అన్నను కోల్పోయాననే భావం. కృతజ్ఞతా భావం, గాద్గదికం నాలో వస్తున్నది, వారిపట్ల నాకున్న ప్రేమ భావాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఆయన ఆదర్శవంతమైనటువంటి వ్యక్తి, కళాకారుడు కళ యొక్క పరమార్థం సామాజికపరమైన సంక్షేమం కొరకు అన్నట్లుగా ఆయన ఎప్పటికప్పుడు పేదవారిపట్ల చూపించిన మమకారం వల్ల తెలుస్తుంది ఎక్కడైనా లైట్ బాయ్, తన డ్రైవరు లేకపోతే తన నౌకరు పెండ్లి జరిగితే లేకపోతే ఏదైనా ఉత్సవం జరిగితే, గృహ ప్రవేశం జరిగితే–ఎవరికి తెలియదు ఆయన ఎక్కడికి వెళ్లేది కూడ కారులో కూర్చుని సరుక్కున అక్కడికి వెళ్ళేవాడు ఎవరైనా ఆత్మీయులు రాకపోవచ్చు ఆ సందర్భములో తల్లిదండ్రులు కూడ రాకపోవచ్చు. కాని యం.జి.ఆర్.ను మాత్రము ఏ పేదవాడు పోగొట్టుకునేవాడు గాదు. ముందుగా ఆయన వెళ్ళడం, ఆశీర్వదించడం, ప్రత్యేక ప్రేమభావం వ్యక్తము చేయడం ఆయనలో వున్న ప్రత్యేకత అని మనవి చేసున్నాను. అదే విధంగా ఆయన త్యాగమూర్తి. నాకు తెలుసు మళయికళ్ళన్ యాక్టు చేసేనాటికి చాలా మందికి తెలియదు. యం.జి.ఆర్. పేరు వచ్చినప్పుడు నాకున్న ఆత్మీయతను చెప్పుకోవాలి. సుమారు 25,30 సంవత్సరాల వారి జీవితం దశలోకి రాకముందు, ... లోకి ఆ పార్టీ రాకముందు–పూర్తిగా తన సర్వస్వాన్ని ధారపోసిన ... భావుడు. ఎందుకంటే, అగ్గిరాముడు చిత్రములో నేను యాక్టు చేస్తున్నాను, తమిళములో మళయికళ్ళన్ చిత్రములో వారు యాక్టు చేస్తున్నారు. వగిలంతా స్టూడియోలో కృషి చేసి ... మాట వ్యాక్ తీసుకొని

తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ మృతిపట్ల సంతాపము.

ఎన్ని వత్తిడులు వచ్చినా [illegible] సార్థకంగా [illegible] పాలనా విధానాలు [illegible] విశేషాలు [illegible] నియమిత [illegible] ఏమిటి అనేది ప్రతిఒక్కరికి మారిపోని వ్యక్తి [illegible] అందరకు తెలుసు. అన్నాదురై గారు రచయితగా వున్నారు, [illegible] వున్నారు. కాని అనాడు ప్రజలలో స్పందించిన మహానుభావుడు యం.జి.ఆర్. ఒక నటుడుగా, ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా ప్రతి ఆడపడుచు ఆయనను తన కొడుకుగానో, సోదరుడిగానో భావించి [illegible] తిలకం దిద్ది ఆప్యాయతను ఒలకబోసిన కళాకారుడు యం.జి.ఆర్. ధర్మాన్ని ఈవిధమైనటువంటి నిస్వార్థపూరితమైనటువంటి విధానాలకు ఎక్కడ ప్రమాదం వచ్చినా అలనాటి వ్యవస్థను కూలగొట్టగలిగారు. అటువంటి ఉద్వేగపూరితమైనటువంటి విధానాలతో తన సర్వస్వాన్ని ధారపోశారు. ఆయన మొదటి భార్య చచ్చిపోయినాగాని [illegible] ఇప్పుడున్న జానకి రామచంద్రన్ గారు రెండవ భార్య. మొదటి భార్య పోయినప్పుడు కళ్ల నీళ్ళు పెట్టకుండా, నేను ప్రజా సేవ చేయాలి, ప్రజా సేవయే నాకు పరమార్థం అనే విధానానికి అంకితం అయినటువంటి మనిషి [illegible]. ఆయనకు బిడ్డలు లేరు. ప్రజలే నా బిడ్డలు అని చెప్పుకోగలిగిన మహానుభావుడు ఆదర్శమూర్తి ఆయన. నేను ఒకసారి ఒక చోటుకు వెళ్ళినప్పుడు [illegible] నన్ను ఎక్కించుకొని తీసుకు వెళ్ళాడు. నేను రాజకీయములలోకి [illegible]— వస్తున్నట్లుగా నేను ఆయనకు చెప్ప లేదు మీరు రాజకీయములో సాధించింది ఏమిటి అని అడిగాను. అప్పుడు ఆయన చెప్పారు. ఈనాడున్న కుల మత వ్యవస్థ పోవాలి మానవ సేవయే మాధవ సేవ అని పరమార్థంగా భావించి రాజకీయములో వుండాలి తప్ప ఈనాడు దగాకోరు విధానము వుండకూడదు, అందుకే తమ్ముడు, నాకు గురువు, తండ్రి దైవము అన్నాదురై గారు అని చెప్పారు. మేము కూడ సేవ చేయవచ్చునా అని అడిగినప్పుడు నీ ఆదర్శం ఏమిటి, ఆశ్చర్యంగా వుంది, నీవు ఎప్పుడు రాజకీయం అంటే మొగ్గు చూపేవాడివి కాదు, దూరముగా వుండేవాడివి, ఈనాడు ఎందుకు రాజకీయం అనే [illegible] అని అడిగారు. నీ ఆదర్శం ఏమిటి అన్నప్పుడు, కందుకూరి వీరేశలింగం పంతులు గారి ఆవేశం వారి విప్లవాత్మకమైనటువంటి విధానం గురజాడ అప్పారావుగారి సామాజిక సమానత్వ విధానం అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విజ్ఞాన విధానం, మానవతా వాదం నా ఆదర్శం అని చెప్పినప్పుడు, ఇంత ఆదర్శవంతమైన విధానాలు నీ గుండెల్లో గట్టిగా వుంటే నిన్ను కాదన్న వాడు ఎవడు లేడని చెప్పగలిగారు. ఆ విధమైనటువంటి ఉత్సాహం, ఉద్వేగం కలిగినటువంటి వ్యక్తి. అదే విధంగా కళ కళ కోసం కాదు, మానవ సమాజం కొరకు—మేము రాయలసీమ క్షామనివారణనిధి కొరకు కళాకారులుగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించాము. అదే విధంగా నేషనల్ డిఫెన్స్ ఫండు కొరకు ప్రారంభించాము దివిసీమలో ఆనాడు వచ్చిన తుఫాను సహాయ కార్యక్రమాలకు [illegible] ద్వారా సేవచేయడానికి [illegible]

తమిళనాడు రాష్ట్రపు మాజీ ముఖ్యమంత్రి
శ్రీ ఎం. జి. రామచంద్రన్ మృతిపట్ల
సంతాపము.

మరి ఎవరు చెప్పారో ఏమో తెలియదు కాని ఆనాటి సంగతి నాకు
తెలుసు. నేను ఒక చార్టు చూడగా. సరిగా ఒంటి గంట 55 నిముషాలకు ముహూర్తం
అని చెప్పడం 200 మంది దాకా మా ఆఫీసులో జాయిన్ కావడం, అక్కడి
నుండి బండి బయలుదేరుతుంది అందరు ఎక్కవచ్చునని చెప్పడం, ఎవరి సీట్లలో
వారు కూర్చోండి అని చెప్పడం, అంతలోనే అక్కడి నుండియో రెండు మూడు
కార్లు రావడం, ఒక ఉద్వేగముతో కొంత మంది జనం కాఫీలు అందించడం,
పూలదండలు వేసి అందరిని మనిషి మనిషిని ఆశీర్వదించి, మీరందరు విజయం
సాధించి రావాలని ముందుగా తానే ఓటు వేసింది-తనకు తోచిన డబ్బు వేసినట్టు
వంటి ఉదారమైనటువంటి ఆవేశం కలిగినటువంటి కళాకారుడు ఆయన. ఈనాడు
నేను కళాకారుడిని అని గర్వంగా చెప్పుకో గలిగినానంటే, యీ స్ఫూర్తి ప్రోదరుడు
యం.జి.ఆర్. పరిచయభాగ్యం వల్ల, ఆత్మీయత వల్ల సంభవించిందని మనవి చేస్తు
న్నాను. ఆదర్శవంతమైన విధానానికి మనం దీపికలం కావాలి, నటుడిగా ఉండి సమయం 10-20
మనమే దర్శకత్వం వహించి నిర్మాతలంగా రూపొందించి సృష్టు కాని ఈ దేశ
నిర్మాణానికి మనం పూనుకోలేము, మన భావాలను వ్యక్తం చేయలేము అని
ఆయన చెప్పిన మాటకు అనుగుణంగా నేను కూడా ఆయన అడుగుజాడలలో వెళ్ళానని
అనాడు నిర్మాతను, దర్శకుడిని కూడా కాగలిగాను. వారు మళ్ళీ ముకన్నన్‌లో
అంటే గ్రామాముల చిత్రంలో నటిస్తున్నప్పుడు ఇందులో తమ్ముడు యాక్టు
చేసారా అని అడిగారు. అంతలో ఫలానా సీన్ ఏ సామని అంటే అది ఒకసారి
వేసి చూపించండి, అది చూసిన తరువాత నేను చేస్తాను అనే వాత్సల్యం, ప్రేమ
చూపించేవారు. ఇన్ని మధురానుభూతులు సంతరించుకున్నటువంటి ఒక
తమ్ముడుగా నా అన్నను పోగొట్టుకున్నానని హృదయపూర్వకంగా నా
పరితాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఆయన కన్నుమూసిన రోజున నా గౌరవ
భావాన్ని వ్యక్తం చేద్దామని వెంటనే అక్కడికి వెళ్ళడం జరిగింది. ఎంతో
కోలాహలం, దీనస్వరం ఆ మహానగరంలో అలుముకున్నది ప్రతిఒక్కరు తమ
ఆత్మీయుడు పోయినట్టుగా స్పందించారు. అది మరచిపోలేని విధానం, ఆయన
త్యాగ బుద్ధి ఎప్పుడూ నాతో ఉండాలని కోరుకునే వ్యక్తిని నేను. ఆయన
అందరిచేత అరాధించబడే మహనీయుడు. చివరకు భారత రత్న అనే బిరుదును
కూడా భారత ప్రభుత్వం ద్వారా అందుకున్నటువంటి మహనీయుడు, ఈ
సందర్భంలో శ్రీమతి జానకీ రామచంద్రన్ గారికి పరిపూర్ణమైన నా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని
హృదయపూర్వకంగా కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : —అధ్యక్షా, శ్రీ ఎమ్.జి. రామచంద్రన్‌గారి
గురించి మాట్లాడేటప్పుడు నాకు ఒక ఉర్దూ కవి చెప్పిన మాట గుర్తుకు వస్తున్నది.

ہزاروں سال نرگس اپنی بے نوری پہ روتی ہے
بڑی مشکل سے ہوتا ہے چمن میں دیدہ ور پیدا

తమిళనాడు రాష్ట్రపు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ మృతిపట్ల సంతాపము.

శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ గారు ఒక దశాబ్దం పాటు తమిళనాడు రాష్ట్రాన్ని మకుటం లేని మహారాజుగా పరిపాలించారు. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు చెప్పినట్టుగా శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ గారు అంతకు ముందు 30 సంవత్సరాలు సినిమారంగంలో కూడా మకుటం లేని మహారాజుగా ఉండి కోట్లాది రూపాయలు సంపాదించారు. వారిలో నిస్వార్థం, త్యాగం ఉండేవి. అవే వారిలో ఉన్నటువంటి గొప్పతనం. ఆయన కోట్లాది రూపాయలు సంపాదించి ఆత్మీయులకు అక్కరలేని పేద ప్రజలకు, రిక్షా కార్మికులకు ఖర్చు పెట్టేవారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు వరదలు ఏ ఆపద వచ్చినా ఆయన సొంత డబ్బు ఖర్చు పెట్టేవారు. నిజంగానే నిస్వార్థానికి, త్యాగానికి మారు పేరు అనిపించుకున్నారు. ఈనాడు అధికారంలో ఉన్న భారత ప్రభుత్వం ఆయనకు అతిశ్రేష్ఠమైన భారత రత్న అవార్డును ప్రకటించింది. ఆయనకు సంతానం లేదని ముఖ్యమంత్రి గారు ఇప్పుడే చెప్పారు. ఇప్పటి ఉన్నా, ఎవరు ఉన్నా తన ఆస్తినంతా పార్టీ పేర వీలునామా వ్రాసి ఇచ్చినటువంటి ఆయన మన దేశంలో డబ్బు ఉన్నటువంటి వారు, బాగా సంపాదించినటువంటివారు శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ గారి యొక్క నిస్వార్థ సేవను, త్యాగబుద్ధిని నేర్చుకోవలసిన అవసరం ఎంతో ఉందని మనవి చేస్తున్నాను. అటువంటి నిస్వార్థ ప్రజానాయకుడు, త్యాగబుద్ధిగల నాయకుడు ఈనాడు మన దేశంలో లేకపోవడం చాలా పెద్ద లోటు అని మనవి చేస్తున్నాను. వారి మరణం పట్ల మా కాంగ్రెస్ పార్టీ తరఫున సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ గారు 30 సంవత్సరాల పాటు సినిమా రంగంలో పనిచేసి తమిళ ప్రజల యొక్క హృదయాలను చూరగొన్నటువంటి వ్యక్తి. అదేవిధంగా తమిళనాడులో 10 సంవత్సరాలు పరిపాలన చేసి ప్రజల యొక్క మన్ననను పొందినటువంటి వ్యక్తి ఆయన. ఒక ప్రజానాయకుడిగా తన వృత్తిని చాటించిన విషయం అందరికీ తెలిసినదే. వారి మరణం పట్ల మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ వారికి అంజలి ఘటిస్తున్నాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు :— అధ్యక్షా, శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ గారు తమిళనాడులో ముఖ్యమంత్రిగా గణనీయమైన సేవచేసి తమిళ ప్రజల యొక్క ప్రేమాభిమానములను చూరగొన్నటువంటి వ్యక్తి. నిత్యజీవితంలో త్యాగం, ప్రజాసేవ ప్రధాన వృత్తిగా పెట్టుకొని రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా కీర్తిప్రతిష్ఠలు సంపాదించి ఆదర్శప్రాయమైన వ్యక్తి ఆయన. ఆయన మృతి రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా తీరని లోటని మనవిచేస్తున్నాను. వారి మరణం పట్ల మా భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున సంతాపం తెలియ చేస్తూ వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియచేస్తున్నాము.

తమిళనాడు రాష్ట్రపు ఆప్పట్లో ముఖ్యమంత్రి
శ్రీ ఎం. జి. రామచంద్రన్ మృతిపట్ల
సంతాపము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు: అధ్యక్షా, స్వర్గీయ శ్రీ ఎమ్. జి రామచంద్రన్‌గారి అదర్శవంతమైన జీవితంనుంచి కేవలం తమిళనాడు ప్రజలే కాకుండా భారత దేశ ప్రజలందరూ నేర్చుకోవలసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వారు మరణించిన తరువాత జరిగిన సంఘటనలు గురించి ప్రపంచంలోని అన్ని పత్రికలు విశేషంగా చాలా ప్రచారం చేసాయి. దానికి కారణం లేకపోలేదు. మా పార్టీ తరఫున దానిని వివరించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. యావత్ ప్రపంచంలో ఊహాజనిత సిద్ధాంతాలు ఎన్నో ఉన్నాయి. వాటిని ఆధారంగా చేసుకొని ఎన్నో దేశాలు స్వాతంత్ర్యం తెచ్చుకొని వారి జీవన విధానాలను మలచుకున్నాయి. మన భారతదేశంలో కూడా కేపిటలిజం, కమ్యూనిజం సిద్ధాంతాలను ఆధారంగా చేసుకొని ఇక్కడ జీవన విధానంలో, రాజకీయ జీవితంలో మార్పులు తెచ్చే ప్రయత్నాలు జరిగాయి. అయితే 'Empty stomach won't require vedanta or philosophy', అని చెప్పిన వివేకానందుని మాటలను ఎమ్. జి ఆర్ – ఆయన నాస్తికుడా, ఆస్తికుడా అని ఆలోచించవలసిన అవసరంలేదు. శ్రీ ఎమ్. జి ఆర్. గారు తిరుక్కురల్ అను మహాగ్రంథంవల్ల స్ఫూర్తి పొందినటువంటివారు. ఆ తిరుక్కురల్‌ను ఆధారంగా చేసుకొని పేదలయొక్క జీవిత విధానాన్ని ఏ విధంగా మార్చాలో ఆచరణలో చేసి చూపించారు. పేద ప్రజలకు ఒక దైవంగా నిలిచిన ఎమ్.జి.ఆర్ చిరస్మరణీయుడుగా ఈనాడు భారతదేశంలో నిలిచిపోతాడు. ఆ మహావ్యక్తికి మా భారతీయ జనతా పార్టీ తరఫున వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి -- అధ్యక్షా, ఎమ్.జి. రామచంద్రన్ గారు, తమిళనాడు ముఖ్యమంత్రి, మరణించడం చాలా విచారకరమైన విషయం. వారు సినిమా రంగంలో పనిచేసి, ప్రజల అభిమానాలు పొంది దానిని ఆధారం చేసుకొని రాజకీయాలలో ప్రవేశించి, అధికారం చేపట్టి, ముఖ్యమంత్రి పదవి కూడా నిర్వహించారు. అయితే ఈ సందర్భంలో ఒక మాట చెప్పక తప్పదు. వారు పేదలపట్ల ఎంతో అభిమానం కలిగివుండి, ప్రేమ కలిగియుండి, ప్రజాక్షేమమే లక్ష్యంగా పెట్టుకొని దేశసేవలో నిమగ్నమైయుండి, రాజకీయాలలో కూడా రాణించిన వ్యక్తి. అలాంటి వ్యక్తి ఈరోజు చనిపోవడం వల్ల ఒక్క తమిళనాడుకే కాకుండా మొత్తం భారతదేశానికే నష్టం కలిగింది. వారిపట్ల నా యొక్క, మా పార్టీయొక్క సంపూర్ణమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఉదయం 10-30

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب ایم جی راماچندرن صا
کی موت کا غم نہ صرف ٹاملناڈو بلکہ سارے ہندوستان کیلئے بھی ہے۔ اس لئے کہ
ایم جی راماچندرن صاحب کی زندگی ایک بہت ھی بڑے نیشنلسٹ کی حیثیت سے
ہمارے سامنے آئے تھے - انھوں نے ہندوستان میں پہلی مرتبہ فلم کی زندگی سے

తమిళనాడు రాష్ట్రపు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ మృతిపట్ల సంతాపము.

ہٹ اور پولیٹیشن کی حیثیت سے سیاسی قدم جو رکھا میں سمجھتا ہوں کہ ہندوستان دوسرے پولیٹیشن نہیں۔ ابھی ہمارے چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب نے کہا کہ وہ بڑے بھائی کی حیثیت سے ۱۹۴۷ء سے جانتے تھے۔ ٹاملناڈو میں ایم جی رامچندرن برسراقتدار آنے سے پہلے ہندی کے خلاف ایجیٹیشن چل رہا تھا لیکن جب ایم جی رامچندرن صاحب ٹاملناڈو کے چیف منسٹر ہوئے تو انہوں نے ہندی کے خلاف جو مہم چل رہی تھی اس مہم کو ختم کردیا تھا اور ایک انٹیگریشن کا تصور دیا تھا۔ مسٹر ایم جی رامچندرن ایک فلمی ہیرو کی حیثیت سے سارے ہندوستان میں مشہور ہوئے اور وہ ایک اچھے انسانوں کے خدمتگار بھی تھے۔ میں اور میری پارٹی مجلس اتحادالمسلمین کی جانب سے انکے سوگوار خاندان کے غم میں ہم بھی برابر کے شریک ہیں۔

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, స్వర్గీయ ఎమ్. జి. రామచంద్రన్ గారి రాజకీయాలతో మేము తీవ్రంగా విభేదించినప్పటికీ, ఒక వాస్తవం గుర్తించక తప్పదు, అశేష తమిళనాడు ప్రజల అభిమానం చూరగొన్న వ్యక్తి. వారు ఉండగాను, చని పోయాక కూడా ఒక వేలుపుగా అంత ప్రజా విశ్వాసాన్ని చూరగొనడానికి ఆయన చేసిన నిస్వార్థ సేవే కారణం. వారి మరణం మన దేశానికి చాలా నష్టం. వారి మరణానికి మా పార్టీ తరఫున సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (కొవ్వూరు): అధ్యక్షా, తమిళనాడుకే కాకుండా భారతదేశానికే ఎమ్. జి. రామచంద్రన్ గారి మరణం తీరని నష్టం. వారు పేద కుటుంబములో జన్మించి, నానా కష్టాలు అనుభవించి, పేదల కష్టాలు క్షుణ్ణంగా అర్థం చేసుకొని, ఒక నటుడుగా రాణించి, నటులకు హీరో వర్‌షిప్ అనేది ప్రజలలో వచ్చేందుకు ఒక ప్రెసిడెంట్ క్రియేట్ చేసిన వ్యక్తి. ఆయన తాను సంపాదించిన దాంట్లో 50 శాతానికి పైన పేద ప్రజలకు ఖర్చు పెట్టారు. ఎక్కడ వరదలు వచ్చినా ఎమ్. జి. రామచంద్రన్ గారి వ్యాన్ బట్టలతో, అన్నం పొట్లాలతో అక్కడ ఉండేది. అది మామూలు విషయం కాదు. చిన్నతనం నుంచి తాను చేసిన త్యాగాల వల్ల పేద ప్రజలలో ఆయన చెరగని ముద్ర వేశారు. 1984 ఆఖరులో ఆయన బ్రతుకుతాడని ఎవరూ అనుకోలేదు. జబ్బుతో అమెరికాలో ఆస్పత్రిలో ఉన్నాడు. ఇక్కడ తమిళనాడులో శాసనసభకు ఎన్నికలు జరిగాయి. వారు ఇక్కడ లేకున్నా ఇన్ ఆబ్సెన్షియాలో అత్యధిక మెజారిటీతో గెలిచారంటే, వారు ప్రజల మనిషని మనవి చేస్తున్నాను. ఆయనతో నాకు తొలి పరిచయం 1988 ఏప్రిల్‌లో జరిగింది— నేను రామారావు గారి ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు 1988 ఏప్రిల్‌లో ఎమ్. జి. రామచంద్రన్ గారు తన వెంట వారి పవర్ మినిష్టర్ శ్రీ ఎన్. రామచంద్రన్ గారిని తీసుకువచ్చారు. అప్పుడు ముఖ్యమంత్రి రామారావుగారు నేను ఒక విషయం మనవి చేశాము. కడప, కర్నూలు జిల్లాలలో వ్యవసాయాన్ని

నీటిపారుదల కల్పించకుండా మద్రాసుకు నీరు ఇస్తే, ఆ ప్రజలు కాల్వలను పగల కొడ్తారు, కృష్ణ నీరు 28 టి. ఎమ్. సి. వ్యవసాయానికి ఇవ్వాలని షరతు పెట్టినప్పుడు, ఎన్. టి. రామచంద్రన్‌గారిని పిలిచారు ఎమ్. జి. రామచంద్రన్‌గారు. ఆయన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్. ఆఫ్ టేక్ పాయింట్ ఎక్కడ అంగీకారం కుదురుతుందో అక్కడ పెట్టుకోవచ్చు అని చెప్పారు. చిన్న ముక్కుపల్లి నుంచి 275000 ఎకరాలకు నీరు ఇవ్వవచ్చునని వారు సలహా ఇచ్చినప్పుడు ఇద్దరు ముఖ్యమంత్రులు ఎంతో సంతోషంతో ఎగ్రిమెంట్ సంతకం చేయడం జరిగింది. చరిత్రాత్మకమైన ఆ అగ్రిమెంటుకు వారు ఎంతో దోహదం కల్పించారు. ఇరిగేషన్ మంత్రిగా నేనే ప్రపోస్ చేసి చెరివొక చోట పునాది రాయి వేయించడం జరిగింది. మన ముఖ్యమంత్రి ఒక చోట, తమిళనాడు ముఖ్యమంత్రి ఒకచోట పునాది వేశారు. తెలుగు గంగ కొన్ని వేల సంవత్సరాలు ఉంటుంది. ఆపునాది శిలా ఫలకం మీద ఎమ్. జి. రామచంద్రన్‌గారు శాశ్వతంగా ఉంటారు. నేను రామారావుగారు కొన్ని వందల మైళ్లు వారితో ప్రయాణించాము. ఆయన పెద్దవారైనా నన్ను ఎంతో ఎఫెక్షనేట్‌గా చూశారు. ఆయన ఎంత రాజనీతిజ్ఞుడో మనవి చేస్తాను. 30 కోట్ల రూపాయల చెక్కు మన ముఖ్యమంత్రికి అందచేయడానికి భారత ప్రభుత్వాన్ని, కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కమిట్ చేయించారు. నేను కూడా హోస్ట్‌గా ప్రధానమంత్రి ఇందిరా గాంధీగారికి, ముఖ్యమంత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున దండలు అర్పించాము. ఆ విధంగా వారిని కమిట్ చేయించింది ఎమ్. జి. రామ్‌చంద్రన్‌గారు. ఆయన పెద్ద రాజనీతిజ్ఞుడు. 30 కోట్ల రూపాయల చెక్కు ప్రధానమంత్రి ఇందిరా గాంధీగారు మన ముఖ్యమంత్రి చేతికి ఇచ్చారంటే కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు అంగీకరించిందన్న మాట. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే, మహారాష్ట్ర ముఖ్యమంత్రి వసంత దాదా పాటిల్ దాంట్లో వేలు పెట్టాక అంగీకరించినట్లే అవుతుంది. తమిళనాడుకు నీరు ఇవ్వాలి — ఆయన ఆత్మ శాంతించాలి. తెలుగు గంగ పూర్తిగా అమలు జరగాలి తమిళనాడుకు మంచి నీరు అందజేయాలి—అందజేయాలంటే— జయలలిత, జానకి రామచంద్రన్, శివాజీగణేషన్ కరుణానిధి మున్నగువారందరు ఒక వేదిక మీదకు వచ్చి గవర్నర్ డా. పి. సి. అలెగ్జాండర్ గారిని ఒప్పించి డబ్బు ఇప్పించాలి—ఆ పథకం పూర్తి కావాలి. ప్లానింగ్ కమీషను, భారత ప్రభుత్వం కూడా వెంటనే క్లియరెన్స్ ఇచ్చే ఏర్పాటు చేయాలి. పైనున్న రాష్ట్రాలు కూడా అడ్డు తగలకుండా చూడాలి. వారి ఆత్మకు శాంతి కలిగించాలి. అదే కాదు; యీ ప్రాజెక్టు తమిళనాడు బోర్డరునుంచి మద్రాసుకు పోయేవరకు, మన 10–40
బోర్డర్ వరకు కూడా తెలుగుగంగ అని నామకరణం చేసుకున్నాము. ఉదయం
తమిళనాడు బోర్డర్ నుంచి మద్రాసు సిటీ వరకు కూడా ఎమ్.జి. రామచంద్రన్ డ్రింకింగ్ వాటర్ స్కీము ఫర్ మద్రాసు సిటీ అని యిప్పుడున్న తమిళనాడు గవర్నర్ శ్రీ పి. సి. అలెగ్జాండర్‌గారు నామకరణం చేస్తామని ప్రకటన

తమిళ నాడు రాష్ట్రపు ఇప్పట్లో ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ మృతిపట్ల సంతాపము.

చేయగల్గితే ఎంతో అంజలి ఘటించినట్లుంటుంది, అది వారి ఆత్మకు శాంతి కలిగిస్తుందని నేను ఆశిస్తున్నాను. అంతేకాదు నేను కేంద్ర ప్రభుత్వానికి, ప్రెసిడెంటు ఆఫ్ ఇండియాకు కృతజ్ఞత అందచేస్తున్నాను భారత రత్న అవార్డుకు ఆయన అర్హుడని కీర్తిశేషులు అయిన తర్వాత కూడా ఆయనకు ఆ బహుమతి యిచ్చి ఆయన ఆత్మకు శాంతి కల్గించినందుకు నేను కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రెసిడెంటు ఆఫ్ ఇండియాను అభినందిస్తున్నాను. అప్పుడు తమిళనాడు గవర్నరుగారు మనకు రావలసిన నిధులు విడుదల చేసి ఆ ప్రాజెక్టు పూర్తి చేయించి శ్రీ ఎం.జి. రామచంద్రన్‌గారి ఆత్మకు శాంతి కల్గించాలని కోరుతూ వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని అందచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: — శ్రీ ఎం. జి. రామచంద్రన్ 1917 జనవరి 17వ తేదీన శ్రీలంకలో జన్మించి భారత దేశం వచ్చి నాటక రంగంలో స్థిరపడ్డారు. రామచంద్రన్ చిన్నతనంలోనే నాటకరంగంలో ప్రవేశించి కొద్దికాలం తర్వాత ఆ నాటక రంగంను వదిలి సినీ జగత్తులోకి ప్రవేశించినారు. అక్కడ ప్రజాదరణను పొందడమే కాక వారి అభిమానాలను సంపాదించి తద్వారా రాజకీయ రంగంలో ప్రవేశించినారు. తొలిదశలోనే కాంగ్రెసు పార్టీలో చేరినారు. ఆ పైన పెరియార్, రామస్వామి నాయకర్, అన్నాదురైలతో పరిచయమై డి.ఎం.కె. సభ్యులు అయ్యారు. శ్రీ రామచంద్రన్‌గారు 1968లో మొట్టమొదటిసారిగా తమిళనాడు శాసన సభకు యెన్నికయి 2 సంవత్సరముల తర్వాత తన సభ్యత్వానికి రాజీనామా చేసినారు. 1977 జూన్‌లో జరిగిన ఎన్నికలలో శ్రీ రామచంద్రన్ అన్నా డి.ఎం.కె. పార్టీ తరపున ముఖ్యమంత్రి అయినారు. అప్పటినుంచి ఆయన 1987 డిసెంబరు 24వ తేదీ మరణించేంతవరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ కాలంలో అనేక సంస్కరణలు చేపట్టినారు. గ్రామాధికారుల వ్యవస్థను, రెవెన్యూబోర్డును రద్దు చేసినారు. మద్యపాన నిషేధాన్ని మరింత కఠినతరం చేసినారు. బడిపిల్లల పుష్టివృద్ధి కోసం, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి బ్రహ్మాండంగా ప్రజాదరణ పొందినారు.

శ్రీ రామచంద్రన్ మానవతావాది. దయాశీలుడు. ఆయన అనేక గౌరవ బిరుదులు రాష్ట్ర స్థాయిలోను, దేశ స్థాయిలోను పొందినారు. సినీనటుడుగా అత్యున్నతమైన భారత అవార్డును పొందినారు. మద్రాసు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను యిచ్చింది.

శ్రీ రామచంద్రన్ గొప్ప జాతీయ వాది. జాతి సమైక్యతకు ఎంతో తోడ్పడినారు. భారత ప్రభుత్వం వారికి భారత రత్న బిరుదును మరణానంతరం యిచ్చి గౌరవించింది. హిమగిరిశిఖరాలంత మహోన్నత స్థాయికి ఎదిగిన శ్రీ రామచంద్రన్‌కు అన్ని రాష్ట్రాలు ఆయన మరణానంతరం గౌరవసూచకంగా సెలవు దినాలుగా ప్రకటించడంలోనే ఆయన ఔన్నత్యం ప్రస్ఫుటమవుతుంది.

అట్టి మహనీయునిని మనం రెండు నిముషాలు మౌన వహించి — ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మనం నివాళులను అర్పిద్దాము.

The Resolution was adopted nem com while all Members standing in silence for two minutes.

8. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బి. గోపాత్రుడు మృతి పట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్ :— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ బి. గోపాత్రుడు గారి మరణం పట్ల సభ వారి ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియ జేస్తున్నారు.

శ్రీ బి. గోపాత్రుడు సర్వసిద్ధపట్టణం నియోజక వర్గం నుండి 1972 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ శాసన సభకు యెన్నిక అయినారు. ఆయన స్థానికంగా ప్రజల శ్రేయస్సుకై అనేక విధాలు కృషి చేసినారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషములు మౌనం పాటిద్దాము. The Resolution was adopted nem com while all members standing in silence for two minutes.

## సభా కార్యక్రమము

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, శ్రీరామసాగర్ ప్రాజెక్టు గురించి నేను అడ్జర్న్‌మెంటు మోషన్ యిచ్చి ఉన్నాను...

Mr. Speaker :— The Motion does not attract provisions and rules of legislative Assembly and as such I have disallowed.

(ఇంటరప్షన్)

ఇప్పుడు వారు అడ్జర్న్‌మెంటు మోషన్ యిచ్చినారు, దానిని గురించి వారు చెప్పమంటున్నారని నేను చెబుతున్నాను. I am not going to assign any reasons.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, వారి మోషన్ అంగీకరించినారా ?

(interruptions)

Mr. Speaker :— I will not allow it. I have not given permission to anybody. It is under my consideration. Please wait for my observation.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మీ కన్సిడరేషన్‌లో ఉంటే సంతోషమే. కాని ప్రకాశం జిల్లాలో [illegible] రైతులు 20,30 మంది చనిపోతే వారి గురించి చర్చించాలని అడ్జర్న్‌మెంటు మోషన్‌ను యిస్తే దానికి

సమాధానం చెప్పకుండానే దానిని డిజలౌ చేసినామని వచ్చింది. మనకు దానిని ఆలోచించి తగిన పరిష్కార మార్గానికి అవకాశం యివ్వాలి. అట్లా కాకుండా నేరుగా దానిని డిజలౌడ్ అని సమాధానం ... కాదు.

మిస్టర్ స్పీకర్ — దానికి అడ్జర్న్మెంటు మోషన్ పద్ధతి సరికాదు కదా. మీరు దానిని వేరే మోషన్ ద్వారా సభను కోరవచ్చును. వేరే విధంగా దానిని సభలో చర్చించాలని అడగవచ్చును. దానిని వేరే విధంగా 304 క్రింద యివ్వండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మన రాష్ట్రంలో యింత పెద్దఎత్తుగా రైతులు చనిపోవడం అసాధారణమైన సంఘటన. రైతులు అన్నం దొరక్క చనిపోవడం మన రాష్ట్రంలోనే కాదు భారత దేశంలో కూడా అపూర్వమైన సంఘటన. ఇటువంటి అత్యవసర పరిస్థితి యేర్పడినప్పుడు దయచేసి మనకు యీ అడ్జర్న్మెంటు మోషన్ను ఎలా చేస్తారో దీనిని చర్చించడానికి కొద్ది సమయం యిచ్చి సమాధానం చెప్పిస్తే న్యాయం చేసినట్లుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— దీనికి అవకాశం కల్పిస్తాను. కాని అడ్జర్న్మెంటు మోషన్ అనే సమస్య లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మేము ప్రకాశం జిల్లా ప్రతి రైతుల గురించి వేరే రూపంలో కూడా 304 క్రింద నోటీసు యిచ్చినాము. దానిని అయినా అంగీకరించండి.

మిస్టర్ స్పీకర్ : దీనిని ఆలోచించి చేస్తాను. దయచేసి దానిని కూడా 304 క్రింద యివ్వండి.

Sri Ch. Rajeswara Rao :—Kindly convert it into 304.

(Interruptions)

Mr. Speake :—I am converting into 304. Mr. Dharmarao, I will give an opportunity. In that you can discuss elaborately.

శ్రీ వి. శ్రీరాములు :— శ్రీరామసాగరం ప్రాజెక్టు గురించి అడ్జర్న్మెంటు మోషన్ యిచ్చినాను ...

మిస్టర్ స్పీకర్ :— మీరు శ్రీరామసాగర్ ప్రాజెక్టు గురించి యేదైతే అడ్జర్న్మెంటు మోషన్ యిచ్చినారో అది డిజలౌ అయినట్టుయింది. ఎందుచేతనంటే యీ ప్రొవిజన్స్లో రూల్స్ అట్రాక్ట్ కావు. వేరే మోషన్ ద్వారా దీనిని తీసుకొని రండి. ఈ విధంగా గవర్నరు అడ్రెస్ మీద చర్చ జరుగుతుండగా సభను స్థంభింప చేయడం మంచిది కాదు.

శ్రీ వి. శ్రీరాములు :— మేము అడ్జర్న్మెంటు మోషన్ యిచ్చింది ఒకటే సబ్జెక్టు మీద ....

Mr. Speaker :—You come with other motion, I will consider it. You cannot take guarantee from me.

శ్రీ ... శ్రీరాములు :– ఇది రూలు 304 క్రింద కూడా ఉంది.

Mr Speaker :–I have admitted already.

Sri Ch. Vidyasagar Rao :—I am requesting to grant some interim relief. ఇది వస్తే లోపల రెండు, మూడు రోజులు పడుతుంది. కాని యీ నాడు డి 8 క్రింద నీరు పూర్తిగా బంద్ చేసినారు. వేలాది ఎకరాలు ఎండిపోయే పరిస్థితి ఉంది. కనుక మంత్రిగారు దీనికి అస్యూరెన్స్ యిస్తే రైతులకు రిలీఫ్ దొరుకుతుంది.

Sri K.E Krishna Murthy :—I have issued immediate orders Yesterday.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—క్లోజరా ? ఓపెనా ? 10-50 ఉదయం

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :– రెగ్యులరు ప్రోగ్రాం గురించి నిన్ననే ఆదేశాలు యివ్వడం జరిగింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— మన దేశ చరిత్రలోనే ఒక గొప్ప విషయం గురించి నేను మూవ్ చేస్తున్నాను. మన దేశం ఉపగ్రహాన్ని పైకి పంపించి గొప్ప విజయాన్ని సాధించింది. నేను యిచ్చిన తీర్మానాన్ని ఎలౌ చేయండి. నేను నోటీసు యిచ్చాను. ఇది జీరో అవర్‌లో రావాలి అంటు.

మిష్టర్ స్పీకర్ :—మీరు ప్రతిది ఊహించుకోకండి......

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : – ఉపగ్రహాన్ని పైకి పంపించి సక్సెస్ చేసినందుకు నేను భారత శాస్త్రజ్ఞులను, కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. నేను యిచ్చిన తీర్మానాన్ని దయచేసి మీరు ఎలౌ చేయండి. కాదనకండి.

మిష్టర్ స్పీకరు :—మీరు ఒక్కరే కాదు.... మొత్తం సభ అంతా అభినందిస్తున్నది. మీరు ఒక్కరే ఛాంపియన్ కాదు మీరు అనవసరంగా ఆవేశపడకండి. Unless I allow, nothing will go on record.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మీరు యిచ్చే గౌరవము యిదేనా ? ఈ తీర్మానం మూవ్ చేయుడానికి మీరు ఎలౌ చేయడం లేదు.

మిష్టర్ స్పీకరు :—మీరు ఒక్కరే కాదు, అందరూ అభినందిస్తున్నారు. I will not allow to speak.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి : నా తీర్మానాన్ని అనుమతించనందుకు నిరసనగా నేను సభ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి గారు సభ నుంచి వాకౌట్ చేసిరి)

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :– యిది వివాదస్పదమైన తీర్మానమేమీ కాదు. ఈ మధ్యనే భారత శాస్త్రవేత్తలు సాధించిన ఘన విజయం గురించి

రిజల్యూషను మూవ్ చేస్తామంటే వారికి ఏమి మునిగిపోయింది ? వారు మూవ్ చేసేందుకు పరిస్థితులు కల్పించాలి. దీంట్లో వివాదం ఏమి ఉంది ?

మిస్టర్ స్పీకరు :—శ్రీనివాసుల్ రెడ్డిగారే ఆ పరిస్థితులు కల్పించారు. రిజల్యూషను గురించి ఏమీ చెప్పకముందే వారు సభ నుంచి వాకౌట్ చేశారు. యిది సాంప్రదాయమా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—మీరు మరొకసారి ఆలోచించి అనుమతిస్తున్నానని చెప్పండి. అప్పుడు అది చాలా మంచి సాంప్రదాయం అవుతుంది. మీరు మంచి పేరు తెచ్చుకుంటారు.

Sri D. K. Samarasimha Reddy:—Sir, we are discussing a matter which is of public importance. I have moved an adjournment motion, under rules, to discuss the vandalism that has been let loose in Vijayawada, Guntur and other areas by the Ruling Party workers and lakhs of people have sufferred and the police had acted as silent spectators.

Mr. Speaker :—You have already given notice. After careful consideration, I have passed orders. I have not allowed your adjournment motion You know the rules and procedures. It is very clear that it is was the old system during the British days. ఎక్కడైతే ప్రభుత్వము బాధ్యత ఉంటుందో అక్కడ ఆ విషయంలో ఎడ్జర్న్మెంట్ మోషను యివ్వడం జరుగుతుంది. చర్చించడం జరుగుతుంది. డిఫరెంట్ మోషన్సు ఉన్నాయి యిప్పుడు యీ మోషను అవుట్ డేటెడ్ అవుతుంది.

Sri D. K. Samarasimha Reddy :—So long as that exists in the rules, I am entitled to.

Mr. Speaker :-I am not going to allow this adjournment motion for the simple reason that it has not attracted the rules for that purpose.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- అన్ ఎ పాయింట్ ఆఫ్ ఇన్ఫర్మేషను. వాయిదా తీర్మానానికి సంబంధించినంతవరకు సూత్రబద్ధంగా వ్యతిరేకించడం లేదు కాని—యీ సూత్రము పాటించడానికి వీలు లేదు. అది బ్రిటిష్ వారి హయాములో వచ్చినటువంటిది. మన రాష్ట్రములో గాని, మన దేశములో గాని అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు సభా కార్యక్రమాలను వాయిదా వేసి చర్చించేందుకు అస్కారం ఉండాలని పార్లమెంటులోను, శాసన సభలలోను యీ అవకాశం కల్పించారు. దయచేసి దానిని ఆచరణలో పెడితే బాగుంటుంది....

మిస్టర్ స్పీకరు :-సభను వాయిదా వేసి యీ సమస్యాన్ని చేపట్టడం అనేది It will not be taken up.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—వాయిదా తీర్మానాల కాలం చెల్లిందనడం మంచిది కాదు. యిది సమయం సందర్భం కాదు ....

మిస్టర్ స్పీకరు :- చాలా వరకు ఎక్సెప్షనల్ కండిషన్సులో తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- కొన్ని ప్రత్యేక పరిస్థితులలో చర్చించడం జరుగుతుంది.

(Sri G. Butchaiah Chowdary Rose to Speak).

Sri A. Dharma Rao :—Sir, we are submitting our motions. He has no business to disturd me.

Sri D.K. Samarasimha Reddy :—Sir, I am on my legs. Please allow me to Speak.

Mr. Speaker:–I have already given my ruling. Pleases sit down.

Sri D.K Samarasimha Reddy :—Don't you feel that it is a matter of urgent nature ?

Mr. Speaker :- Don't interrupt me. I am not proventing anybody. అన్ని విషయాలు చర్చించుకుందాము, వాయిదా వేయవలసిన అవసరం లేదు. చర్చించడానికి అభ్యంతరం లేదు. సభను స్తంభింప చేయకుండా వేరే మోషను యివ్వండి. తప్పకుండా చర్చించుదాము; సమయం వృథాకాకుండా చూద్దాం.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి :–యిది పబ్లిక్ ఇంపార్టెన్సు మీదనే. అక్కడ ప్రజలు భయభ్రాంతులవుతున్నారు, ప్రభుత్వము ఉందా ? లేదా? సినిమా కంపెనీ నడపదలుచుకున్నారా ?

( Interruptions )

శ్రీ యం. నాగారెడ్డి :- దీని మీద ఆర్గ్యుమెంట్ అవసరం లేదు. దీనిని రూలు 304 క్రింద ఎలా చేస్తే బాగుంటుంది.

My Government are continuing to give high priority for the development of irrigation in the State. During the year substantial provisions have been made for Telugu Ganga Project, Sriramsagar Project, Srisailam Right Bank Canal, Srisailam Left Bank Canal, Jurala Project, Tungabhadra Project, High Level Canal, Stage-II, Vamsadhara Project and other projects in the major and medium irrigation sectors. A second circle has been sanctioned for the execution of Jurala Project. Somasila Project has been commissioned and water released for irrigation to stabilize the Pennar Delta. Singoor Project, which will supply drinking water to Twin Cities, is partially commissioned and it will be fully completed by June, 1989. Similarly, the construction of the Yeleru Reservoir project for water supply to Vizag Steel Plant is in advanced stage of completion. It will be commissioned and water available to the Steel Plant during 1988-89. World Bank assistance has been secured for the Sriramsagar Project and Srisailam Right Bank Canal. Tenders have been floated during the year and grounding of works is expected shortly. Construction of protective works on Godavari Barrage have been taken up in Dowlaiswarm and Ryali arms in a big way. The works are in good progress. In the Nagarjunasagar Project both under the Right and Left Canals a large number of supplemental schemes have been taken up to serve the tail-end of the command areas.

The medium Irrigation sector has been given high priority and a programme is drawn up to complete the ongoing medium irrigation

projects by the end of Seventh Five Year Plan The Satnala Project in Adilabad District has been commissioned The work on Buggavanka Project and Gajuladinne in Rayalaseema and Kaulasanala in Telangana and Andhra Project in Vizianagaram District are some of the projects going on briskly.

Under the National Water Management Programme with loan assistance from the World Bank eight projects are taken up, of which Rajolibanda diversion scheme and Tandava have been approved.

Minor Irrigation continues to get priority and all the schemes are programmed to be completed in the next two years.

Power—A Vital Infrastructure for Development :

Due to the failure of rains in the catchment areas, there has been reduction in the availability of Hydel power, leading to imposition of certain restrictions on demand and energy.

A vital economic infrastructure for rapid industrialisation is the availability of power. The installed capacity in the power sector has been increasing steadily. It is proposed to commission the third unit at Pochampad Hydro-Electric Station by March, 1988 increasing the installed capacity to 3912 MW including the State's share of 299 MW from Central Sector Projects

Honourable Members would be happy to know that the Muddanur Thermal Power Station (2x210 MW) was cleared by Central Electricity Authority in November, 1987 while Coal Linkage for the Projects was also approved in December, 1987. The Environmental Appraisal Committee of Government of India visited the projects site recently and its clearance is awaited. Land has already been acquired and work will be commencing shortly.

In the rural electrification sector, out of 27,380 inhabited villages in the State 25,129 villages representing 91.78% of the total villages were electrified and 8,78,835 lakh agricultural pumpsets were energised up to the end of December 1987.

It is programmed to electrify 1,600 villages and energise 75,000 agricultural pumpsets during 1988-89 to meet the growing demand from the agricultural sector. The day of achieving cent percent electrification of villages is not far off.

In the field of non conventional Energy Development 10,000 Bio-gas plants will be installed at an estimated cost of Rs. 9.00 crores. It is

also planned to implement 25 community/Institutional Bio- gas Plants at an estimated cost of Rs. 50.00 lakhs and 1.25 Lakhs chulhas at an estimated cost of Rs. 56.00 lakhs. One lakh chulhas were taken up under 'Jeevan Deep' Scheme with a cost of Rs. 42.00 lakhs.

It is also envisaged to take up Special Projects such as setting up Wind Farms for Power Generation Municipal Solid Waste Management and Power Generation, Energy Plantation and Power Generation and Wind Mapping and Wind Monitoring.

Efforts at Industrial Development:

In the direction of industrialisation, there has been steady progress over the year in starting new industries and also appreciable increase in investment level and employment potential due to new sanctions.

A branch office of the Directorate-General of Technical Development was opened in Hyderabad during October, 1987, for giving DGTD registration to medium scale industries. This step provides immense help to the entrepreneurs in getting registrations quickly.

The total small Scale Industrial units in the State by the end of November, 1987 are 60,808 with an investment of Rs. 623.26 crores employing 5.71 lakh persons. It is the endeavour of my Government to extend necessary help and assistance to the entrepreneurs in setting up small industries speedily. As I mentioned during my last address, 75 categories of non-pollutant industries have been exempted from securing licences approval and clearances from various authorities and as a further measure a proposal is under consideration to enlarge this list by another 49 categories. The registration procedures for Small Scale Industries have also been simplified.

The National Small Industries Corporation, a Government of India undertaking, is setting up a Proto-type Development and Trainning Centre for Electronics at Kushaiguda, Hyderabad to take care of the needs of emerging electronic industry in the State and to cater to the needs of trained manpower.

My Government have constituted a High Power Committee during February 1987 to study and suggest strategies for Tribal Industrialisation aimed at overall economic betterment of the Scheduled Tribes.

Public Enterprise Management :

In order to have appropriate Man Power Planning and selection of competent professionals, my Government have also taken a

decision to constitute Public Enterprises Personnel Board. This body will be a Central nodal agency, for personnel development in Public Enterprises and also for advising the departments of State Government and others in Man Power Planning in Public Enterprises.

The turn around and consistent improvement shown by the State Level Public Enterprises of the State during the last 3 years is heartening. It is in no small measure due to the Steady policy of my Government and the efforts put in by management, staff and workers of the various enterprises.

Handlooms :

In order to strengthen the data base in Handloom sector for better planning and execution of Handloom Development Programmes a Census of Handlooms is being conducted in the State under the supervision of the District Collectors.

Sericulture Development :

Sericulture is an agro-based cottage industry providing employment opportunities directly or indirectly to about 6.00 lakh rural people, especially small and marginal farmers, Scheduled Caste and Scheduled Tribe people of chronically Drought Prone Areas of the State. About 10,092 Scheduled Caste and 4,842 Scheduled Tribe families have taken up mulberry cultivation in the State. Due to concerted efforts made by my Government, the State ranks second in the country in the development of Sericulture.

A total extent of 1.22 lakh acres is under mulberry cultivation including an extent of 13,432 acres which has been brought under cultivation during the current year.

For the first time, Seri-coffee Plantation was taken up in an extent of 50 acres in the Chintapally area of Visakhapatnam District to supplement the income to coffee growers through Sericulture.

A Project at an outlay of Rs. 2.42 crores with Swiss Development Co-operation was approved for Sericulture Development as a Grant and it will be implemented in a phased manner over a period of five years. An amount of Rs. 28.00 lakhs has been recently received for implementation of seven beneficiary oriented schemes in the first phase of this project. A massive programme with World Bank Assistance is also in the offing for Sericulture Development in the State.

గవర్నరు ప్రసంగమునకు సూచించు సవరణ గురించి.

Responsive Administration:

My Government have been periodically reviewing the administrative procedures to ensure utmost citizen satisfaction and as a measure in this regard, certain items at the basic administrative levels have been identified and time frames evolved for disposal of public business having maximum interface at the grass root level.

In order to bring about reforms in the "Administrative System", particularly in the organisation of the Secretariat, it has been decided to strengthen the Heads of the Departments in discharging on-the-line functions and for expediting the decision making process without detriment to the field level activity of the Heads of the Departments, nine Heads of the Departments have been assigned the Status of Ex-Officio Secretary to Government on an experimental basis. This reorganised system has come into effect from 15th August 1987.

My Government have also constituted a Commissionerate of Tenders with a view to over-coming several deficiencies that exist in the present tender acceptance procedures and to ensure an all round perception of objectivity and impartiality in the process of finalisation and acceptance of tenders.

Economies in Non–Plan Expenditure :

While on the subject I am glad that Government have initiated a series of measures to limit and even cut down non-plan expenditure without adversely affecting Welfare or development. A climate of austerity is both a social and economic imperative today. Government being a model employer, Public Administration has to be a model for improved productivity and efficiency. This implies curbing and and even eliminating all non-productive and non–essential expenditure. I hope that the exercise now undertaken by Government will be rewarding and release substantial resources to augment our developmental effort.

Efforts to Promote Official Language :

Language plays an important role as a means of communication in a responsive administration and effective measures have been taken to introduce Telugu as the language of administration. My Government proposes to introduce Telugu in all State Government Undertakings also. For this, the Andhra Pradesh Official Lauguage Act, 1966 is proposed to be amended suitably. A Telugu-English bilingual Key Board has been approved for use in electronic equipment like computers, word processors, electonic typewriters, teleprinters and Photo-type setters.

My Government have opened Telugu Vignana Samachara Kendrams in 975 branch libraries at Mandal Headquarters for giving wide publicity to the Government's developmental and Welfare programmes at the Mandal level. It is proposed to open these Kendrams in the remaining 189 Mandals after branch libraries are opened.

Industrial Relations

It is satisfying to note that the Industrial Relations in Andhra Pradesh have witnessed all-round improvement.

My Government have brought out radical changes in the existing provisions of the Industrial Disputes Act, 1947, enabling the workers to approach the Labour Court directly in case of termination, dismissal, avoiding lengthy process of conciliation and delay at various points.

My Government are also taking prompt action to revise minimum wages in respect of scheduled employment for every two years.

Peace and normalcy are essential pre-requisites for the development of a State. I am happy to note that the law and order situation in the State has been under control and communal harmony maintained.

Honourable Members' during the present session, you have to consider the vote-on-account budget, bills to replace certain Ordinances into Acts, pending bills and other urgent business, which may be brought before you for consideration.

I wish you all success and would now leave you to your valuable and purposeful deliberations.

Jai Hind

సభా కార్యక్రమము

11-30 ఉదయం

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:- నా కాల్ ఎటెన్షన్ నోటీసు ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—అది రేపటికి వాయిదా పడింది.

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— పోస్టుపోన్ అయినది 304. నాది కాల్ ఎటెన్షన్. అది పోస్టుఫోన్ కాలేదు. ఎజెండాలో ఉంది. ఎజెండాలో ఎందుకు ఉంచారు? ఎందుకు పోస్టుపోన్ చేస్తున్నారు. తమిళ నాడు నుంచి ఫిషర్ మెన్ వచ్చి బోట్ తో కొడుతున్నారు. ఫిషర్ మెన్ అనే పేరుతో వచ్చి చేస్తూంటే చూస్తూ ఊరుకోవాలా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఒక సారి టీ బ్రేకుకి పట్టార్ను అయి మరల కలిసినప్పుడు గవర్నమెంటు బిజినెస్ తీసుకోవాలి. ఇప్పటికే 11–30 అయింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— నా కాల్ ఎటెన్షన్ దౌర్జన్యంతో కావాలని వాయిదా వేస్తున్నారు. ఎజెండాలో ఉంది, ఎందుకు వాయిదా వేస్తున్నారు ? 304 పోస్టుపోన్ చేస్తున్నట్టు స్పీకర్ చెప్పారు. కాల్ ఎటెన్షన్ పోస్టుపోన్ చేయలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— స్పీకర్ గారు చైరులో ఉండగా 304 పోస్టు పోన్ చేశారు, ఇప్పుడు నేను చైరులో ఉండగా ఇది పోస్టుపోన్ చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:- 304 పోస్టుపోన్ అయింది. కాని ఈ కాల్ ఎటెన్షన్‌కి మంత్రిగారు సమాధానం చెబితే అయిపోతుంది కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—బి. ఎ. సి.లో కూడా మీరు మెంబరు. 11–30 తరువాత మనం గవర్నమెంటు బిజినెస్ తీసుకొంటున్నాము. నిబంధన ప్రకారం నేను పెడుతూ ఉన్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— స్పీకర్ గారు దీనిని పోస్టుపోన్ చేయలేదు కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— స్పీకర్‌గారు చైరులో ఉన్నప్పుడు 304 పోస్టు పోన్ చేశారు. వారు ఎనౌన్సు చేశారు. ఇప్పుడు చైర్‌లోనికి వచ్చిన తరువాత కాల్ ఎటెన్షన్ నేను పోస్టుపోన్ చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు: ఈ కాల్ ఎటెన్షన్‌ను స్పీకరు గారు పోస్టుపోను చేయలేదు. కాఫీ బ్రేక్ మాత్రం యిచ్చారు. కాని డిప్యూటీ స్పీకరుగారు వచ్చిన తరువాత మిగతా కాగితాలు డిస్టంటు హావ్ టీన్ లైడ్ అన్నారు. 11-40 ఉదయం

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— స్పీకరుగారు కాల్ ఎటెన్షన్‌ను పోస్టుపోను చేసారని నేను అనడంలేదు. స్పీకరుగారు పోస్టుపోను చేయలేదు. నేను పోస్టుపోను చేస్తున్నాను.ఇప్పుడు తరువాత ఎజెండాలోని అయిటమ్‌ను తీసుకుంటున్నాను. శ్రీ పి. చంద్రశేఖర్ గారు గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదములు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు.

(గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలుపు ప్రతిపాదనపై చర్చ)

Sri P. Chandrasekhar (Mahaboobnagar) :—Sir I beg to move—

"that an Address) be presented to the Governor as follows :—

"That the Members of the Andhra Pradesh Legislative Assembly in this session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Andhra Pradesh Legislative Assembly on 21-3-1988,"

Mr. Deputy Speaker:— Motion moved.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, నిన్న రాష్ట్ర శాసనసభలో గవర్నరుగారు ప్రసంగించిన ఉపన్యాసమునకు ధన్యవాదములు తెలిపే తీర్మానమును నేను ప్రతిపాదిస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం మనపైన ఉన్న వ్యతిరేకతను గూర్చి విపులీకరించారు. గవర్నర్ గారు మాట్లాడుతూ సర్కారియా కమిషన్ వారు సూచించిన విధంగా కేంద్రంతోపాటు రాష్ట్రాలు కూడా బలంగా ఉన్నపుడే కేంద్రం బలంగా ఉంటుందని అన్నారు. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం సోర్సెస్‌ను మొబిలైజేషన్ చేయాలని కమిషన్‌వారు సూచించారు. కాని ఆ విషయాన్ని జాతీయ అభివృద్ధిమండలి పరిశీలించలేదు. కమిషన్ రిపోర్టు ఏమీ [illegible]కోలేదు. అంతకుముందు రెండుమూడు సార్లు మన రాష్ట్రంలో కరువు వస్తే కరువు నిధుల కోసము సహాయము చేయమని మన ప్రభుత్వం కోరితే దానిపైన ఏమీ ఆలోచించలేదు. మొత్తం 1,00 మండలాలలో 667 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. కరువు మండలాలకి అభివృద్ధి కొరకు 566 కోట్ల రూపాయలు అడిగాము. దానికి కేంద్ర ప్రభుత్వం 57 కోట్ల రూపాయలు మాత్రం యిచ్చారు. అట్లాగే రాష్ట్రంలో వరదలు వచ్చి 188 కోట్ల రూపాయలు సహాయం అడిగితే 11 కోట్ల రూపాయలు సహాయం అందించారు. ఈ విధంగా 1000 కోట్ల రూపాయలు సహాయానికి కేవలం 80 కోట్లు యిస్తే మన ప్రజల కష్టాలు ఎట్లాగు తీర్చగలము. మన రాష్ట్రం అంటేనే, ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంటేనే కేంద్ర ప్రభుత్వం చులకన భావంతో ప్రవర్తిస్తున్నది. ఇదేకాకుండా మన రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో మన రాష్ట్రానికి రావలసిన పెట్టుబడి క్రింద యివ్వవలసిన సహాయం యివ్వడంలేదు. కేంద్రప్రభుత్వం దాదాపు 2000 కోట్ల రూపాయలు సెంట్రల్ ఎక్సయిజ్ క్రింద, ఇన్‌కం టాక్సు క్రింద వసూలు చేస్తున్నప్పుడు 100 కోట్లు కంటే ఎక్కువ డబ్బు అందులోనుంచి రావడంలేదు. మన దేశంలో కాంగ్రెసు పరిపాలనలో ఉన్న రాష్ట్రాలు రాజస్థాన్ గుజరాత్‌లలో కేంద్ర సహాయాన్ని 200 కోట్లు, 300 కోట్లు చొప్పున రాజీవ్‌గాంధీగారు ప్రకటించారు. మనకు మాత్రం నాన్ కాంగ్రెసు రాష్ట్రం కాబట్టి 80 కోట్ల రూపాయలు మాత్రమే యిచ్చారు. నాన్ కాంగ్రెసు ప్రభుత్వాలకు సహాయం చేయకున్నా పడిపోతుందని అనుకుంటున్నారు. ఇపుడు కేంద్రప్రభుత్వం కూడా అప్పులలో మునిగిపోయింది. మనం యిదివరకు చేసిన అప్పులను తీర్చడానికి మరల ఇతర దేశాలనుంచి అప్పులు తీసుక వస్తున్నది, అంతేకాకుండా కొత్త పన్నులు ప్రజలపై వేస్తున్నారు. రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పులు తీర్చడానికి గాను సిమెంటుపైన పెట్రోలుపైన, రైలు చార్జిలపైన సిమెంటు పైన. స్టీల్ పైన ధరలు పెంచారు. ఇపుడు రెండవతరగతిలో రైలు ప్రయాణం చేయడం కూడా లగ్జరీ క్రింద తయారు అయినది. పెట్రోలు పెంచడంవల్ల పప్పుదినుసులకు, బియ్యానికి కూడా రవాణా చార్జీలు పెరిగి మరల వాటి ధర పెరుగుతున్నది. సామాన్య ప్రజల మీద పడే భారం తక్కువ చేయాలి. కేంద్ర ప్రభుత్వానికి ఒక ఫైనాన్షియల్ పాలసీ లేదు. అందువల్ల రాష్ట్రాలు సమగ్రమైన అభివృద్ధి

పొందడానికి అవకాశం కనిపించడంలేదు. మన రాష్ట్రానికి ఉన్న ప్రాజెక్టుల కొరకు కేంద్రప్రభుత్వాన్ని పర్మిషన్స్ అడిగాము. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు గాలాలసీమకు నీరు యివ్వడానికి చూస్తున్నాము. అంతే కాకుండా ఇచ్చంపల్లి, వంశధార పోలవరం ప్రాజెక్టుల కొరకు శాంక్షన్ రావడంలేదు. అట్టా ప్రాజెక్టులకు పర్మిషన్స్ యివ్వకుండా రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి కలగకుండా యిబ్బంది పెడుతున్నది. అసలు మన రాష్ట్రంలో స్వాతంత్రము వచ్చిన తరువాత ఎన్ని రైల్వే లైన్సు కొత్తగా వేశారు. మొత్తం దేశంలో రైల్వే లైన్సు కొత్తగా వేసిన రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగింది? ఈ విషయంలో మనకు అన్యాయం జరిగింది. ప్రతి రాష్ట్రంలోనూ నేషనల్ హైవేస్ క్రింద సంవత్సరంలో 6,540 కి.మీ. తీసుకోవాలి. కాని యీనాడు 3,200 కి.మీ. రోడ్లు మాత్రమే వేస్తున్నారు. సదరన్ స్టేట్సులో మద్రాసుకు కలకత్తానుంచి, బొంబాయినుంచి, ఢిల్లీనుంచి ప్రయాణం చేయాలంటే మన ఆంధ్ర ప్రదేశ్ గుండా ప్రయాణం చేయాలి. అటువంటప్పుడు మన ఆంధ్ర ప్రదేశ్ రోడ్లను అభివృద్ధి చేయకపోతే ఏ విధంగా అభివృద్ధి సాధించగలుగుతారు. అట్లాగే కాకినాడ పోర్టును అభివృద్ధి చేయడంలేదు. ప్రతిసారీ, ప్రతి సంవత్సరం రాష్ట్రప్రభుత్వం సహాయం కోరినా ఏమీ డబ్బు యివ్వడంలేదు. మనం రాష్ట్రంలో పేద ప్రజలకు కిలో రెండు రూపాయలకు బియ్యం యిస్తున్నాము. దాని వల్ల మొత్తం 6 కోట్ల ప్రజలలో ఒక కోటి 20 లక్షల కుటుంబాలకు సహాయం అందుతున్నది కాని కేంద్ర ప్రభుత్వం వారు యీ పేద ప్రజలకు ఏమీ సహాయం అందించడం లేదు. మొన్న పార్లమెంటులో ఆర్థిక మంత్రిగారు మన దేశంలో 27 మంది ప్రజలు పావర్టీ లైను క్రింద ఉన్నారని అన్నారు. అంటే దేశంలో మొత్తం జనాభాలో మూడవ వంతు పావర్టీ లైను క్రింద ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో భారత దేశం ఏమి అవుతుందో తెలియకుండా మంత్రులు విహార యాత్రలు చేస్తున్నారు. దేశాన్ని వెనుకకు తీసుకొని పోతూ ముందుకు తీసుకుపోతున్నామని మాయమాటలు 11-50గం.
చెబుతున్నారు. వాటన్నింటినీ వదలిపెట్టి ఈనాడు రకరకాల కుంభకోణాలు ఉ॥యం
జరుగుతున్నాయి. దేశం ఏమవుతోంది, దేశ ప్రజలు ఏమవుతున్నారు అని ఆలోచించకుండా విహారయాత్రలకు వెళుతున్నారు. ఈ విహార యాత్రలకు, జాలీ ట్రిప్స్‌కు డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? అండమాన్ దీవులకు, లక్ష దీవులకు వెళుతున్నారు.

(అంతరాయము)

శ్రీ ఎ. భరన్నరావు (దుగ్గిరాల): — హి ఇజ్ క్రిటిసైజింగ్ సెంట్రల్ బడ్జెట్.

శ్రీ పి. చంద్రశేఖర్ : క్రిటిసైజ్ చేయడం కాదు ప్రభుత్వంలో వుండేవారు చేస్తున్న ఖర్చుల వల్ల దేశ ప్రజలపై పడుతున్న భారాన్ని గురించి చెపుతున్నాను. ఈ నాడు అధికారంలో వున్నవారు విహార యాత్రలకు

పెడుతున్న ఖర్చు సామాన్య మానవుడు పన్నుల [illegible] కడుతున్న డబ్బే. ఆ డబ్బును ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెడితే సామాన్యులపై భారం తగ్గుతుంది. [illegible] చెల్లించే డబ్బును వివిధ యాత్రలకు వాడుకోవడం వల్ల నష్టం జరుగుతుందని చెప్తున్నాను. అంతే తప్ప సెంట్రల్ గవర్నమెంట్ [illegible]ను క్రిటిసైజ్ చేయడం లేదు. మీరు చేసే అనవసర పనుల వల్ల రాష్ట్రానికి ఖర్చు పెరుగుతోంది, రాష్ట్ర ప్రజలపై భారం పడుతోంది. ప్రజలు చెల్లించే పన్నులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి. ఆనాడు వున్న ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేయలేదు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు. [illegible] 1983లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ప్రజలకొరకై ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేయడమే [illegible] పేదలకు [illegible] గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 1971 నుంచి 1981 వరకు ఆనాడు వున్న ప్రభుత్వం పేదలకు కేవలం 40 వేల ఇళ్ళను మాత్రమే నిర్మించింది, అవి పక్కా ఇళ్లు కూడా కావు. గుడిసెలు, కేవలం 400 రూపాయలు, వెయ్యి రూపాయలు లేదా రెండు వేల రూపాయలు ఖర్చు పెట్టి 40 వేల గుడిసెలు నిర్మించారు, అవి ఎక్కడికి పోయాయో తెలియదు. కాని తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక 1983 నుంచి 1988 వరకు అంటే 5 సంవత్సరాలలో 8 1/[illegible] లక్షల పక్కా ఇళ్లు నిర్మించింది. ఏ మారుమూల [illegible] పల్లెటూళ్లలో చూసినా అవి కనపడుతున్నాయి. ఈనాడు పేద ప్రజలు బాగుపడుతున్నారంటే ఇలాంటి సంక్షేమ కార్యక్రమాల వల్లే బాగు పడుతున్నారు. రాష్ట్రంలోని ప్రజలు బాగుపడితే రాష్ట్రం బాగుపడుతుంది. రాష్ట్రం బాగుపడితే దేశం బాగుపడుతుందన్న ఆలోచనతోనే ఆనాడు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ఈనాడు 60 కోట్ల రూపాయలు [illegible] పేద ప్రజలకు [illegible] పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొంత డబ్బు ఖర్చు పెట్టవలసివస్తోంది. అయితే ఇది ప్లాన్ బడ్జెట్ కాదు, దీనివల్ల డెవలప్‌మెంటల్ యాక్టివిటీ అగిపోతుందని కొందరు అంటున్నారు. ఇది కూడా డెవలప్‌మెంట యాక్టివిటీనే అని ఖచ్చితంగా చెప్పవచ్చు ఎందుకంటే డెవలప్ మెంట్ అంటే కేవలం డామ్ కట్టడమో, బిల్డింగ్ కట్టడమో కాదు సామాన్య మానవుడు సమాజంలో తన స్థాయిని పెంచుకోగలిగితే డెవలప్ మెంట్. సొసైటీ డెవలప్ అయినప్పుడు ఆటోమెటిక్‌గా రాష్ట్రం డెవలప్ అవుతుంది, దేశం డెవలప్ అవుతుంది. కాని సొసైటిలో వుండే మానవుడిని నిర్లక్ష్యం చేసి మనం ఎన్ని డామ్స్ కట్టినా, బిల్డింగ్స్ కట్టినా, ఆకాశంలోకి రాకెట్ పంపినా అది డెవలప్ మెంట్ అనిపించుకోదు. కాబట్టి ఇది కూడా ప్లాన్ క్రిందికే వస్తుంది. ప్రజల సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం మనం ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామంటే ఖచ్చితంగా అది సరైన ఆర్థిక విధానమే అని చెప్పవచ్చును. రాష్ట్రంలో లోటు బడ్జెట్ వుందని ఈనాడు కొందరు అంటు[illegible]

లోటు బడ్జెట్ అనేది తప్పుగు. కాని లోటు బడ్జెట్ వున్నప్పటికి గత 5 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచిగానీ, ఆర్.బి.ఐ. నుంచిగానీ ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోలేదు. రాష్ట్రంలో వుండే వనరులను సమకూర్చుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అంతేకాని ఎవరివద్దకూ వెళ్ళి దేహి అనలేదు. కాని అదే కేంద్ర ప్రభుత్వం విషయం తీసుకొంటే కేంద్ర ప్రభుత్వం దాదాపు 8830 మిలియన్ల డాలర్లు అప్పు చేశారు. రెండు సంవత్సరాలలోనే, అంటే 1985 నుంచి 1987 వరకు కొన్ని మిలియన్ల డాలర్లు అప్పు తెచ్చారు, అంత అప్పు తెచ్చి ఏమి ఏమి చేశారో తెలియడ లేదు. ఎక్కడ అభివృద్ధి జరుగుతోందో తెలియడం లేదు. దేశం మటుకు అట్లాగే వుండిపోయింది. ఇదేమిటి అంటే ఆకాశంవైపు చూడమన్యా రాకెట్ వుంది అంటారు. ఇటు పాకిస్తాన వైపు చూపి వాళ్ళు తుపాకులు ఎక్కుపెట్టారంటారు. మన దేశం రక్షణ మనం చూసుకోవలసిందే, కాని ఎంతవరకు అవసరమో అంతే ఖర్చు పెట్టాలి. రాష్ట్రంలోని ప్రజల దృష్టిని, ఈ దేశంలోని ప్రజల దృష్టిని అభివృద్ధి కార్యక్రమాల నుంచి మరలించడానికి ప్రక్కవారిని చూపించి డబ్బు ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమా మనం ఆలోచించాలి. డబ్బు వృధాగా ఖర్చు చేయడం వల్ల దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో ఆలోచించాలి. ఈనాడు ఒక మనిషి ప్రక్క ఊరికి వుత్తరం వ్రాయాలంటే ఆ ఉత్తరానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందో ఆ డబ్బుతో అతనే ప్రక్క ఊరికి వెళ్ళి రావచ్చు. అట్లాగే సామాన్య మానవుడు టెలిఫోన్ పెట్టుకోవాలంటే టెలిఫోన్ ఒక లగ్జరీ అయిపోయింది. ఒక సామాన్యుడు దూరంగా వున్న వారితో మాట్లాడాలంటే టెలిఫోన్‌లో మాట్లాడటం సులభంగా వుండేది. కాని ఈనాడు అది ఒక భారం అయిపోయింది. అట్లాగే ప్రభుత్వ తప్పుడు ఆర్థిక విధానాలవల్ల సామాన్య మానవులపై, సామాన్య కుటుంబాలపై భారం పడుతోంది, ప్రతి అభివృద్ధి కార్యక్రమంపై ఆ ప్రభావం పడి తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడానికి ఆస్కారం ఏర్పడింది. ఇక మన రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాల గురించి ఎన్నో విషయాలు చెప్పవలసి వుంది. మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ కాస్టు వారికి ఏమీ చేయలేదు అంటున్నారు. ఆ మాట కళ్ళు వుండి కూడా చూడలేని వాళ్ళు అనాలి. వారు ఒకసారి కళ్ళు తెరచి చూస్తే రాష్ట్రంలో జరుగుతున్నదేమిటో అర్థమవుతుంది. రాష్ట్రంలో షెడ్యూల్డు కాస్టు విద్యార్థులకు ఇది వరకు ఎన్ని హాస్టల్స్ వుండేవి, ఇప్పుడు ఎన్ని హాస్టల్స్ ఉన్నాయి, అట్లాగే ఇదివరలో షెడ్యూల్డ్ కాస్టు విద్యార్థుల సంఖ్య ఎంత వుండేది, ఇప్పుడు ఎంత వుంది అనేది చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వంవారి కొరకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోంది ఈనాడు వందల సంఖ్యలో హాస్టళ్ళ సంఖ్య పెరిగింది. విద్యార్థుల సంఖ్య పెరిగింది. అట్లాగే ఈనాడు షెడ్యూల్డు కాస్టువారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలి. సమాజంలోని ఇతర వర్గాలతోపాటు వారు కూడా అభివృద్ధి కావాలని, వారు కూడా సమాజంలోని ఇతర మానవుల మాదిరిగా జీవించాలని ఎస్. సి. ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది. అట్లాగే వెనుకబడిన తరగతులవారి కోసం కూడా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి

రకరకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది, వారికి కూడా ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సహాయం చేయడం జరిగింది. అట్లాగే గిరిజనుల అభివృద్ధి కొరకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. విశాఖపట్నంలోని పాడేరులోగాని, వరంగల్ జిల్లాలోని ములుగులోగానీ గిరిజనుల కొరకు అనేక కార్యక్రమాలను చేపట్టి మేము కూడా సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా బ్రతకగలం, మాపై కూడా ప్రభుత్వం చూపు చూస్తున్నది, మాకు సహాయం చేస్తోంది అనే భావన కలుగజేయాలన్న ఉద్దేశంతో వారికి సహాయం చేయడం జరుగుతోంది. ఈనాడు ఏజెన్సీ ప్రాంతాలలో వుండే ఉద్యోగాలలో - ఉదాహరణకు ఫారెస్టు డిపార్టుమెంట్‌లోగానీ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లోగానీ వుండే ఉద్యోగాలలో 50 శాతం గిరిజనులకు రిజర్వు చేయడం జరిగింది. అట్లాగే మహిళా సంక్షేమ విషయం తీసుకొంటే భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా హిందూ కుటుంబాలలోని స్త్రీలకు పురుషులతో సమానంగా ఆస్తి హక్కును కల్పిస్తూ 1986లో ఒక చట్టాన్ని చేయడం జరిగింది. దీనివల్ల ఇప్పటికి వివాహంగాని స్త్రీలకు ఆస్తి హక్కు లభించింది. ఈ చట్టాన్ని భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ వుండే ప్రజానీకం ఒప్పుకొన్నారు. దీనివల్ల తాము కూడా సమాజంలో ధైర్యంగా బ్రతకవచ్చునన్న ధైర్యం స్త్రీలలో ఏర్పడింది. కాని కేంద్ర ప్రభుత్వం కూడా దేశమంతటికీ వర్తించే విధంగా అలాంటి చట్టాన్ని తీసుకురాకపోవడం శోచనీయమైన విషయం. ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి స్త్రీలపై వుండే ఆదరణ ప్రస్ఫుటమవుతున్నది. అట్లాగే మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాలలో బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాపరిషత్ ఎన్నికలలో, మండల్స్ ఎన్నికలలో స్త్రీలకు పొలిటికల్ రిజర్వేషన్స్ కూడా కల్పించడం జరిగింది. ఈ రకంగా వాళ్ళను రాజకీయంగా కూడా ముందుకు తేవడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈనాడు 1 లక్షా 60 వేల మంది వితంతువులకు పెన్షన్లు చెల్లించడం జరుగుతోంది. ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలలో 30 శాతం ఉద్యోగాలు స్త్రీలకు కేటాయించడం జరిగింది. ఈ రకంగా స్త్రీల కొరకు, వెనుకబడిన తరగతులవారి కొరకు, హరిజనులు, గిరిజనుల కొరకు అనేక రకాలైన కార్యక్రమాలు చేపట్టి వారిని పైకి తేవడం అంటే ఇదంతా అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. ఇంత అభివృద్ధి జరుగుతుంది. ఏదో ఫ్యాక్టరీ వచ్చిందా? లేక ఏదో
12-00 మ. డామ్ కట్టారా? అని ఆలోచన చేస్తున్నారు. ఫ్యాక్టరీ రాలేదంటే ఎందుకు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం మనకు పర్మిషన్ ఇవ్వాలి. ఫ్యాక్టరీ పెట్టుకోవాలంటే రాష్ట్రానికి హక్కు లేదు. మేము ఏదో ఫ్యాక్టరీ పెట్టడానికి పూనుకుంటామంటే కరెంటు ఉందా? వాటర్ ఉందా? అంటారు. ఎలక్ట్రిసిటీ ప్రొవిజన్ తప్పు ఎవరిది? ఈనాడు మన రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయడానికి అనర్హత చూపుతున్నారు అని మనవి చేస్తున్నాను. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ 'మనకు ఎంత వాటా ఇస్తున్నారు? 27 శాతం ఇస్తున్నారు.' ఆ [illegible]

తమిళనాడులో 'కల్పాకం' ఉంది; 'నైవేల్' ఉంది; అక్కడి రాష్ట్రాలకు 70 శాతం ఇస్తున్నారు. మనకు 27 శాతం, వేరే రాష్ట్రాలకు 70 శాతం ఎందుకు ఇస్తున్నారు? తారతమ్యం, భేదం ఎందుకు? ఇక్కడ మనం బాధలతో ఉన్నాం. కనుక వారి అడుగులకు మడుగులు ఒత్తడం లేదు; అంతేకాకుండా, అవినీతి, అవకతవకలు ఇవన్నీ చెప్పుచున్నాము కాబట్టి రాష్ట్రంపై చిన్న చూపు చూస్తున్నారు. మనకు వచ్చే వాటా సక్రమంగా ఇవ్వకుండా అభివృద్ధి లేదు. ఫ్యాక్టరీ లేదు అంటారు, ఎలా వస్తాయి? మన వాటా సక్రమంగా ఇవ్వకుండా, మేము దేహి అని అడగవలసిన అవసరం ఏమిటి? మా వాట మేము కోరుకునే హక్కు మాకుంది. అలాగే, ఈనాడు రాష్ట్రంలో మిగతా విషయాలు చూసుకుంటే, ఇరిగేషన్ విషయం—దీనిలో ఎంతో ప్రగతి సాధించాము. 10 సంవత్సరాల్లో తీసుకుంటే రు. 11 వేల కోట్లు మాత్రమే ఆనాడు ఉన్నది. కాని, ఈనాడు 1988 సంవత్సరానికి అయితే రు. 51 వేల కోట్ల 250 లక్షలు ఇరిగేషన్ అభివృద్ధి కొరకు కేటాయించడం జరిగింది. వ్యవసాయ రంగలో ఎంతో అభివృద్ధి సాధించడం జరిగింది. గ్రామీణులను అభివృద్ధి చేయడం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను — చెడిపోయిన రోడ్లను అభివృద్ధి చేయడం జరిగింది. అలాగే ఇంటర్నల్ వాటర్ సిస్టమ్, రవాణా సౌకర్యం కొరకు రోడ్లు విశాలం చేయాలని, దానికి కూడా కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. శాంక్షన్ లేదు. రాష్ట్రంలో రవాణా పరిస్థితి అభివృద్ధి పరచకుండా, రాష్ట్రంలో ఇరిగేషన్ డెవలప్‌మెంటు చేయకుండా మీరు అడ్డం పడుతుంటే, ఈ రాష్ట్రంలో అనుకున్న ప్రగతి ఎలా సాధ్యమవుతుంది? ఎన్నో అటంకాలు చేస్తున్నారు. ఇంతవరకూ, 40 సంవత్సరాలలో జరగని ప్రగతి ఈ 5 సంవత్సరాలలో చేశాము. అంటే, ఈ ప్రభుత్వం తరపున ప్రజలకు ఎంతో లాభం జరిగిందనే విషయం ఘనంగా చెప్పడం జరిగింది. రాష్ట్రాలు డెవలప్‌మెంటు కావాలని మీ రాష్ట్రాలకు ఉన్న సమస్యలన్నీ చెప్పండని ఎన్‌డిసి ఏర్పాటు చేశారు. దానిలో దేశంలోని ముఖ్యమంత్రులను అందరినీ పిలిచిన తరువాత వారు చెప్పే సమస్యలను వినకపోగా మాట్లాడుతుంటే, గడియారం చూడడం జరిగిందని పేపర్లో వచ్చింది. మన ముఖ్యమంత్రిగారు అక్కడ ఢిల్లీలో ఎన్‌డిసికి వెళితే మాట్లాడకుండా, వినకుండా ప్రధాన మంత్రిగారు మాట్లాడేవారిని మాట్లాడకుండా చేయడం, గడియారం చూడడంలో అంతర్యం ఏమిటి? ప్రధాన మంత్రికి ఇతర త్రావని ఉంటే వెళ్లిపోవచ్చును. అక్కడ సమస్యలు చెప్పడానికి వస్తే వినిపించుకోకుండా చెడ్డపేరు తప్ప ప్రయోజనం లేదు. మొన్ననే ఎలక్షన్స్ జరిపించుకున్నాము. ప్రజాస్వామ్యం లేదు ఇక్కడ అంటున్నారు. తెలుగు దేశం వచ్చిన తరువాత హైదరాబాదు కార్పొరేషన్‌కు 12 సంవత్సరాల నుంచి జరగని ఎలక్షన్స్ జరిగాయి. అలాగే, గ్రామీణ వ్యవస్థలో గ్రామ పంచాయతి నుంచి జిల్లా పరిషత్తు ఎలక్షన్స్ జరిపించుకున్నాము. కాంగ్రేసువారు అధికారంలో ఉన్న కొన్ని నార్త్ స్టేట్స్ గాని, మహారాష్ట్రలో గాని దాదాపు 20 సంవత్సరాలుగా గ్రామీణ వ్యవస్థలో ఎలక్షన్స్ మాటలేదు. అక్కడ మునిసిపల్ ఎలక్షన్స్ సంగతి దేవుడికి ఎరుక. ఈనాడు రాజీవ్ గాంధిగారు, కేంద్రప్రభుత్వం పరిపాలిస్తున్నారంటే, వారి

ఆఫీసులున్న ఢిల్లీ పట్టణానికి–మెట్రోపాలిటన్ పట్టణానికి టరిమ్ అయిపోయినా కూడా ఇంతవరకు ఎలక్షన్స్ పెట్టే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి లేదు. ఎవరి అశక్తత కనిపిస్తుందో తెలుస్తుంది. ఎందుకు చేయడం లేదు? సిచ్యుయేషన్ బాగా లేదని, నిలబడితే ఓడిపోతారనే అధైర్యంతో చేయడం లేదు. అక్కడి ప్రజలకు–వారి ప్రభుత్వాన్ని ఎన్నుకునే, అభివృద్ధి చేసుకునే ఆలోచన లేదు. డెవలప్‌మెంటు విషయం చూస్తే–ఈనాడు ఒక్క రామ్‌మనోహర్ లోహియా హాస్పిటల్‌కు రు. 80 కోట్లు శాంక్షన్ కేంద్ర ప్రభుత్వం చేసింది. ఒక హాస్పిటల్‌కు రు. 30 కోట్లు కేటాయిస్తే రాష్ట్రానికి ఎంత ఇస్తున్నారు? రాష్ట్రానికి, తుఫాను బాధితులకు ఇవ్వలేని పరిస్థితి ఈనాడు కేంద్ర ప్రభుత్వంలో ఉంది. ఏదో చిన్న చూపు చూస్తున్నారు. దీన్ని బట్టి అర్థమవుతుంది. అలాగే, ఒక్క ఢిల్లీ పట్టణానికి దాని అభివృద్ధి కొరకు, విదేశస్థులు వస్తుంటారని, ఢిల్లీ బాగుంటే, యావత్తు దేశం బాగుందనే భ్రమతో ఈ 1,25 కోట్ల రూపాయలు పెట్టుకున్నారు. ఇన్ని వందల కోట్ల రూపాయిలు ఎవరి సొమ్మని ఢిల్లీలో ఖర్చు చేస్తున్నారు. మీ ఇల్లు ఢిల్లీలో ఉందనా? రోడ్లు విశాలంగా చేసుకుంటున్నారు; చెట్లు నాటుతుని కొత్త స్టేడియంలు కడుతున్నారు? లాభం జరుగుతుందా? మీ ఢిల్లీ పట్టణానికి ఎన్ని కోట్లు ఎంత నిష్పత్తిపై కేటాయిస్తున్నారో, మిగతా రాష్ట్రాలకు కూడా అదే విధంగా కేటాయింపు ఇస్తున్నారా అనే ఆలోచన చేస్తే, మిగతా రాష్ట్రాల సంగతి ప్రక్కకు పెడితే మన రాష్ట్రానికి మాత్రం అసలు ఇవ్వడం లేదు. మన ఫ్యాక్టరీ మనకు రావడం లేదని మనవి చేస్తున్నాను. మొన్న ఒక మాగజైన్‌లో చూశాను–కేంద్రప్రభుత్వం చేస్తున్న అప్పులు, 1990 సంవత్సరంలో వాటిపైన మిత్తి కట్టడానికి తిరిగి అప్పు చేయవలసి ఉంటుందని; అంత మిత్తి పెంచుకోవలసిన అవసరం ఏమి ఉంది? ఎన్నో లక్షల డాలర్లు అప్పులు చేస్తున్నారు; ఆ అగత్యం ఎందుకు ఉంది? అది అవకతవక ఫైనాన్సింగు విధానం వల్ల ఏర్పడుతుంది. దీని వల్ల డెఫిసిట్ విధానం గాని, డెట్ ట్రాప్ నుంచి ఇంటర్నల్ గాని, ఎక్స్‌టర్నల్‌గా గాని దూరం చేయడానికి చేస్తున్న ప్రయత్నం ఏమిటి? మేము చేస్తున్నది అంతా మంచిదని, మీరు చేస్తున్న అవకతవకల వల్ల మన రాష్ట్రంపైన, ఇక్కడి ప్రజలపైన భారం పడుతుంది, డి.ఎ. పెంచుతారు. పెంచవద్దు అని అనను, మీరు పెంచిన డి.ఎ. వల్ల రాష్ట్రాలపై అదనపు భారం పడుతుంది. ఇక్కడి వారికి ఇవ్వడం లేదు. మాకు సహాయాన్ని అందచేస్తే బాగుంటుంది.

గృహ నిర్మాణం విషయం తీసుకుంటే, సిమెంట్, స్టీల్ ధరలు పెరగడం వల్ల ప్రభుత్వం మీద అధిక భారం పడుతున్నది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం 8 లక్షల ఇళ్లు నిర్మించింది. ఈ సంవత్సరం కూడా ఒక లక్షా ఏబది వేల ఇళ్లను నిర్మించాలనే ఆలోచన వుంది. ఈ యొక్క స్టీల్, సిమెంట్ ధరల పెరుగుదల వల్ల గృహ నిర్మాణ వ్యయం రూ. 8 వేల నుండి రూ. 12 వేలకు పెంచవలసి వస్తుంది. ప్రభుత్వం మీద యింకా అధిక భారం పడుతుంది. సామాన్య మానవునికి అవసరం అయ్యే బియ్యం, నూనె, పప్పు దినుసుల ధరలు తగ్గించి, మిగతా ధరలను పెంచితే బాగుంటుంది. అప్పుడే సామాన్య ప్రజల మీద పన్నుల భారం పడకుండా, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడడానికి అస్కారం వుంటుంది. సబ్సిడీలను

గ్రాంట్స్‌ను బీద ప్రజలకు యిస్తున్నాము. గత సంవత్సరం కరువు కాటకాలు వచ్చిన దున, వ్యవసాయం నిమిత్తం బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకున్న వ్యవసాయదారుల రుణ మొత్తాలను మాఫీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రిలయన్స్ కంపెనీకి ఎక్సైజ్ డ్యూటీని రూ. 165 కోట్లు తగ్గించింది. కేవలం ఒక్క ఫ్యాక్టరీకే రూ. 165 కోట్ల ఎక్సైజ్ డ్యూటీని కేంద్రప్రభుత్వం తగ్గించి చేయగలిగిందే. దేశంలో వుండే పేద ప్రజల విషయం పట్టించుకునేది లేదా? ఎందుకు చేయడం లేదు? కేంద్ర ప్రభుత్వానికి పేద ప్రజలను బాగు చేసే ఆలోచన లేదు. పెత్తందారీ వ్యవస్థను అభివృద్ధిపరచి, వారికి సహాయం చేయడం వలన వారు ఎలక్షన్స్ ఫండ్స్ యిస్తారు. నిధులను స్విస్ బ్యాంకులలో తమ ఖాతాలలో జమ చేస్తారనే ఆలోచన తప్ప, బీద ప్రజలకు సహాయం చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 70 కోట్ల రుణాలు మొత్తాన్ని మాఫీ చేసిందంటే, అది చాలా గొప్ప విషయం అని మనవి చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో ఈ నాడు హార్స్ పవర్‌కు రూ. 50 పెట్టడం జరిగింది. ఇదివరకు మీటర్ తిరిగినా, తిరగపోయినా వేల కొలది రూపాయల బిల్లు వచ్చేది. భారత దేశ జనాభాలో 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. అటువంటి వారికి సహాయం చేయడం కోసం ఈ విధానం పెట్టడం జరిగింది. భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా, మరెక్కడా లేని విధంగా కర్షక పరిషత్తును ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్ల వ్యవసాయదారులు ఒక సమిష్టి కూటమిగా ఏర్పడి, ఏకమత్యంతో, తమకు ఏ ఏ సదుపాయాలు కావాలో, వాటిని చేసుకొని పండిన పంటకు వారే ధరను నిర్ణయించే అవకాశం ఏర్పడింది. శ్రీ బలరాం జక్కర్, లోక్ సభ స్పీకర్‌గారు మాట్లాడుతూ, "ఇది చాలా చక్కని ఆలోచన. భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా శ్రీ రామారావు గారు ఈ విధంగా చేసినందుకు ధన్యవాదాలు" అని చెప్పారు. ఈ విధంగా పేదలకు సహాయం చేస్తూవుంటే, రాష్ట్రంలో అభివృద్ధి జరుగలేదు అనడం సోచనీయమని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అవకతవక పనులను గురించి, అందువల్ల మనకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి ఎలుగెత్తి చాటాలని కూడా మనవి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలను తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు :— అధ్యక్షా, గవర్నర్ గారి ఉపన్యాసానికి ధన్యవాదాలను తెలిపే తీర్మానాన్ని నేను సెకండ్ చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో చేసిన ప్రగతిగురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కువ ప్రగతిని సాధించిన విషయం మీ అందరికీ తెలుసు. తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికయి అధికారంలోకి వచ్చినప్పటి నుండి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు వుండాలనీ, రాష్ట్రాలు పటిష్టంగా వుంటేనే కేంద్రం పటిష్టంగా వుంటుందనీ, అందుకోరకు ప్రయత్నం చేస్తూ వచ్చింది. గవర్నర్ గారు గత ఆగస్టులో తమ ప్రసంగంలో, రాష్ట్రాలు బలంగా వుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని [illegible]

నాటి పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. 'సర్కారియా' కమీషన్ రిపోర్టులో కూడా రాష్ట్రాలకు సరియగు అధికారాలు వుండాలని పొందుపరచడం జరిగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఆనాటి పరిస్థితి చూసుకుంటే, ఫైనాన్షియల్ మ్యాటర్స్ విషయంలో, రాష్ట్రాల యొక్క టర్నల్ రిసోర్సెస్ విషయంలో 80 శాతం రాష్ట్రానికి, 20 శాతం కేంద్రానికి వుండేది. ఈ నాటి పరిస్థితిని చూసినట్లయితే 20 శాతం రాష్ట్రాలకు, మరలు యిస్తూ 80 శాతం వనరులను కేంద్రం తన చేతిలో వుంచుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిలో ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందా అని అడుగుతున్నాను. ఈ యొక్క 2 సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనా కాలంలోను, కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక వనరులు సరిగ్గా అందక పోయినప్పటికీ, ప్రకృతి వైపరీత్యాలు వున్నప్పటికీ, ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు జరుపుతోందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

సాంఘిక సంక్షేమం విషయం తీసుకుంటే 1980-81 సంవత్సరంలో సాంఘిక సంక్షేమానికి రూ. 60 కోట్లు ప్లాన్ బడ్జెట్‌లో వుండగా, ఈనాడు రూ. 280 కోట్ల వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదంటే, ఇంతకంటే ఏ ప్రభుత్వమైనా పేద ప్రజానీకానికి ఏమీ చేయలేరనేది గమనించవలసి వుంటుంది. రాష్ట్రంలో వుండే హరిజనులందరికీ, తమ భూములను సస్యశ్యామలం చేసుకోవడం కోసం, ఇరిగేషన్ వెల్స్‌ను ఎనర్జయిజ్ చేసి ప్రభుత్వం హరిజనులకు అప్పచెబుతున్నది. ఏ ప్రభుత్వమైనా హరిజనులకు ఇంతకంటే ఎక్కువ సంక్షేమం చేయగలదా అనేది ఆలోచించవలసి వుంటుంది. ఏ రాష్ట్రంలో కూడా చేపట్టనటువంటి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టి, అమలు చేస్తున్నది. అన్నిరకాల ఎన్నికలలోను, ప్రజల అండదండలతో విజయాన్ని ఈ ప్రభుత్వం సాధిస్తున్నది అంటే, ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు అభినందించి, ఆమోదించారనే దానికి నిదర్శనం అని తమద్వారా మనవి చేస్తున్నాను.

ఈ నాడు పంచాయతీ రాజ్య వ్యవస్థలో రాష్ట్రం మొత్తం మీద, గ్రామ స్థాయిలో ఎన్నికలు జరిపి, తెలుగుదేశం ప్రజాస్వామ్య సిద్ధాంతాలను నమ్ముతుందని అందరికీ తెలియపరచడం జరిగింది. ఏ కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో కూడా గత 12 సంవత్సరాలుగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపకపోగా, తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలను జరిపి గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యమును పునరుద్ధరించిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డాక్టర్ వై. యస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) :— ఆ ఎన్నికలలో ఎంత మంది ప్రజానీకం చనిపోయారో కూడా చెప్పండి.

శ్రీ కె. ఎర్రన్‌నాయుడు:— కొన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో గత 12 సంవత్సరాలుగా, కో ఆపరేటివ్ సంస్థలకు, పంచాయతీ రాజ్ సంస్థలకు ఎన్నికలు జరపలేదంటే, ఆ పార్టీకి ప్రజాస్వామ్య విలువల పట్ల విశ్వాసం లేక పోవడానికి నిదర్శనమని మనవి చేస్తున్నాను. సర్కారియా కమీషన్

రికమెండేషన్స్ ప్రకారం ఏ రాష్ట్రానికైనా గవర్నర్‌ను నియమించేటప్పుడు రాజకీయాలతో ప్రమేయం లేని వ్యక్తిని గవర్నర్‌గా నియమించవలసి వుంటుంది. కానీ సర్కారియా కమీషన్ రిపోర్టు తరువాత కూడా గవర్నర్ల నియామకం ఎలా జరుగుతోందనేది గమనించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రాల అభివృద్ధిని సాధించాలంటే, గవర్నర్లు ఏ విధంగా వుండాలో, ఏ పార్టీకి సంబంధించిన వారుగా కాకుండా, రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పడే విధంగా వుండే విధంగా వ్యవస్థ వుండాలని సర్కారియా కమీషన్ కోరినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తోందో మీరంతా గమనించవలసిందిగా కోరుతున్నాను.

ఫైనాన్షియల్ మ్యాటర్స్ విషయంలో ఏదైనా ఒక రాష్ట్రం వరుసగా నాలుగు సంవత్సరాలు కరువు కాటకాలకు గురి అయినట్లయితే కావలసిన డబ్బును కేంద్ర ప్రభుత్వమే యివ్వాలని సర్కారియా కమీషన్ స్పష్టంగా చెప్పినప్పటికీ, మన రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా మన రాష్ట్రం కరువు కాటకాలతో బాధపడుతూ వుంటే, రూ. 546 కోట్లు కావలసిందిగా కోరగా, రూ. 78 కోట్లు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, పేద ప్రజలకు సహాయం చేయాలంటే వీలు పడుతుందా? కేంద్రం వారు సీలింగ్‌ను ఫిక్స్ చేసి రూ. 57 కోట్లను 81—8 88లోగా ఖర్చు చేయండని అంటున్నారు. సీలింగ్ డబ్బును గత పరి ప్లాన్ డబ్బు నుండి కట్ చేస్తున్నారు. వోవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలు కూడా లేవు. ఇంతకు ముందు వోవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలు వుండేవి. ఆ సౌకర్యాలను కూడా తీసివేసి కేంద్రం, రాష్ట్రాలకు అన్యాయం చేస్తూ వుంది. ఇలాంటి పరిస్థితులలో ఏ రాష్ట్రమైనా పురోభివృద్ధిని సాధిస్తుందా? రాష్ట్రాలు బలహీన పడితే దేశం బలహీనపడుతుంది. తద్వారా 60 కోట్ల భారతీయులకు నష్టం కలుగుతుంది. 1951వ సంవత్సరంలో మాదిరిగా, కేంద్ర రాష్ట్ర సంబంధాలు వుండాలని, అప్పటి ప్రధాన మంత్రులు కేంద్ర రాష్ట్రముల మధ్య విచక్షణ లేకుండా ఏ విధంగా చేశారో, ఆ విధంగా నేడు కూడా పరిపాలన సాగితే భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా వుండి ముందంజ వేయడానికి అవకాశం కలుగుతుంది. సర్కారియా కమీషన్ తాలూకు ఆశయాలను కేంద్ర ప్రభుత్వం తప్పకుండా పాటించి, రాష్ట్రాలకు విచక్షణ చూపకుండా, నిధులను మంజూరు చేయాలి. కేంద్ర ప్రభుత్వం వేసే డైరెక్టు, ఇన్ డైరెక్టు ట్యాక్సెస్‌లో మన రాష్ట్రమునకు కూడా వాటా రావలసి వుంటుంది. అందువల్ల అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ క్రింద రూ. 2,900 కోట్లు తీసుకున్నదే కాకుండా, పెట్రోలియం, సిమెంట్, తదితర గూడ్స్ ధరలు పెంచి, రాష్ట్రానికి ఒక్క పైసా వాటా కూడా రాకుండా దొడ్డి దారిని కేంద్రం పన్నులు వేసుకుంటూ పోతే రాష్ట్రాలు అనుకున్న కార్యక్రమాలను చేపట్టగలవా? మన రాష్ట్రంలోని 6 కోట్ల ప్రజానీకం కూడా డబ్బు కడుతున్నారు. కేంద్రం దొడ్డి దారిన ట్యాక్స్‌లు వేస్తూ, రాష్ట్రానికి రావలసిన వాటా యివ్వకుండా ఇబ్బంది పెడుతున్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సిమెంట్ ధర పెరిగింది. హౌసింగు విషయంలో సిమెంట్ ధర పెరగడం వల్ల వ్యయం రూ. 8 వేల నుండి

రూ. 10 వేల గాకా పెరుగుతుంది అంగన్‌వాడీల "గ్రామీణ" స్కీమ్ క్రియలో రూ. 10,000కు పెంచే విషయం ప్రభుత్వం ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. 12-20 p.m ఈ విధంగా దొడ్డిదారిన టాక్సులు వేసి [illegible] ఇబ్బందులు పడుతున్నారు. డైరెక్టుగా టాక్సులు వేసి [illegible] మనకు రావడానికి అవకాశం ఎప్పుడి ఉండదని మనవి చేస్తున్నాను. ముఖ్యముగా ఈ రోజు భారత దేశములో ఎక్కడా లేనటువంటిది, రైతుల సంక్షేమానికి ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని తలపెట్టింది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కర్షక పరిషత్ అనేది భారత దేశములో మొట్టమొదటి సారిగా రైతులు తను పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించుకునేందుకు, వారికి ఏ సీజన్లలో ఏమి పండించాలి, ఎరువులు కావాలి అని సకాలంలో నిర్ణయించుకోడానికి రైతు ప్రతినిధుల ద్వారా మెంబర్ షిప్ ద్వారా ఏర్పాటు చేసిన వ్యవస్థ భారత దేశములో ఎక్కడా లేదు, అది తెలుగు దేశం ప్రభుత్వ ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఎన్. టి. రామారావుగారి అధ్వర్యములో కర్షక పరిషత్ ఏర్పాటు జరిగింది. ఈ ప్రకటన పత్రికలలో వచ్చిన మరునాటి రోజు ప్రధానమంత్రి రాజీవ్ గాంధిగారు హరిత విప్లవం భారత దేశములో రావాలి అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వము మనుగడ సాధించలేదని కర్షక పరిషత్ ప్రారంభోపన్యాసములో బలరాం జాఖర్ గారు చెప్పారు. హరిత విప్లవమే శరణ్యమని దేశ ప్రకటన వచ్చింది కాబట్టి వారు మన కార్యక్రమాలను కాపీ చేస్తున్నారని ఈ విధంగా తెలుగు దేశం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నది అనే దానికి ఇంతకన్నా మంచి నిదర్శనాలు ఏమి కావాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం 1983 లో అధికారానికి వచ్చినప్పుడు సుమారు 20 శాతం పాఠశాలలకు కూడా భవనాలు లేవు. ఈరోజు 80 శాతం వరకు ఆంధ్ర ప్రదేశ్‌లోని పాఠశాలలకు పక్కా భవనాలు కట్టుతున్నాము, ఈ అయిదు సంవత్సరాలలో తెలుగు దేశం ప్రభుత్వమునకు ఈ ఘనత దక్కిందని చెప్పి మనవి చేస్తున్నాను. 1988-89లో ఆపరేషన్ బ్లాక్ బోర్డు స్కీము క్రింద 10 వేల పాఠశాలలకు భవనాలు కట్టుకొనే కార్యక్రమం తీసుకోవడం చూస్తే తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదు అనడం సరియినది కాదని మనవి చేస్తున్నాను. చాలా మంది, అపోజిషన్‌లో ఉన్న వారు కూడా ఎన్నో ప్రభుత్వాలు చూసిన వారు ఈ ప్రభుత్వం బాగానే చేస్తున్నది అని బయట చెప్తారు కాని అసెంబ్లీలో చెప్పరు. ఏదో విమర్శించాలి కదా అని విమర్శిస్తున్నారు. ఏ ప్రభుత్వమైనా పింఛను సౌకర్యాలు ప్రారంభించిందా? ఈరోజు సామాన్య మానవుడికి, కార్మికుడికి ప్రభుత్వం మనియార్డర్ రూపములో పింఛను సౌకర్యం ప్రవేశ పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది కాని వేరే ప్రభుత్వాలకు దక్కిందా అన్నది వారు తమ ఉపన్యాసాలలో చెప్పాలని అడుగుతున్నాను. ఏ రాష్ట్రములో కాని పింఛను సౌకర్యం సామాన్య మానవుడికి కల్పించారా? ఈ సంవత్సరం సెంట్రల్ బడ్జెట్‌లో రు. 7,900 కోట్లు సబ్సిడీస్ క్రింద పొందుపరిస్తే ఆ సబ్సిడీస్ ఎవరికి వెడుతున్నాయి అని ప్రశ్నిస్తున్నాను. ఈరోజు ఎక్స్‌పోర్ట్ ఎవరైతే ప్రమోట్ చేస్తున్నారో వారికి సబ్సిడీలు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఎక్స్‌పోర్ట్ [illegible]

ప్రమోట్ చేస్తున్నారు అంటే టాటాస్ బిర్లాస్, కాబట్టి వారికి ఈ రూ. 7,900 కోట్లు పెడుతోంది. కాని తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్నది ఏమిటంటే గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్య రేఖకు అడుగున ఉన్న వారికి సబ్సిడీ వెళ్ళే రూపముగా చేస్తూ సబ్సిడీ వారికి వెళ్ళేలా చూస్తోంది కాని, టాటాస్‌కి, బిర్లాస్‌కి వెళ్ళడం లేదు. మరి తెలుగు దేశం ప్రభుత్వం సబ్సిడీలకు డబ్బు వెచ్చించినందు వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసింది అని ఈరోజు చాలా మంది చెపుతున్నారు అంటే అది పొరపాటు. కేంద్ర ప్రభుత్వం రూ. 7,900 కోట్లు సబ్సిడీలు పెడితే ఈ రోజు రూ. 7 వేల కోట్లు ఫుడ్ మీద, రూ. 300 కోట్లు ఫెర్టిలైజర్ మీద అన్నారు. మరి ఎవరికి పోతున్నాయి అంటే పెద్ద వారికే. పెద్దవాడు ఇంకా పెద్దవాడు అవుతున్నాడు. సామాన్య మానవులకు ఎవరికి సబ్సిడీ అందడం లేదు. తెలుగు దేశం ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు గ్రామీణ ప్రాంతాలలో ఉంటే ప్రజానీకానికి చేరుతూ ఉంటే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు టాటాస్‌కి, బిర్లాస్‌కి చేరుతున్నాయి. కోట్ల కోట్ల రూపాయలు వారు స్విస్ బ్యాంకులలో వేసుకోడానికి ఉపయోగపడుతున్నాయి కాని సామాన్య మానవుడికి రావడం లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ రోజు అగ్రికల్చర్ రైతులకు పవర్ టారిఫ్ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఫెర్టిలైజర్ టారిఫ్ ఇస్తోంది. ఈ రోజు ఫెర్టిలైజర్ టారిఫ్ ఇచ్చి ఫుడ్ ప్రొడక్షన్ ఇంప్రూవ్ చేయడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు రైతుకు హెచ్.పి. మకము చాలా తక్కువ రేటు పెట్టి రాష్ట్రములో ఫుడ్ ప్రొడక్షన్ ఎక్కువ చేయడానికి గత మూడు సంవత్సరాల నుంచి మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న సంగతి గౌరవసభ్యులందరికి తెలుసు. కాబట్టి ఏ రాష్ట్రములో అయినా పవర్ టారిఫ్ ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా సరే దానిని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా భరించాలి. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఉత్పత్తి అయ్యే మేగ్జిమమ్ ఫుడ్‌గ్రెయిన్స్ మీద భారత దేశంలోని ప్రజలందరు ఆధారపడుతున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ తాలూకా రాబడి, దాని తాలూకు ప్రతిఫలం దేశములో 70 కోట్ల ప్రజలు అనుభవిస్తున్నాము కాబట్టి ఇటువంటి టారిఫ్స్ ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా సరే కేంద్ర ప్రభుత్వం ఆ రెమ్యూనరేషన్ డబ్బు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని మీ ద్వారా సభాముఖంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ విధంగా మరి అందరు కలిసికట్టుగా ఉండి రాష్ట్రాలను పటిష్టవంతము చేసి దేశాన్ని పటిష్టవంతము చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది, ఇందులో పక్షపాత ధోరణి అవలంభించవలసిన విధానం లేకుండా ఉండాలి. ఈ రోజు ప్రతి ఒక ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ పార్టీలో ఉన్నారు అభివృద్ధి కార్యక్రమాల విషయములో రాష్ట్రాలకు విచక్షణ చూపకుండా, ఈ విధంగా సవతితల్లి ప్రేమ చూపకుండా కార్యక్రమాలను చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను.

మరి ముఖ్యముగా నెల్లూరు జిల్లాలో సైక్లోన్స్ వచ్చాయి. 119 మనుష్యులు చనిపోయారు. రూ 188 కోట్లు సైక్లోన్ డామేజెస్ క్రింద నష్టం

జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి నాలుగు కోట్ల విజ్ఞాపన పత్రాలు సమర్పిస్తే సీలింగు పెట్టి రూ. 11 కోట్లు ఇచ్చారు. రూ. 11 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సైక్లోన్ డేమేజస్ నిర్మాణానికి ఎలా సాధ్యమవుతుంది అని చెప్పి సభ్యులందరికి మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి సైక్లోన్ బాధితులకు ఎక్కువ పరిహారం అన్ని రకాలుగా ఇచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఈ రోజు చేపట్టి నిర్వహణ చేస్తున్నాను. మనకు సెంట్రల్ గ్రాంట్ చాలా తక్కువగా ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ఆర్థిక వనరులతో ప్రజల నుంచి ఎటువంటి పన్నులు విధించకుండా ఈ రోజు కార్యక్రమాలు చేస్తున్నది ఈ రోజు గుంటూరు, ప్రకాశం జిల్లాలలో పత్తి రైతులు రూ. 600 కోట్లు నష్టపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చాలా మంది సభ్యులు అంటే ముఖ్యమంత్రిగారు వెంటనే ఆ ప్రాంతాలు పర్యటించి తెలుగు దేశం ప్రభుత్వం వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో పత్తి రైతులకు వడ్డీ మాఫీ చేసి, మారిటోరియమ్ ప్రకటించిన సంగతి పత్రికలలో చూశాము. అయితే వాణిజ్య బ్యాంకులు రాయితీలు ఇవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం కలుగచేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పి కొన్ని రికమండేషన్స్ చేశాము. ఆ రికమండేషన్స్ కేంద్ర ప్రభుత్వం ఆమోదించి గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని పత్తి రైతులను ఆదుకొనే దానికి గౌరవ ప్రతిపక్ష సభ్యులందరు కృషి చేస్తే పత్తి రైతులను ఆదుకొనే దానికి ప్రయత్నం చేయగలుగుతామని చెప్పి కూడా మనవి చేస్తున్నాను. వారు రైతులకు వడ్డీ తగ్గించామని చెప్పి గొప్పలు చెపుతున్నారు. 12 శాతం నుంచి 10.5 శాతం తగ్గించామని చెపుతున్నారు. కాని మనం ఈ రోజు కోఆపరేటివ్ వ్యవస్థలో తీర్చుకొనే రైతులకు 6 శాతానికే అప్పులు వసూలు చేస్తున్నాము అంటే మనము చేసిన నిర్ణయాలు గొప్పవా, లేక కేంద్ర ప్రభుత్వం వారు 12 నుంచి 10.5 శాతం తగ్గించామని గొప్పలు చెప్పుకోవడం గొప్పా అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. మరి ఈ తీర్మానాన్ని బలపరచడానికి నాకు అవకాశం ఇచ్చిన గౌరవ సభాపతిగారికి, ప్రభుత్వానికి, అందరికి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- అధ్యక్షా, డెమొక్రసీ- ప్రజా ప్రభుత్వం లేని నటువంటి వారు, అందరికి తెలిసినటువంటి విషయం ఏమిటంటే ఈ గవర్నర్ యొక్క అడ్రసు it will be drafted and approved by the Cabinet—read by the Governor. ఇది గవర్నమెంట్ పాలసీ— పట్టికగా ఉంటుంది. దీని డీటేల్డ్‌గా చూస్తే నాకు అర్థమయింది ఏమిటంటే, ఇది ఒక్క మాటలో చెప్పాలంటే జూట్ కా పలందా, తెలుగులో చెప్పాలంటే అబద్ధాల పట్టిక. మరి ఇంగ్లీషులో చెప్పాలంటే ఫాల్స్ ప్రామిసెస్. ఇవన్నీ ఇందులో కనిపిస్తున్నాయి. రాష్ట్రములో అయినా కూడా ప్రభుత్వాలు మారవచ్చు, లీడర్స్ మారవచ్చు కాని ప్రజలు మాత్రం ఎల్లప్పుడు ఉండే వారు. ప్రజల శ్రేయస్సు, వారి యొక్క అభివృద్ధి విషయములో చూస్తే మిత్రులు చంద్రశేఖర్ గారు సైరంధ్ర చేసినటువంటి గౌరవసభ్యులు గాని వారిని ప్రార్థిస్తున్నాను...

మంచిగా ఉండేది అసెంబ్లీ కంటే అని నాకు అనిపిస్తోంది. ఎందుకంటే గవర్నరు అడ్రెస్ మీద కాకుండా కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ కాని వారి ఉదాశీనతనం కాని, అప్పుల మీద ఇంటరెస్టు కాని చూస్తే 'క్యోమ్ కాజీ దుబ్లేతో సహర్ కా అందేశా' అన్న పరిస్థితి కనిపించింది. ముఖ్యముగా నేను కోరేది ఏమిటంటే మన రాష్ట్రం అభివృద్ధి కావాలంటె నీరు, ఎలక్ట్రిసిటీ రెండూ కావాలి. కమ్యూనిజమ్ అంటె ఎలక్ట్రిసిటీ ప్లస్ హార్డ్ వర్కింగ్ అని చెప్పి లెనిన్ గారు చెప్పారు. మరి మన రాష్ట్రములో చూస్తే ఇరిగేషన్ కాని, ఎలక్ట్రిసిటీ కాని చూస్తే వ్యవసాయం లేక ఇండస్ట్రీ ఈ రెండింటి మీదనే ఆధారపడి ఉన్నాయి. మనం ఎట్లా ఖర్చు చేస్తున్నాను, ఎట్లా సదుపాయాలు చేస్తున్నాము అనేది అంచనా వేసి చూసుకుంటే; లెక్కలు వేస్తే— గత 5 సంవత్సరాల లెక్కలు పరిశీలించినట్లయితే ఈ రాష్ట్రాన్ని తప్పు దోవ పట్టించి, రాష్ట్రాన్ని సర్వ విధాలా నాశనం చేసేందుకు ప్రభుత్వం పూనుకొంటున్నదని మనవి చేస్తున్నాను. ఆ విషయం అంకెల ద్వారా తెలియ చేస్తాను. 12-30 p.m.

1981–82లో ఇరిగేషన్ కోసం ప్లాన్ బడ్జెట్‌లో 75.6 శాతం కేటాయించాము. 1982-83 లో ఇరిగేషన్ కోసం 67.93 శాతం, 1983–84 లో కేవలం 47 శాతం, 1984–85 లో 44.44 శాతం మాత్రమే కేటాయింపులు చేయడం జరిగింది. అదే 1985-86 సంవత్సరం వచ్చే సరికి 45.1 శాతం మాత్రమే అయింది. అదేవిధంగా ఎలక్ట్రిసిటీలో 1982-83 లో 24.53 శాతం, 1983–84 లో 15.49 శాతం, 1984-85 లో 13.33 శాతం, 1985-86 లో 12.31 శాతంగా కేటాయింపులున్నాయి. దీనిని బట్టి చూస్తే ఎలక్ట్రిసిటీకి, ఇరిగేషన్‌కు ప్రధానమయిన రంగాలయినప్పటికి అవసరమైన ప్రాధాన్యత నిధుల మంజూరు విషయంలో కనిపించడం లేదనిపిస్తోంది. ప్లాన్ బడ్జెట్‌కి ప్రాధాన్యత ఇవ్వకుండా, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచుకోడం వల్ల రాష్ట్రం వెనుకబడిందని మనవి చేస్తున్నాను. అన్ ఇంట్రప్టెడ్ ఎలక్ట్రిసిటీ రైతులకిస్తున్నామని చెప్పుకోవచ్చు. హైదరాబాదులో నేను 40 సంవత్సరాలుగా ఉంటున్నాను. ఎలక్ట్రిసిటీ ఉదయం 3 గంటలు సాయంత్రం 2 గంటలు కట్ చేయడం ఎప్పుడూ జరగలేదని చెప్పాలి. ఇక గ్రామాలలో అయితే రెండు, మూడు గంటలు కూడా కంటిన్యూస్‌గా కరెంటు రావడం లేదు. సెంట్రల్ గవర్నమెంటు సవతి తల్లి ప్రేమ చూపుతోంది అని మాట్లాడే గౌరవ సభ్యులకు, ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ తెలియక మాట్లాడుతున్నారని అనిపిస్తుంది. 1981-82 లో ఫుడ్, ఫర్టిలైజర్స్ ఎక్స్‌పోర్ట్స్ సబ్సిడీ అండ్ ఇంట్రెస్టు సబ్సిడీ కలిపి రూ. 108 కోట్లు ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఉండేది. 1986-87 లో 434 కోట్ల రూపాయలు కేంద్ర సబ్సిడీగా పై విషయాలపై ఇచ్చింది. మొత్తం భారత దేశంలో 1986-87లో ఇచ్చింది హైయెస్టు. పర్ కాపిటా విషయం చూస్తే 1981-82 లో చాలా తక్కువగా ఉండేది. 1986-87లో ఆంధ్రప్రదేశ్‌లో పర్ కాపిటా రూ. 75 సబ్సిడీగా ఇవ్వడం జరిగింది. ఆల్ ఇండియా లెవెల్‌లో 56 శాతం మాత్రమే ఉంది. 1981-82 లో ఆంధ్ర ప్రదేశ్‌కు 20 శాతం మాత్రమే ఇచ్చారు. ఇర్రిగేషన్‌కి, ఎలక్ట్రిసిటీకి తగిన

న్యాయం చేయకుండా, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచి, ఎడ్వర్టయిజ్‌మెంట్స్‌కి రూ. 83 కోట్లు పెట్టి, తెలుగు సమాచారానికి రు. 11 కోట్లు ఎండి, బొమ్మలు, ఫూర్తులు అంటూ ఇష్టం వచ్చినట్లు డబ్బు ఖర్చు చేస్తుంటే, ఎలక్ట్రిసిటీకి, ఇరిగేషన్‌కి ఎక్కడి నుంచి వస్తుంది డబ్బు? ముఖ్యమైన ప్రాజెక్ట్స్ ఎన్ని ఉన్నాయి, వాటి వలనే జీవనాధారం ఉంది.

ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుండేది. వారి దృష్టికి ఇవన్నీ తేవాలని అనుకున్నాను. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల విషయంలో......

(శ్రీ అజ్మీర గోవింద నాయక్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె. బాపిరాజు:—స్పీకర్, డెప్యూటీ స్పీకర్ కూడా ఛైర్‌లో లేకుండా......

శ్రీ సి. నర్సిరెడ్డి: అపోజిషన్ లీడర్ మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రిగారు ఉండాలి. లేరు. ఉండవలసిన అవసరం లేదా? ఇంత చక్కగా నడుపుతున్నారా సభను? కనీసం స్పీకర్ కూడా లేరు. ప్యానెల్ స్పీకరుతో సభను నడుపుతూ ఉన్నారంటే ఎవరు ఏం మాట్లాడితే ఏమిటి? చేసేదేమీ లేదు అనా? దీనికి అసెంబ్లీ ఎందుకు? ఎందుకు మాట్లాడాలి. అనవసరం కాదా? గవర్నర్ ఎడ్రస్ వంటి ముఖ్యమైన విషయంపై మాట్లాడుతున్నారు. గవర్నర్ ఎడ్రస్ అంటే గవర్నమెంట్ పాలసీ ప్రభుత్వం ఈ విధంగా పని చేస్తున్నది అని చెప్పడం అది సక్రమంగా ఉందా, లేదా అని సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేప్పుడు సమాధానం చెప్పవలసిన బాధ్యత గల వ్యక్తి లేకపోతే ఎట్లా చెపుతారు? ఎవరో మాట్లాడడంలేదు. అపోజిషన్ లీడర్ మాట్లాడుతున్నారు ఇది చాలా విచారకరం. అసెంబ్లీని చులకన చేసినట్లు కనిపిస్తోంది. అవమానకరం. తమరికి కూడా అవమానకరమే. సక్రమంగా సభను నిర్వహించలేకపోతే తమరికి కూడా భావ్యం కాదు. ఆ విషయం గుర్తుంచుకోండి. దయచేసి సభను ఎడ్‌జర్న్ చేసి ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత....

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానా రెడ్డి):—గౌరవ ప్రతిపక్ష సభ్యులు చెప్పే అన్ని విషయాలు మేము నోట్ చేసుకుంటాము, వాటిని సి.ఎం.కు పంపుతాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:—మంత్రిగారు గమనించడం కాదు. మాకు తెలుసు, వారు అర్థం చేసుకుంటారు. కానీ జవాబు చెప్పవలసింది ముఖ్యమంత్రి. వారు విని అర్థం చేసుకోవాలి. వీరేదో వ్రాసుకొని, చెప్పినంత మాత్రాన కాదు. అది పద్ధతి కాదు. సాంప్రదాయం కాదు. మంచి సాంప్రదాయాన్ని ఎందుకు ప్రక్కన పెడతారు? ఎందుకు ప్రజాస్వామ్యం పేరుతో నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తారు?

ఛైర్మన్:—సరైన జవాబు వచ్చేట్లు చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : జవాబు వస్తుంది. గవర్నర్ మాట్లాడారు. దానిపై సభ్యులు మాట్లాడుతారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతారు. ఏదో చెబుతారు. దాటేస్తారు, అది కాదు కావలసింది.

శ్రీ కె. బాపిరాజు :—ముఖ్యమంత్రి అక్కరలేదు. సభకు ఈ మాత్రం బలం చాలు అని జానారెడ్డిగారు సంతృప్తి పడితే సరే. సభ జరపవచ్చు.

شری ڈی کے سمر سمہا ریڈی :- اب تو جانا اگر اب بھی نہیں جانے تو آپ کو بھی جانا پڑیگا ۔

శ్రీ సి. నర్సిరెడ్డి :—అటు వైపు ఉండే వారు ఇటువైపు రావచ్చు. అది కాదు. కానీ సాంప్రదాయాలు ఎప్పుడూ ఉంటే అందరికీ లాభం ఉంటుంది. సాంప్రదాయాలు కాపాడాలి.

శ్రీ కె జానారెడ్డి :—ప్రతిపక్ష నాయకుడు చెప్పే విషయాలు పర్సంటేజీలతో సహా నోట్ చేసుకుంటాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతారు. ఏదో సమాధానం కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సభలో మనం కొన్ని నిబంధనలను వ్రాసుకొన్నాం. ఈ సభకు కొన్ని శాశ్వతమైన సంప్రదాయాలు వున్నాయి. ట్రెడిషన్స్ వున్నాయి. కన్వెన్షన్స్ వున్నాయి. అత్యవసరమైన సందర్భాలలో ముఖ్యమంత్రిగారు తమ అనుమతి తీసుకొని బయటకు పోతారు. అట్లా బయటకు వెళ్ళి రావచ్చును. గవర్నరుగారి ప్రసంగము ఈనాటి పరిస్థితులలో మౌలికమైన ప్రభుత్వ పాలసీ డాక్యుమెంటు. ప్రజాస్వామ్య యుతముగా చర్చ జరగాలంటే ఇక్కడున్న ప్రముఖులు ఏ విధంగా రియాక్టు అయినారు? ఏ విధంగా విశ్లేషణ చేస్తున్నారు. సోదాహరణముగా ప్రభుత్వానికి వినిపిస్తున్నప్పుడు దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు అనివార్య కారణాలవల్ల బయటకు వెళ్ళి రావడం సహజం. ప్రతిపక్షనాయకులు మాట్లాడేటప్పుడు వారు మధ్య మధ్య వెళ్ళిరావచ్చు అది కాబినెట్ సమిష్టి సహకారముతో చేసుకోవాలి కాని ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేకపోవడం సభకు గౌరవం కాదు. మంత్రులకు బాధ్యత వుంది. అంకెలతో సహా సమాధానం చెబుతారు. ఒక సభ్యుడు చెప్పే విషయాలలోని స్పిరిట్‌ని స్వయంగా వింటే అర్థమవుతుంది కాని వేరేవారు చెప్పినందువల్ల అది రాదు. ముఖ్యమంత్రిగారు దానికి అతీతులు కారు. అది ముఖ్యమంత్రిగారికి మా కోరిక అది తప్పా? ఇది ఒక సాంప్రదాయముగా భావిస్తున్నాము, దీనిని పాటించాలి. దయచేసి ముఖ్యమంత్రిగారు పాల్గొనాలని మీరు ఆదేశించాలి. ప్రతిపక్షనాయకులు తమ ప్రసంగాన్ని వాయిదా వేసుకోవాలని కోరుతున్నాను. సభయొక్క ఆవేదనను ముఖ్యమంత్రిగారికి తెలియచేసి రప్పించాలని కోరుతున్నాను. 12-40 p.m.

శ్రీ కె. జానారెడ్డి :— తగిన సమయములో ముఖ్యమంత్రిగారు ఇక్కడ వుండే విధంగా సమాచారాన్ని అందచేస్తాము. చర్చను కొనసాగించాలని మనవి చేస్తున్నాను. విషయాన్ని అర్థము చేసుకొన్నాము. మీ ద్వారా పొందిన స్పందనను ముఖ్యమంత్రిగారు పొందేవిధంగా చేస్తామని మనవి చేస్తున్నాను.

("మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానములో ఉన్నారు")

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— గవర్నరుగారి ప్రసంగమునేది గవర్నమెంటు పాలసీ. ఈ పాలసీ మీద చర్చ జరిగేటప్పుడు ముఖ్యమంత్రిగారు ఇక్కడ వుండి సమాధానం చెప్పవలసి వుంటుంది. బడ్జెట్ మీద చర్చ జరిగినపుడు ఆర్థిక మంత్రి గారు వుంటారు. డిమాండ్స్ మీద చర్చ జరిగేటప్పుడు సంబంధిత మంత్రులు వుంటారు ఈ సందర్భములో వుండి సమాధానం చెబుతారు. వారు వుండి వివరించడం మంచి సంప్రదాయము దాని వల్ల ప్రభుత్వం యొక్క లోపాలను అర్థము చేసుకొనడానికి వీలవుతుంది. ఇతరులకు మంచి చెడ్డలు వివరించడానికి వీలవుతుంది. ముఖ్యమంత్రిగారు ఇక్కడకు వచ్చేవిధంగా తెలియచేస్తే మంచిది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు రావాలని మీరు చెప్పిన అభిప్రాయంపైన జానారెడ్డిగారు చెప్పారు. గౌరవ సభ్యులు తమ ఆవేదనను తెలియపరచడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి .— సభను కించపరుస్తున్నారు. సభా సాంప్రదాయాన్ని దాటవేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు యిక్కడ వుండి తీరాలి. సభ్యులు చెప్పిన దానికి సరిగా సమాధానము చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారి పైన వుంది. ఆ బాధ్యతను విస్మరించడం సరియైన పద్ధతి కాదు సమాధానము చెబుతారని సంప్రదాయాన్ని ప్రక్కకు నెట్టివేయడం సరియైనది కాదు. ముఖ్యమంత్రిగారు సభకు రావాలి. అప్పుడు ప్రతిపక్షనాయకులు మాట్లాడాలి. దీనిని ప్రక్కకు నెట్టి వేయడం న్యాయం కాదు. అధ్యక్షులుగా మిమ్ములను కించపరచినట్లు వుంది. సంప్రదాయాలను గౌరవించడం మీ మీద వుంది, దానిని ప్రక్కకునెట్టుతున్నారు. అంతే ఏ విధంగా ఆలోచిస్తారో తెలియదు. గవర్నరుగారి ప్రసంగం మీద జరిగిన చర్చకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—గవర్నరుగారి ఉపన్యాసానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానము మీద చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేకపోతే నేను ఎందుకు మాట్లాడాలి? ఈ సందర్భములోనే ముఖ్యమంత్రిగారు సమాధాన మిస్తారని రాజేశ్వరరావుగారు చెప్పినది వాస్తవము. ఇప్పుడు వారు ఇక్కడ వుండకుండాపోతే మేమంతా నిశ్శబ్దంగా వుంటాము.

శ్రీ కె. జానారెడ్డి :— సభ్యులకు మనవి చేశాను. అనుకోకుండా ఇతర కార్యక్రమాల మీద ముఖ్యమంత్రిగారు వెళ్లారు.

శ్రీ కె. బాపిరాజు .—అనుకోకుండా ఏమిటి?

శ్రీ కె. జానా రెడ్డి :—గౌరవ సభ్యులు నా విజ్ఞప్తిని విన్పించుకోవలసిన అవసరం వుంది వారు ప్రస్తుతం ఇక్కడ లేరు. ప్రతిపక్షనాయకులు మాట్లాడు తున్నప్పుడు ముఖ్యమంత్రిగారు వుండాలని కోరుతున్న దృష్ట్యా ఇతర సభ్యులకు అవకాశమిచ్చి, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ప్రతిపక్షనాయకులు మాట్లాడ వచ్చునని నా సలహా.

శ్రీ కె. బాపిరాజు :—అంతవరకు 15 నిముషాలు సభను వాయిదా వేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేనపుడు వచ్చేవరకు సభను వాయిదా వేయడమనే సాంప్రదాయముంది. వారు సభకు వచ్చేవరకు వాయిదా వేయడం న్యాయం. దీని ప్రాముఖ్యతను గమనించవలసిన అవసరం వుంది. సభ యొక్క సంప్రదాయాన్ని కాపాడాలి. ఈ సభ విలువలను కాపాడాలి. గౌరవాన్ని కాపాడాలి. అంటే సభను వాయిదా వేసి వారు వచ్చిన తరువాత ప్రారంభిస్తే ఉచితంగా ఉంటుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నేను నా ఉపన్యాసమును స్టార్ట్ చేసినపుడు ముఖ్యమంత్రిగారు తన చాంబర్ లో వుండివుండవచ్చు. 10 నిముషాలు ఆలస్యమయినా వస్తారు అనుకొని స్టార్ట్ చేశాను. ఆయన రాకపోతే నేను మాట్లాడి ఏమి లాభము ? వారికి పని వుందంటే మాకు పని లేకనుకొంటే నిజము కాదు. దీనిని గౌరవించవలసిన బాధ్యత మీ మీద వుంది. మీకంటే ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రిగారి మీద ఉంటుంది. ఎంత సేపైనా పూరికే కూర్చొంటాము కాని మేమెవ్వరము మాట్లాడము.

Minister for Excise (Sri P. Ashok Gajapathi Raju) —Sir, with your kind permission let me mention that as far as I understand it, it is a collective responsibility of all. I have been only, for a very short time of 10 years, as a Member and lots of Government have changed but we are not following this policy....

శ్రీ కె. బాపిరాజు :— ఈ విధంగా ముఖ్యమంత్రులు ఎప్పుడూ ఆబ్సెంట్ కావడం జరగలేదు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—సమిష్టి బాధ్యత అనేది అందరికీ తెలుసు. గవర్నరుగారి ఉపన్యాసముపైన జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నారు. ఇతర ప్రతిపక్షనాయకులు మాట్లాడుతారు. ఆర్థిక సంక్షోభము, ఇతర ప్రాముఖ్యత గల విషయాల పైన మాట్లాడతున్నపుడు ముఖ్యమంత్రిగారు ఇక్కడ వుండవలసివుంటుంది. సమిష్టి బాధ్యత వుందని తెలుసు ఇది మంచి సంప్రదాయం కాదు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ వుండి సమాధానం చెప్పవలసివుంటుంది.

12-50 p.m.

డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి :— ఒక హీరో మిగిలిన వారంతా జీరోలు వున్నప్పుడు సమిష్టి బాధ్యత ఎలా అవుతుంది ?

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. జానారెడ్డి :—మేము మా బాధ్యతను నెరవేర్చడానికి సిద్ధంగా వున్నాము. సభ్యులు చెప్పే విషయాలను మేము సాకల్యంగా అర్థం చేసుకుంటాము. బాధ్యత స్వీకరించి మేము ముఖ్యమంత్రిగారికి మీరు మాట్లాడిన విషయాలను తెల్పుతాము అని మేము చెబుతున్నప్పుడు సభ్యులు ఇంతగా పట్టు పట్టటం సరైనది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. సభ్యులను ప్రసంగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : మాకు అందేసిన బులిటెన్ చూస్తుంటే ముఖ్యమంత్రిగారు ఇక సభకు వచ్చే సూచనలు కన్పించడం లేదు ముఖ్యమంత్రిగారు సభకు వస్తారో, రారో స్పష్టంగా క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—మీకు అందచేసిన బులెటెన్ ప్రశ్నలకు సంబంధించినది.

శ్రీ కె. జానారెడ్డి :—ఇప్పుడే ముఖ్యమంత్రిగారికి టెలిఫోన్ చేసి తెలియ చేస్తాము. వారు వచ్చేలోపుగా ప్రసంగం ప్రారంభిస్తే బాగుంటుంది, ముఖ్యమంత్రిగారు ఇప్పుడే వస్తారు. వారు వచ్చేవరకూ సభ ను వాయిదా వేయకుండా సభను కొనసాగిస్తే మంచిది, మా చిన్న కోర్కెను మన్నించండి.

(నో, నో అని ప్రతిపక్షం గుండి)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :—టెలిఫోన్‌లో అందుబాటులో వుండి, ఇప్పుడే రాగలిగినంత దగ్గర్లో వున్న ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాతనే సభను నడపండి. అంతవరకూ వాయిదా వేయండి

(యింటరప్షన్స్)

శ్రీ కె. జానారెడ్డి :—పదే పదే కోరుతున్నాను. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు వస్తారు. అంతవరకు వాయిదా వేయవలసిన అవసరం లేదు. బాగారెడ్డిగారు మాట్లాడటం ప్రారంభిస్తే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ముఖ్యమంత్రి వచ్చేలోపు అధికారపక్షం నుండి ఎవరైనా మాట్లాడతారు....

శ్రీ యం. బాగారెడ్డి :—ఇది రాంగ్ ప్రిసిడెంట్ అవుతుంది. అపోజిషన్ వారికి వాకౌట్ చేసే దానికి అవకాశం కల్పిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— జానారెడ్డిగారు చెప్పారు — మిగతా వారు మాట్లాడనివ్వండి అని చెప్పారు. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మీరు మాట్లాడండి.

Sri D. K Samarasimha Reddy:— Do not set a bad precedent. It is not the proper procedure. With due respect to the Chair I express my regret for expressing sorry for the way how the Deputy Speaker has expressed. Do not set bad precedents. I also express sorry for their conduct.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ముఖ్యమంత్రిగారిని పిలుస్తున్నాం, టెలిఫోన్‌లో చెబుతామన్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—అధ్యక్షా, బడ్జెటు స్పీచు సందర్భములో గాని, ఏదైనా డిబేట్ సందర్భములో గాని పార్లమెంటరీ డెమొక్రసీలో అనేకానేక సాంప్రదాయాలు వున్నవి. ప్రతిపక్షనాయకులు మాట్లాడిన తరువాత ప్రతిపక్షసభ్యులు మాట్లాడిన తరువాత మధ్య మధ్యలో అనుకుంటే మీరు అవకాశం కల్పిస్తే మిగతా వారికి అవకాశం వుండాలి. ముఖ్యమంత్రి గారు లేని అయినా ఉపన్యాసం కొనసాగించాలని చెబితే ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు వున్న సాంప్రదాయాలను మేము వదులుకో దలచుకోలేదు. జానారెడ్డిగారికి ముఖ్యమంత్రి గారి పట్ల గాని, మిగతా వారి పట్ల గాని నమ్మకం లేక కాదు, లేకపోతే మీ మీద విశ్వాసం లేక కాదు. గవర్నరు ప్రసంగం ప్రధానమైనదని పత్రికలలో వ్యాఖ్యానాలు చేసిన తరువాత దాని మీద చర్చ ప్రారంభం చేసినప్పుడు రాష్ట్రవ్యాపితంగా అందరి దృష్టిని ఆకర్షించే ప్రధానమైన చర్చ ప్రారంభమైనప్పుడు, ముఖ్యమంత్రిగారు స్వయంగా సమాధానం చెప్పవలసిన బాధ్యత వున్నప్పుడు వారు వుండాలి. వారికి వేరే ఏ కార్యక్రమం లేదు. ఏదైనా కార్యక్రమం వుంటే ఫలానా టైములో నేను వుండను అని బి. ఎ. సి. లో చెప్పేవారు, అలా చెప్ప లేదు. మంత్రుల సమిష్టి బాధ్యత పట్ల మిగతా వారి పట్ల ఏ మాత్రము అగౌరవం లేదు. సభ్యుల మీద, మంత్రుల మీద విశ్వాసం వుంది. పార్లమెంటరీ డెమొక్రసీ సాంప్రదాయాలకు విఘాతం కలుగుతుందనే పట్టుదలతో వున్నాము. ఇది సాధ్యం కాదు, అందుచేత ముఖ్యమంత్రి గారిని పిలిపించండి, చర్చ ప్రారంభించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. జానారెడ్డి — ముఖ్యమంత్రిగారు వచ్చే వరకు ముందుకు పోము అంటే ప్రజాస్వామ్యానికి మంచిది కాదనుకుంటాను. ముందు ఉపన్యాసం ప్రారంభించండి. మూడు నాలుగు నిమిషాలలో నేను వెళ్ళి తీసుకు వస్తాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు :— ప్రధానమంత్రిగారు ఢిల్లీలో వుండి పార్లమెంటుకు రాని సంఘటనలు వున్నవి. ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదనేది కాదు. గౌరవ సభ్యులు పట్టుదలతో వుండకుండా హుందాతనంగా ఉపన్యాసాన్ని మొదలు పెడితే బాగుంటుంది.

డాక్టర్ యం. పి. మైసూర రెడ్డి (కమలాపురం) :—తెలుగు దేశము ప్రభుత్వం ఉన్నత విలువలను కాపాడుతుందని రాజ్యానికి వచ్చింది. మన రాజ్యాంగం ప్రకారము ఏ ప్రభుత్వమైనా ఆ విలువలను కాపాడాలి. ఈ శాసన సభ చట్టాలను చేయడానికి, ప్రజా సమస్యలను ప్రతిబింబించ చేయడానికి ఏర్పాటు చేయబడింది. దీనికి వారు జవాబు యివ్వవలసిన అవసరం, స్పందించవలసిన అవసరం వుంది. అటువంటి సభను అత్యంత తక్కువ కాలము నిర్వహించి చేస్తున్న కార్యక్రమము అందరికి తెలుసు. ఈ కుదించబడిన దానికైనా ముఖ్యమంత్రి గారు హాజరు అయితే బాగుంటుంది. వారు హాజరు కాలేదు. గ్రామసీమలలో గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగింది,

అక్కడి ప్రెసిడెంట్లు ఒక ప్రమాణికం నిలబెట్టారు. ఎక్కడ మీటింగు జరిగి నప్పటికీ యింటికి యింటికి కంకణము తీసుకుంటారు.

శ్రీ కె. జానారెడ్డి: ఇది అంగీకృతమైన విషయంగాదు. ఆవేశాలను పెంచే విషయము. ముఖ్యమంత్రిగారు పనులు చేస్తారు. సభ మీద గౌరవం వుంది, మీ అందరి మీద గౌరవం వుంది వెంటనే ఉపన్యాసం ప్రారంభిస్తే బాగుంటుంది. కేవలం ప్రతిసారి ఒకే మనిషి, ఒకే వ్యక్తి పరిపాలన అనే విషయాన్ని గుర్తిస్తున్నారంటే ఇది నమ్మిన సిద్ధాంతి వుంటుంది అందరి బాధ్యతను గుర్తిస్తూ ప్రజాస్వామ్యములో మీ కోరికను మన్నించవలసిన అవసరం వుంది ముఖ్యమంత్రిగారు పనులు చేస్తూ, వస్తున్నారు వారు ఉపన్యాసం మొదలుపెడితే బాగుంటుంది.

శ్రీ కె. వి. నారాయణ రావు (సిర్పూర్): మెనూరారెడ్డిగారు గ్రామ పంచాయతీలలో వేలి ముద్రలు వేయించారంటున్నారు. ఢిల్లీలో ప్రధాన మంత్రిగారు ముఖ్యమంత్రులందరి నిపిలిచి వేలు ముద్రలు వేయించుకొని యింటికి పంపించారు.

(ఇంటర్రప్షన్స్)

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్:—అధ్యక్షా, గౌరవనీయ బాగారెడ్డిగారు 35 సంవత్సరాల నుండి మంత్రిగా వున్నారు - శాసన సభ్యులుగా కొనసాగు తున్నారు. వారికి తెలుసు, అందరికి తెలుసు. ప్రసిద్ధంగా బాగారెడ్డిగారు పట్టుపట్టడములో అర్థం లేదు సవినయముగా మనవి చేస్తున్నాను. వారు మంత్రిగా వున్నారు. అటువంటి కాలములో ముఖ్యమంత్రి గారు ఎన్ని గంటలు, ఎన్ని రోజులు యిక్కడ వుండి శాసన సభకు రాకుండా వున్నరనేది చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

1-10 p m. న్యాయశాఖమంత్రి (శ్రీ హెచ్. నర్సెగౌడ్) — మాజీమంత్రి అయిన శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఇప్పుడు ఎన్ని గంటలు అసెంబ్లీలో కూర్చున్నారో చెప్ప మనండి. ఇప్పుడు వారు ప్రజాస్వామ్య సిద్ధాంతాల గురించి చెబుతున్నారు. అప్పుడు ఆ సిద్ధాంతాలు ఎక్కడికి పోయాయి ?

(ఇంట్రప్షన్స్)

శ్రీ కె. జానారెడ్డి:— అధ్యక్షా, సభ్యులందరికీ ఒక మనవి. ఒక చిన్న విషయంపైన అవసరం లేనటువంటి, అసందర్భమైన విషయంపైన గౌరవ సభ్యులు మాట్లాడి సభను పక్కదోవ పట్టించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

(ఇంట్రప్షన్స్)

(ఈ సమయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సభలో ప్రవేశించిరి)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— శ్రీ బాగారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:- అధ్యక్షా, నేను ఇంతవరకు చెప్పిన విషయాలలోకి పోకుండా మనరాష్ట్రంలో గత 5 సంవత్సరాలనుంచి ఇరిగేషను, ఎలక్ట్రిసిటీలకు ఏవిధంగా అన్యాయం జరుగుతున్నదో, ఏ విధంగా డెవలప్‌మెంటు ఆగిపోయిందో, మనవిచేస్తాను. ప్రజలను మోసం చేయడానికి, ఆశలు పెట్టడానికి బడ్జెటు ఎలోకేషను మాత్రం జరుగుతున్నది. ఎక్స్‌పెండిచరు చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఆ విషయం ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్సుతో మనవిచేస్తాను. శ్రీరామ సాగర్ ప్రోజక్టు ఉంది. ఈ ప్రోజక్టు నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సంబంధించినటువంటిది

శ్రీ ఎ. నరేంద్ర: - అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. సభాసమయం దాదాపుగా 45 నిముషములు వృథా అయింది. ఈ సమయంలో ముఖ్యమంత్రి గారు లేరనే విషయంపైన గౌరవసభ్యులు చాలామంది ఆందోళన చెందారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు వచ్చారు. వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు సభకు రిగ్రెట్సు అయినా చెప్పకపోతే ఎలాగ? రిగ్రెట్సు అయినా చెప్పాలికదా? ఆ విధంగా రిగ్రెట్సు చెబితే న్యాయంగా ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముఖ్యమంత్రిగారు సభలోకి ప్రవేశించిన తరువాత గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ బాగారెడ్డిగారు తమ ప్రసంగాన్ని కొనసాగించారు. మధ్యలో మీరు పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేయడం ఏమిటి ?

శ్రీ ఎ. నరేంద్ర:— సభాసమయం 45 నిముషములు ఈ విషయం గురించి అయింది. ముఖ్యమంత్రిగారు హుందాతనంతో రిగ్రెట్సు చెప్పాలికదా? వారు సభను లీడరుగా ఉన్నారు. వారు రిగ్రెట్సు చెబితే మర్యాదగా ఉంటుందని నేను భావిస్తున్నాను. మీరు దీనిపైన రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వారికి అనేక బాధ్యతలు ఉంటాయి. వారు సభకు ఆలస్యంగా రావచ్చు. ముఖ్యమంత్రి గారు రావాలి, రావాలి అని సభ్యులు ఇన్‌సిస్టు చేసారు. చేస్తే వచ్చారు. ముఖ్యమంత్రిగారు సభలోకి వచ్చిన తరువాత ప్రతిపక్షనాయకులు తమ ప్రసంగం తిరిగి మొదలు పెట్టారు. అందువల్ల ముఖ్యమంత్రిగారు రిగ్రెట్సు చేప్పే విషయం ఉద్భవించదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— అధ్యక్షా, శ్రీరామసాగర్ ప్రోజక్టు గురించి మనవి చేస్తున్నాను. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో ఇరిగేషను చేయుటకు ఉపయోగించే ప్రోజక్టు ఇది. దీనికి ప్లాన్‌లో ప్లానింగు కమిషనువారు 800 కోట్లు, స్టేట్ గవర్నమెంటు 850కోట్లు ఎప్రూవల్ ఇచ్చారు. 1985–86లో యాక్చువల్ ఎక్స్‌పెండిచరు 40 కోట్లు మాత్రమే జరిగింది. 1986–87లో 36.77 కోట్లు మాత్రమే ఎక్స్‌పెండిచరు జరిగింది. 1987–88లో 85 కోట్లు ఖర్చు చేసామని చెప్పడం జరిగింది. 10 లక్షల ఎకరాలు సాగుదల చేయడానికి నిర్మాణమైనటువంటి ప్రోజక్టు ఇది. దీనిని 2 1/2 లక్షల ఎకరాలకు

లిమిట్ చేసి ఇంకొక ప్రాజక్టుకు నీరు వదలడానికి కట్టిన ప్రాజెక్టు కాదు. బడ్జెటులో 800 కోట్లు కేటాయించి సగం కూడా ఖర్చు చేయలేదు. ఈ విధంగా చేయడం వల్ల ఈ ప్రాంతాలకు అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ మధ్య ప్రభుత్వం 18వ నెంబరుగల జి.ఓ.ను ఇష్యూ చేసింది. ఎలాగ చేసారు? ఇక్కడి నుంచి 4 వేల క్యూసెక్కు వదిలారు. అది ధవళేశ్వరం నుంచి నీరు వదలడానికి ఇచ్చారు. ఇక్కడి రైతులు ఏమి కావాలి? ఈ విషయం ఏమైనా ప్రభుత్వం ఆలోచన చేసిందా? కరీంనగర్‌లో బంద్ జరిపిన తరువాత, అక్కడ అల్లరి చేసిన తరువాత ఆందోళన జరిగింది. ఇక్కడ 10 లక్షల ఎకరాలు డెవలప్ అయ్యేది ఆపి ఆ ప్రాంతానికి నీరు వదిలారు. ఇక్కడ వదిలిన నీరు 300 మైళ్లు దూరం పోవాలని అంటే అది ఎంతవరకు ఉపయోగపడుతుందో ప్రభుత్వానికి ఆలోచన ఉందా? ఈ ప్రాంతానికి అన్యాయం చేయడానికి ఎవరు తీసుకున్న నిర్ణయం ఇది? ఈ జి.ఓ. ను ఎవరు ఇష్యూ చేసారు? ఎందుకు చేసారు? మొదటి ఫేజు పూర్తి కాకుండానే ముఖ్యమంత్రిగారు రెండవ ఫేజుకు శంఖుస్థాపన చేసారు. 10 లక్షల ఎకరాలు డెవలప్ చేయడానికి శాంక్షైడ్ చేసిన డబ్బు ఖర్చు చేయడం లేదు, ఆయకట్టు డెవలప్ చేయడం లేదు. వరల్డు బ్యాంకులో ఇన్‌క్లూడ్ అయిన ప్రాజక్టుకు ఇవన్నీ లేకుండా చేయడం చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కాలువ ఉంది. దీనికి 858 కోట్లు అంచనా వేయబడింది. సిక్స్తు ప్లాన్ చివరకు 2.71 కోట్లు ఖర్చు అయింది. దాని తరువాత 1985–86 లో 5.41 కోట్లు మాత్రమే ఖర్చు అయింది. 1986–87 లో 7.17 కోట్లు మాత్రమే ఖర్చు అయింది. 1987–88 వ సంవత్సరంలో 100 కోట్ల రూపాయలు బడ్జెటు ప్రొవిజను పెట్టి [illegible]టి రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ విషయం పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో చర్చకు వచ్చింది. ఇంతకన్నా అన్యాయమైన విషయం ఇంకొకటి ఉంటుందా?

1-20 p.m. ఈ విధంగా ఇరిగేషను నెగ్లక్ట్ చేస్తే లాభం లేదు. ఎన్నిసార్లు మీటింగులు పెట్టి–లిఫ్టా, టన్నెలా అని చర్చించి టన్నెల్ అని నిర్ణయించిన తరువాత కూడా–ఒకసారి టన్నెలనీ మరొకసారి లిఫ్ట్ అని ఏదో విధంగా తెలంగాణాకు అన్యాయం చేసేందుకు ప్రయత్నం జరుగుతున్నదా అనిపిస్తున్నది. రోడ్స్ ఎక్కడైతే ఉన్నాయో అక్కడ టన్నెల్ వేయడానికి ఏర్పాటు చేశారుగానీ నీరు పోవడానికి కాల్వలు త్రవ్వకుండా లాభదాయకం కాదు. జూరాల ప్రాజక్టు ఎస్టిమేటెడ్ కాస్టు రూ. 204 కోట్లు అయితే ఆరవ ప్లాన్ వరకు రూ. 15 కోట్లే ఖర్చు అయ్యాయి. 1985–86 లో రూ. 8 కోట్లు 1986–87 లో రూ. 11 కోట్లు, ఈ సంవత్సరం రూ. 13 కోట్లు ఖర్చు అయ్యాయి. ఈ విధంగా ఈ ప్రాజక్టు ఎప్పుడు పూర్తవ్వాలి? ఇందుకో క్లియరెన్స్ ఇబ్బంది ఏమీ లేదు. ఈ రాష్ట్రం డెవలప్ కావాలంటే ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ మర్చిపోతే డెవలప్‌మెంట్ ఏమీ జరగదు. వాటిని నెగ్లక్ట్ చేస్తే శాశ్వతంగా ఈ రాష్ట్రానికి అన్యాయం చేసినవారం అవుతాము. ఫ్యూచర్ జనరేషన్ మనలను క్షమించదు. ఇచ్చంపల్లి, భీమా ప్రాజక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉన్నాయి. ముఖ్యమైన విషయం – పోలవరం ప్రాజక్టు ఉంది. బచావత్ ఎవార్డు ప్రకారం 80 టి.ఎం.సి.

నీరు గోదావరి నుంచి కృష్ణకు తీసుకుపోవడానికి వీలుంది. అక్కడ ఎప్రూవ్ కాలేదు—అబ్జక్షన్ వచ్చింది— ప్లానింగ్ కమీషన్ అది చెప్పింది, వాటర్ కమీషన్ ఇది చెప్పింది అంటే—నేను వ్రాసి రిపోర్టు తెప్పించాను. ఎన్నో క్వరీస్ రైజ్ చేస్తే వాటికి జవాబు పంపించలేదని తెలిసింది. క్లియరెన్స్ రాని అనేక ప్రాజక్టులను ప్లాన్‌లో పెట్టుకొన్నాము. నీరు లేనప్పుడు ఎక్కడ నుంచి కడతారు అవన్నీ? పైన కర్ణాటక వారు ఉన్నారు—వారు నీరు వదిలినప్పుడే మనం కట్టుకోవచ్చు. ఫిబ్రవరి 19న ముఖ్యమంత్రిగారికి నేను ఒక పర్సనల్ లెటర్ వ్రాశాను—వారు ఎక్నాలెడ్జిమెంట కూడా పంపించారు. తెలుగుదేశం పార్లమెంట్ సభ్యులు శ్రీ అయ్యపురెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ కూడా చేశారు. కర్ణాటక రాష్ట్రంలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు, మైనర్ ఇరిగేషన్‌కు ఎంతో నీరు వాడుకొంటున్నారు. నేను ఒకప్పుడు కర్ణాటకలో ఉన్నాను – అక్కడ 1966 వరకు ఒక్క ఇరిగేషన్ సూపర్‌వైజర్ కూడా లేరు–ఇప్పుడు ఒక్కొక్క చోట మూడు డివిజన్స్ ఉంటూ, మంజీరా రివర్ దగ్గర నుంచి ఎలక్ట్రిక్ లైన్స్ వేసి పని చేస్తున్నారు. వారికి ఎంత నీరు ఎలాట్ అయింది పరిశీలించాలి. స్టేజ్ వన్ అనీ, స్టేజ్ టు అని, మైనర్ ఇరిగేషన్ అని, 80 వేల ఎకరాలకు నీరందించే ప్రాజక్టులు కట్టుకుంటుంటే—మనం కళ్ళు మూసుకుని కూర్చుంటే—అజ్ఞాతవాసంలో వారు సహాయం చేశారని పట్టించుకోకుండా కూర్చుంటే—మనకు ఎంతో నష్టం జరుగుతుంది. కర్ణాటక వారు అంత నీరు ఉపయోగించుకున్న తరువాత మనకు నీరు ఏమీ మిగలదు. గత మూడు సంవత్సరాలుగా ఆ విషయం చెపుతున్నాను. ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా అది రాష్ట్రానికి తీరని ద్రోహం చేసినట్లవుతుంది. గంగా కావేరి పథకం వచ్చినా ఇరిగేట్ కాని ప్రాంతాలు ఉంటాయి. గ్రౌండ్ వాటర్ మీద ఎంత ఖర్చుపెట్టారు? ప్లానులో రూ. 10 కోట్లు కేటాయిస్తే, 1985–86 లో రూ. 50 లక్షలు, 1986–87 లో రూ. 50 లక్షలు. ఇప్పుడు రూ. 70 లక్షలు ప్రపోజ్ చేశారు. రూ. 10 కోట్లు ప్లానులో పెడితే ఇలా చేస్తున్నారు. నాన్ ప్లాన్ ఖర్చు పెంచుకొన్నారు. శ్రీశైలంకు రూ. 100 కోట్లు బడ్జెటులో పెట్టి, ఈవిధంగా ఖర్చు పెట్టకుండా చేస్తే మనకు తీరని నష్టం జరుగుతుంది. నేను మూడు నాలుగు రోజుల క్రింద కర్ణాటక, మహారాష్ట్ర వెళ్ళి వచ్చాను—అక్కడ ఫంక్షన్సులో పాల్గొన్నాను. అక్కడ పవర్ కట్ లేనేలేదని తెలిసింది. మహారాష్ట్రలో ఎలక్ట్రిసిటీ కట్ అనేది ఒక్క శుక్రవారం నాడు రెండు గంటలు ఉంటుందని చెప్పారు. ఇక్కడి నుంచి, మన రామగుండం నుంచి, కొత్తగూడెం నుంచి బొగ్గు తీసుకువెళ్లి మహారాష్ట్రలో పర్లి థర్మల్ పవర్ స్టేషన్ పెట్టుకొన్నారు, కర్ణాటకలో రాయచూర్ థర్మల్ పవర్ స్టేషన్ పెట్టుకొన్నారు. మనకు ఇంత కోల్ ఉండగా మనం ఏమీ చేయలేక పోతున్నాం. విజయవాడ సూపర్ థర్మల్ పవర్ స్టేషను సెకండ్ స్టేజి తొందరగా పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అది పూర్తయి వుంటే ఈనాడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ముఖ్య మంత్రిగారికి మనవి చేసేది ఏమంటే—కేవలం కేంద్రప్రభుత్వం అది చేయలేదు, ఇది చేయలేదు అనడం

కాకుండా మనం ఏమి చేయాలి అనే దృష్టితో ఆలోచించాలి. ముఖ్యంగా తెలంగాణాలో షుగర్ ఫ్యాక్టరీల విషయంలో అన్యాయం జరిగింది. నీరు వదిలిపెడితే మెట్పల్లిలోను ఇతర చోట ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు ఎలా నడవాలి. మొత్తం చెరకు ఎండిపోతోంది. ఆర్థిక మంత్రి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంటారు వారు ఉండగా ఇలా అన్యాయం జరిగితే ఎలా? ఈ సందర్భంలో నాకొక ఉర్దూ కవిత జ్ఞాపకం వస్తోంది—

دل کے پھپولے جل اٹھے سینے کے داغ سے
اس گھر کو آگ لگ گئی گھر کے چراغ سے

ఆయన ఆర్థిక మంత్రిగా ఉండి, ఇంత దారుణమైన నష్టం జరుగుతోందంటే ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి? ముఖ్యమంత్రిగారు ఉమ్మడి కర్షక పరిషత్తులో మాట్లాడుతూ—కేంద్ర ప్రభుత్వం రాక్షస ప్రభుత్వం. గుడ్డి ప్రభుత్వం ఈ చెరకు ధర, వంటచెరకు ధర కంటే తక్కువ పెట్టారని అన్నట్లు తెలిసింది.

1-30 p. m. వారికి యెవరు బ్రీఫ్ చేస్తున్నారో, యెవరు చెబుతున్నారో, యెట్లా మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. ఆ నాడు 1981–82 వరకు లెవీ చెరకు ధర నిర్ణయించడం రెండు విధాలుగా ఉండేది. ఒకటి కేంద్ర ప్రభుత్వం వారు మినిమమ్ స్టాట్యూటరీ ప్రైస్ ఫిక్స్ చేస్తారు. రెండు స్టేట్ అడ్వయిజరీ ప్రైస్ ఫిక్స్ చేస్తుంది. 1981–82లో కేంద్ర ప్రభుత్వం మినిమమ్ స్టాట్యూటరీ ప్రైస్ ఫిక్స్ చేస్తే స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌కు రూ. 55 లు డిఫరెన్స్ ఉంటుంది. మనము రూ. 55 లు యెక్కువ యిచ్చినాము. దాని తరువాత కేంద్ర ప్రభుత్వం యేమైనా చేసిందా అని ఆలోచిస్తే, దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. బహుశ వారికి యెవరు బ్రీఫ్ చేసినారో కాని వారికి రాంగ్‌గా బ్రీఫ్ చేసినారని అనుకుంటున్నాను. ఎందుచేతనంటే కొన్ని స్టెప్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకున్నది నంబర్ 1. యేమిటంటే 65 పర్సంటు లెవీ సుగర్ రేషియో తీసుకొని ఫ్యాక్టరీకి 35 పర్సంటు మిగులుతున్నది. కాని యిప్పుడు 50,50 చేసినారు అట్లా చేయడం వల్ల ప్రతి 100 బస్తాలకు 15 బస్తాలు అదనంగా ఫ్రీ సుగర్ దొరుకుతున్నది. అంటే 2 వేల టన్నులు అదనంగా లాభం వస్తోంది, అంతేకాదు లెవీ సుగర్ ధర రూ. 270 లు మాత్రమే ఉంది. రూ. 270 నుంచి రూ. 418 లకు కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఇవన్నీ చూస్తూ ఉంటే ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వం రూ. 55 లు యెక్కువ యిస్తే యీ నాడు కేంద్ర ప్రభుత్వం రూ. 180 నుంచి రూ. 185 లకు మినిమమ్ స్టాట్యూటరీ ప్రైస్ పెంచింది. మనము రూ. 205 లు మాత్రమే ధర ఫిక్స్ చేసినాము. ఈ ధర ఫిక్స్ చేస్తే రూ. 20 లు తేడా ఉంది. 1981–82లో కాంగ్రెసు ప్రభుత్వం రూ. 55 లు యెక్కువ యిచ్చింది. ఈనాడు యీ ప్రభుత్వం కేవలం రూ. 20 లు మాత్రమే యెక్కువ యిస్తున్నది. ఎక్కువ యిస్తే యెవరు అడుగుతున్నారు అని అంటున్నాను. కేంద్ర ప్రభుత్వం మీరు రూ. 400 యివ్వండి, యెందుకు అన్నారని అడగరు. అది మనపైన ఆధారపడి ఉంది. ఎవరు రాక్షసులో, యెవరు గుడ్డివారో అర్థం

అవుతున్నది. హార్యానా ప్రభుత్వం రూ. 320 లు యిస్తున్నది. పంజాబు రూ. 320 లు పైన యిస్తున్నది. యు.పి., బీహార్ యొక్క డయితే 7 పర్సంట్ రికవరీ వస్తున్నదో మన దగ్గర 9 పర్సంటు రికవరీ వస్తున్నది. 7 పర్సంటు రికవరీ వచ్చిన దానిలో హార్యానా, బీహార్ ప్రభుత్వం రూ. 270 లు యిస్తున్నది. అక్కడ రూ 270 యిస్తున్నా ఆందోళన చేస్తున్నారు కర్ణాటక ప్రభుత్వం రూ. 270 యిచ్చి ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్ యిస్తున్నారు. రైతులకు యేమీ యిబ్బంది లేదు మహారాష్ట్ర ప్రభుత్వం రూ. 250 లు అడ్వాన్స్ ప్రైస్ యిచ్చి ఫ్రీహార్‌వెస్ట్, ఫ్రీట్రాన్స్‌పోర్టేషన్‌కు రూ 60 లు అవుతుంది. మరల లెక్క చేసిన తరువాత కొన్ని ఫ్యాక్టరీలు టన్నుకు రూ 50 లు, రూ.100 లు రూ. 150లు యిచ్చినవి కూడా ఉన్నాయి. మొత్తానికి రూ. 400 లు పైన ఒక్కొక్క టన్నుకు వారు యిస్తున్నారు. ఇంకొక విషయం మనవిచేస్తున్నాను ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం కేబినెట్ లో నిర్ణయం తీసుకొని టన్నుకు రూ. 15 లు అదనంగా యిస్తామని అనౌన్స్ చేసినారు. అది యింతవరకూ యిచ్చినారా అని అడుగుతున్నాను నిజాం సుగర్ ఫ్యాక్టరీ వారు మాట విలువ పోతుందని మీ మీద విశ్వాసం ఉంచి వారి డబ్బు నుంచి రూ. 15 లు యిచ్చినారు. కాని రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిందా అని అడుగుతున్నాను. నాకు వచ్చిన యిన్ఫర్మేషన్ వరకు యింతవరకు రిలీజ్ చేయలేదు. మీరు కేబినెట్ మీటింగులో ఆ విధంగా ఎనౌన్స్ చేసి మోసం చేస్తున్నారంటున్నాను. ఫ్యాక్టరీస్ ఎఫెక్టివ్‌గాని యాక్టివ్‌గా నడవాలంటే నేనొక సూచన చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కర్షక సమాజం తెస్తామని, హైదరాబాదులో ప్రతి వ్యాధి అని యేదైతే ఉందో ఆ విధంగా కర్షక సమాజం వస్తుందని అంటే దాని వల్ల ఫ్యాక్టరీస్ బాగుపడవు. రికవరీ పెంచాలి. ఏ ఫ్యాక్టరీ అయినా ఫుల్‌గా క్రష్ చేయాలి. రికవరీ పెంచాలంటే మహారాష్ట్రలో యే విధంగా హార్‌వెస్ట్, ట్రాన్స్‌పోర్టేషన్ చేస్తున్నారో యిక్కడ కూడా అట్లా చేయాలి మహారాష్ట్రలో కట్ అయిన తర్వాత 10 గంటల లోపల క్రష్ అవుతుంది. కాని మన దగ్గర కట్ అయిన తర్వాత 2,3,4 రోజులు వరకు క్రష్ కాకుండా ఉంటున్నది. అధ్యక్షులు వారు సెమినార్ యేర్పాటు చేసినారు. గవర్నమెంటు ఒక కమిటీని అప్పాయింట్ చేసినారు. ఆ రిపోర్టులు కూడా ఉన్నాయి. ఆ రిపోర్టులలో సిఫార్స్ చేసింది కూడా అదే. మహారాష్ట్రలో ఆ ఫ్యాక్టరీల యొక్క రికవరీ పర్సంటేజ్ పెరుగుతోంది. మన రాష్ట్రం నుంచి 200 కిలోమీటర్లు మహారాష్ట్ర బోర్డర్‌కు మనవారు చెరుకు యెందుకు తీసుకొని పోతున్నారంటే వారు దానికి అక్కడ యెక్కువ రేటు యిస్తున్నారు. ఫ్రీ ట్రాన్స్‌పోర్టేషన్ యిస్తున్నారు. వారి లేబర్ ఫ్రీగా హార్‌వెస్టు చేస్తున్నది. ఇక్కడ 100 టన్నులు చెరకు రైతు పండించి ఫ్యాక్టరీకి పంపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రూ 3 లక్షలు ఎంట్రీటాక్స్ కడుతున్నారు, మనకు రికవరీ 9 పర్సంటు, 7 పర్సంటు, అయితే మొలాసిస్ రికవరీ 5 పర్సంటు వరకు వస్తున్నది. వారు 100 టన్నులు పంపిస్తే 1200 లీటర్లు అల్కహాల్ వస్తున్నది. దానిని సారాగా కన్వర్ట్ చేసి రూ. 3 లక్షలు వస్తున్నది అంటే రైతుకు రూ. 1,000

రూ. 2,000 లు వస్తున్నది. ప్రభుత్వానికి రూ. 3 లక్షలు వస్తోంది. ఇంకొక విధంగా మనము సుగర్ కేన్ సెస్ కలెక్ట్ చేస్తున్నాము. టన్నుకు రూ. 16 లు కలెక్ట్ చేస్తే 100 టన్నులకు రూ. 1600 వస్తున్నది. ఈ మధ్యలోనే ఎంట్రీ టాక్స్ సుగర్ మీద పెట్టడం జరిగింది. ఇప్పుడు రూ. 21 లు వస్తున్నది. [illegible] లక్షలు. 6 లక్షల టన్నులు సుగర్ మీద మన రాష్ట్రానికి రూ. 12 కోట్లు వరకు దాని మీద వస్తున్నది. ఈ విధంగా వస్తూ చెల్లిస్తూ ఉంటే మొత్తం భారతదేశంలో అన్నిటికంటే లోయస్ట్ రేటు మన రాష్ట్రంలో ఉందని చెప్పాలి. తమిళనాడులో మన కంటే ఎక్కువగా ఉంది. రూ. 210 పెట్టినారు. వారు కొన్ని యిన్సెంటివ్స్ పెట్టినారు. మనము కూడా కొన్ని యిన్సెంటివ్స్ యిస్తామని ఎనౌన్స్ చేసినాము. అది అమలు చేస్తే మంచిదే. మనము ఫ్యాక్టరీ ఫుల్ గా క్రష్ చేసేటట్లు చూడాలి. రూ. 205 లు యిచ్చి 10 వేల టన్నులు క్రషింగ్ చేసి [illegible] రూ. 800 లు యిచ్చి అది 2 లక్షలు, 3 లక్షల టన్నులు క్రషింగ్ చేసే ఫ్యాక్టరీకి లాభం ఉంది. అప్పుడు సుగర్ కేన్ డెవలప్ అవుతుంది. మన రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుంది. సుగర్ కేపాసిటీ పెంచాలి. కాని వర్కింగ్ సరిగా లేదు. ఎందుచేతనంటే ఆఫీసర్స్ 6 నెలలు 1 సంవత్సరం ఉంటారు. ఆ తర్వాత వారు ఆ ఫ్యాక్టరీని వదిలేస్తే ఆ ఫ్యాక్టరీలు సక్సెస్ కావు. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రావాలి. గత 3 సంవత్సరముల నుంచి హైదరాబాదులో త్రాగడానికి నీటి సమస్య తీవ్రంగా ఉంది. నేను హైదరాబాదులో 40 సంవత్సరముల నుంచి ఉంటున్నాను. ఎప్పుడూ హైదరాబాదులో రోజు విడిచి రోజుకు నీటిని సప్లయి చేసిన సంఘటన ఎప్పుడూ రాలేదు. ఈ సమస్య గత సంవత్సరం నుంచి ఎక్కువగా ఉంది. మనము కేవలం మంజీరా మీద ఆధారపడి ఉంటున్నాము. నేను చూసి వచ్చిన సంఘటన చెబుతున్నాను. కరంజా ప్రాజెక్టు పూర్తి కావస్తోంది. కర్ణాటక [illegible] ప్రాజెక్టు పూర్తి కావస్తోంది. బీదర్ దగ్గర యింకొక ప్రాజెక్టు కడుతున్నారు. లిఫ్ట్ యిరిగేషన్, మైనర్ యిరిగేషన్ లు ఎన్నో కడుతున్నారు. వారి మీద మనకు కంట్రోలు లేదు. కాబట్టి మంజీరాలోకి నీరు వచ్చే పరిస్థితి లేదు. ఈ సింగూరు ప్రాజెక్టు "It will be historical monument without water." అని మనవి చేస్తున్నాను, సింగూరు రాకపోతే నిజాంసాగర్ కు ఎక్కడ నుంచి వస్తుంది. There should

1-40 p. m. be a parmanent solution for bringing drinking water to twin cities. ముఖ్యమంత్రిగారు ప్రతి శాసనసభ సమావేశములో దీని గురించి ఎస్యూరెన్సు యిస్తున్నారు. అన్నారో అనలేదో వారే చెప్పాలి. అది ఏమిటంటే ప్రజల అభిప్రాయం రిఫరెండము రూపములో, ప్లెబిసైట్ రూపములో తీసుకోవాలి, ఎక్కడ నుంచి నీరు తెప్పించాలనేది వారినే అడిగి తెలుసుకోవాలి అని అన్నారు, ఈ మధ్యన పేపరులో కార్టూను వచ్చినది. పత్రికా విలేఖరులు ప్రజలు రిఫరెండం, ప్లెబిసైట్ యిచ్చినారు, అని ముఖ్యమంత్రిగారికి చెబుతూ ఉంటే—ముఖ్యమంత్రిగారు ప్రజలు ఏమి అభిప్రాయం యిచ్చారు అని అడిగితే ప్రజలు హైదరాబాదు, సికిందరాబాదు నగరాలకు సింధునది నుంచి నీరు తెప్పించాలని రిఫరెండం ఇచ్చినారు అని పత్రికా విలేఖరులు ముఖ్యమంత్రిగారితో చెబుతున్నట్లుగా

పత్రికలలో కార్టూను వచ్చినది. సింధునది పాకిస్థాన్‌లో ఉంది. ఏదైనా నీరు కావాలంటే ఎక్కడ నుంచి నీరు తేవడానికి ఫీజిబులిటీ ఉంది, టెక్నికాలిటీస్ ఏమిటి అనే విషయాలు ఆలోచించి నిర్ణయము తీసుకోవాలి. ఆ మధ్యన ముఖ్యమంత్రిగారు మంచినీరు నగరానికి తీసుకుని రావడం విషయంలో మా ప్రతిపక్ష నాయకులను పిలిపించి సమావేశము ఏర్పాటు చేశారు. ఆ సమావేశములో కృష్ణనుంచి నీరు తేవాలంటే 117 కిలోమీటర్ల దూరము నుంచి నీరు తేవలసి ఉంటుంది కాబట్టి గోదావరి నుంచి నీరు కృష్ణలోకి లిఫ్ట్ చేసుకుని ఆ విధంగా సబ్‌స్టిట్యూట్ చేసుకోవచ్చునని ముఖ్యమంత్రిగారు చెబితే మేము ఏమీ అభ్యంతరం చెప్పలేదు. యింతవరకు ప్రతి శాసనసభలో మంచినీరు గురించి చెబుతూనే ఉన్నారు. కానీ యింతవరకు ఇంప్లిమెంట్ చేసిన దాఖలా లేదు. ఇండస్ట్రీస్ వలన మన దేశానికి ఎంతో ఆదాయం వస్తుంది. కానీ దురదృష్టవశాత్తూ గత నాలుగైదు సంవత్సరాలుగా కొత్త ఇండస్ట్రీస్ వస్తున్నాయో లేదో గాని ఉన్న పాత ఇండస్ట్రీస్ మూతపడిపోతున్నవి. గత శాసనసభా సమావేశాలలో సర్ సిల్క్ ఫ్యాక్టరీ విషయములో యిక్కడ ఎడ్జర్న్‌మెంటు మోషను రూపములో 304 రూలు క్రింద, కాలింగు ఎటెన్షన్ రూపములో ఈ శాసనసభలో డిస్కస్ చేయడం జరిగింది. గవర్నమెంటు టేక్ ఓవర్ చేసినది. అఫీసరును ఎపాయింట్ చేయడం జరిగింది. అపోజిషను నాయకులము మేము అంతా పోయి ఆ ఫ్యాక్టరీని చూడడం జరిగింది. మేము అక్కడ పని చేసే వారితో మాట్లాడితే ఫ్యాక్టరీ నడపడానికి ఫీజిబులిటీ ఉంది, ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు నష్టము వస్తున్నది. సేల్స్‌టాక్సు రూపములో రెండు కోట్ల రూపాయలు ఆదాయము వేరే డిపార్టుమెంటుకు పోతున్నది, ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు నష్టము వస్తున్నది. సేల్సుటాక్సు డిపార్టుమెంటు కూడా ప్రభుత్వానిదే కనుక ఆ రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వస్తాయి కాబట్టి నష్టము ఏమీ ఉండదని వారు చెప్పడం జరిగింది. దీని విషయములో గత ఎసెంబ్లీ సమావేశములో ప్రతిపాదన చేయడం జరిగింది. సెంట్రలు గవర్నమెంటుకు రిఫరు చేయండి అని చెప్పడం జరిగింది. కాని ఇండస్ట్రీస్ మినిష్టరుగారు స్టేట్ గవర్నమెంటు నుంచి ఈ ఫ్యాక్టరీ విషయములో ఎటువంటి ప్రతిపాదన రాలేదని వారు చెప్పినారు. అసలు విషయం ఏమిటో ఆ మంత్రిగారే చెప్పాలి. అసెంబ్లీ సమావేశంలో పాసు చేసిన రిజల్యూషన్‌కు ప్రాముఖ్యత లేదని దీనిని బట్టి అర్థము అవుతున్నది. యిది చిత్తుబుట్టలో పడవేశారో ఏమో తెలియదు కాని యిది మోసము చేసినట్లు కాదా అని అడుగుతున్నాను. డి. బి. ఆర్. మిల్లు విషయము కూడా అట్లాగే ఉంది. 4,000 వర్కర్సు పని చేస్తున్నారు, చిన్న మిషను మీద పని చేస్తున్నారు. కొత్తూరులు కేత్ షింపం కార్బయిడ్ ఫ్యాక్టరీ విషయములో హౌస్ కమిటిని వేశారు. యిది వైబుల్, ప్రాఫిటబుల్ అని హౌస్ కమిటీ రికమెండేషను యిచ్చినది. ప్రభుత్వము ఆ రికమెండేషను ఇంప్లిమెంటు చేసినదా? హౌస్ కమిటీ యిచ్చినటువంటి రికమెండేషను మీద ప్రభుత్వము ఏమి చర్య తీసుకున్నది? ఒక సంవత్సరము అయినది హౌస్ కమిటీ రికమెండేషను యిచ్చి, కనీసము

యిప్పటికైనా యీ శాసనసభలో ఏమి చేస్తున్నది తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వము పైన ఉన్నది. కర్షక పరిషత్తుకు వారిని నామినేట్ చేశారు కానీ వాడి న్యాయంగా ప్రజలచేత ఎన్నుకోబడాలి [illegible] కాకుండా తనకు సంబంధించిన వారిని నామినేట్ చేయడం అనేది ఒక విధమైన పొలిటికలైజేషను ఆఫ్ ది ఎడ్మినిస్ట్రేషను అవుతుంది తప్ప యింకొకటి కాదు. గతములో జరిగిన సంఘటనలను చూసినట్లయితే నేను అందరిని అరెస్టు చేయడం గాని పోలీసు అఫీసర్లు నియమ నిబంధనలు అతిక్రమించి వ్యవహరించినటువంటి సంఘటనలు ఉన్నాయి. ఎడ్జర్నమెంటు మోషను యిచ్చాను. ఆ విషయంలోకి పోను. గత [illegible] ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయాన్ని సాధించింది. పెద్ద మెజారిటీతో గెలిచారు. మీకు అయిదు ఏండ్లు ప్రభుత్వములో ఉండే అధికారము ఉంది. నేను ముఖ్యమంత్రిగారిపైన ఎలిగేషన్సు, చార్జెస్ చేయను. కాని అయిదుగురు జడ్జిలు ఎబ్యూజ్ ఆఫ్ పవరు, నెపోటిజము, కరప్షను అని ముఖ్యమంత్రిగారి మీద జడ్జిమెంటు యిచ్చినారు. తెలుగుదేశం పార్టీకి ప్రభుత్వము నడిపే అధికారం ఉంది కాని ముఖ్యమంత్రిగా వారు అధికారంములో చలామణి అవుతూ కంటిన్యూ అవడం అనే విషయంలో వారికి అధికారం లేదని మనవి చేస్తున్నాను.....

గౌరవ సభ్యులు :— మీ రాజీవ్ గాంధీగారికి చెప్పండి.

శ్రీ యం. బాగారెడ్డి :— రాజీవ్ గాంధీగారి విషయములో ఆ విధముగా సుప్రీం కోర్టు జడ్జిమెంటు యివ్వమనండి. ముఖ్యమంత్రిగా వారు పదవి నుంచి తప్పుకోవాలని అది వారి నైతిక బాధ్యత అని చెబుతున్నాను. విజయవాడలో గాని, గుంటూరులో గాని జరిగినటువంటి సంఘటనలు గురించి ఆలోచిస్తే మర్డర్లు చేసినా, ఏమి చేసినా, ఎవరు చేసినా మేము ఖండించాము. అది ఖండించవలసినటువంటిది. రెండు రోజుల సంఘటనలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహము ధ్వంసము చేశారు. కాంగ్రెసు ఆఫీసు దగ్ధము చేశారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహము దేశద్రోహి అని ధ్వంసము చేశారా? అక్కడ విధ్వంసకాండ జరుగుతూ ఉంటే పోలీసులు స్పెక్టేటర్స్‌లాగ చూస్తూ ఉండిపోయారు. ముఖ్యమంత్రిగారు ఆవేశముతో, కోపముతో లాఠీలు, బడితెలు, కత్తులు పట్టుకుని తిరగండి అని చెప్పడం అనేది— That is highly irresponsible statement of the responsible Chief Minister. యిటువంటి సంఘటనలు జరగకుండా కంట్రోలు చేయవలసిన బాధ్యత మరొకంటే ముఖ్యమంత్రిగారి మీదనే ఎక్కువగా ఉందని నేను మనవి చేస్తున్నాను. హింస జరగకుండా, అహింసను ప్రోత్సహించవలసిన బాధ్యత వారిపై ఉంది. దేశంలో లా అండ్ ఆర్డరు విషయంలో గనుక, ఐ. ఏ. లు, ఐ. పి. లు వారి బాధ్యతలు మరచిపోతే దేశంలో సమస్యలు తగ్గడం అటుంచి దేశంలో యింకా సమస్యలు పెరుగుతూ పోతాయి కాబట్టి యిది దేశానికి, రాష్ట్రానికి కూడా మంచిది కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఈ సమావేశాన్ని రేపు ఉదయం 8 80 1-48 p. m. గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The house then adjounrned at 1–48 p. m. to **meet again at** 8–30 a. m. on Wednesday, the 23rd, March, 1988)